ninadam.in

# నినాదం

శనివారం 20.12.2025

నిఖార్సైన జర్నలిజం


సంపుటి : 22 సంచిక : 88 : పేజీలు : 12 + 8, వెల : రూ. 6/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

CASAGRAND building aspirations

THE CASAGRAND STANDARD

## PERFECTING 231 STANDARDS YOU DON'T SEE, BUT FEEL IN EVERY CORNER




*Based on CBRE report 2024 | T & C Apply

### WHY CASAGRAND?

| | | | | | |
|---|---|---|---|---|---|
| **Top 7** Ranked in India | **Top 2** Ranked in South India | **No.1** Ranked in Chennai for last 8 years* | **22+ years** of Trust & Legacy | **7000+** Homes sold (June'24 - May'25) | **6 Cities** Chennai, Bengaluru, Hyderabad, Pune, Coimbatore & Dubai |
| **2 months** Guaranteed rental | **6 months** Guaranteed resale | **7 years** Warranty | **10 years** Maintenance by us | **2000+** Quality checks | **On-time** Delivery of projects |

CASAGRAND building aspirations

Our finely crafted homes at Hyderabad.
Exclusive site visit available.
Visit model house at site

**CASAGRAND CRESTWOOD**
Pudur
Just 5 mins from Medchal Exit 6
TS RERA: P02200010193
www.rera.telangana.gov.in

**CASAGRAND GS INFINITY**
Attapur
5171/GHMC/CHR/2025-BP
TS RERA: P02500009503
www.rera.telangana.gov.in

**CASAGRAND EVON**
Kompally
013326/BP//HMDA/2977/MED/2023
TS RERA: P02200009350
www.rera.telangana.gov.in

**CASAGRAND BELAIR**
Gowdavalli
5 mins from ORR Exit No. 5
006469/LO/HMDA/1516/MED/2024
TS RERA: P02200009521
www.rera.telangana.gov.in

and more...

63840 01955

Scan to Explore
Our 231 Standards

## తడ్వకల్ గోదావరి నది వద్ద దేవుళ్ళకి అవమానం

### గాయాలపాలవుతున్న భక్తులు



**ఆర్మూర్, డిసెంబర్ 19 (నినాదం) :** ఏర్గట్ల మండలంలోని తడ్వకల్ గ్రామ సమీపంలో ఉన్న గోదావరి నదిలో బావికులు అస్తికల్ని సమర్పి సుంటారనేది అందరికి విధితమే. సమర్పించే వారు నది వద్ద పూజలు నిర్వహించి దేవుళ్ళ చిత్రపటాల్ని అక్కడే వదిలివెస్తారు. దీంతో గోదావరి పవిత్ర గంగా స్నానం ఆచరించి అక్కడే దేవుళ్లను ఫోటోలు వదిలి పెట్టడం వల్ల, అవి పగిలిపోయి కాచులు, గాజులు భక్తులకు గుచ్చుకొని ప్రమాదాలకు గురవుతున్నారు.అది సరైంది కాదు. ఆ ఫోటోలపై మురికి చెత్తచెదారం కామ్మేస్తున్న వైనం ప్రజలకి బాధ కల్గుతుంది. దీంతో భక్తుల కాళ్లకు గాజులు కూర్చుని ప్రమాదాలకు గురవుతున్నారు. కావున స్థానిక సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం కల్పించుకోని, సరైన మార్గంలో ఇలాంటి సంఘటనలు పవిత్ర గంగ నది గోదావరి వద్ద నివారించాలని అంబేద్కరైట్ నాయకులు విజ్ఞప్తి చేశారు. మరోవైపు అక్కడ జరిగే గంగ స్నానాలు కాకుండా "గోదావరి స్నానాలు" అని ఉచ్చరించాలని, సజీవ గోదావరి నదికి అసలైన గౌరవం ఇవ్వాలని జిల్లా ప్రజలకు అంబేద్కరైట్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మూలనివాసి మాలజీ తమ ముత్తుబాయి తల్లికి బౌద్ధ పద్ధతిలో గోదావరి నదిలో "జల్ దాన్ విధి" నిర్వహించడానికి వచ్చినందుకు తడ్వకల్ గ్రామ అంబేద్కర్ విగ్రహం వద్ద అభిమానులు ఆయన ఫ్యామిలీకి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఓదార్పులో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు గంగసాయులు, ప్రఖ్యాత గాయకులు అంబటి రాజేశ్వర్, సంఘం సంతోష్, రోహిత్, సురేష్, ముంబై క్రైస్తవ నాయకులు గైని ప్రకాష్, బర్ల చిత్తం, జర్నలిస్ట్ మామిడి రాజు, మమత మాల తదితర్లు ఆమెకు నివాళులర్పించారు.

## గ్రామాభివృద్ధికి ఎండపల్లి నిరంతర సేవలు

### రేగుల చిలక నూతన సర్పంచ్ రమాదేవి సత్యం



**ఖమ్మం, డిసెంబర్ 19(నినాదం):** తమ గ్రామ అభివృద్ధి కోసం మా కుటుంబ సభ్యులు తరం తరం నిరంతరం అనే విధంగా మా ఎండపల్లి కుటుంబ సభ్యులు ఉంటామని రేగుల చిలక నూతన సర్పంచ్ ఎండపల్లి రమాదేవి సత్యం అన్నారు. శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలం రేగుల చిలక గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎండపల్లి రమాదేవి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధం లేకుండా గ్రామ అభివృద్ధి కి తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. రేగుల చిలక గ్రామ మాజీ సర్పంచ్ క్రీస్తు శేషులు ఎండపల్లి ముత్తయ్య ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఆమె గుర్తు చేశారు. వారి దారిలోనే మేము సైతం మా గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తమ ముందు ఉంటామని మా గ్రామ ప్రజలకు తెలుసు అని అన్నారు. వాటి పరిష్కారానికి మా కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. నా భర్త అయినా మాజీ సర్పంచ్ ఎండపల్లి సత్యం స్ఫూర్తి తో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే విధంగా గ్రామ పెద్దల సహకారంతో, రఘునాథపాలెం మండలంలోనే గొప్ప పంచాయితీగా ఉండే విధంగా తాను ప్రయత్నం చేస్తానని అన్నారు. గ్రామంలో5 సంవత్సరానికి ఒకసారి వచ్చే ఎన్నికలపై దృష్టి సారించకుండా, ఆపై వచ్చే అధికారులపై ఆధారపడకుండా గ్రామ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ విధంగా నిరంతరం ఎండపల్లి సేవలు గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

## సుంకేట్లో విజయోత్సవ సన్మాన సభ



**ఆర్మూర్, డిసెంబర్ 19(నినాదం) :** మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో శుక్రవారం రోజున గత బుధవారం రోజున మూల విడత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు విజయం సాధించారు. సుంకేట్ గ్రామ సర్పంచిగా మక్కూర్ వనజ నర్సాగౌడ్ అలియాస్ అబ్బాస్ గౌడ్, ఉప సర్పంచ్ గా ఆకుల రాజేష్, జి పి పాలకవర్గ సభ్యులను సుంకేట్ గ్రామంలో గల గ్రామవృద్ధి కమిటీ భవనం హాలులో, స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన గ్రామపంచాయితీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆనంద్, తుంకేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.సీ. గంగాధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జిపి పాలకవర్గ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు విజయోత్సవ సన్మాన సభలో సర్పంచ్ కు, ఉప సర్పంచ్ కు, వార్డు సభ్యులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుంకేట్ గ్రామ జిపి పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన తాము ప్రజల ఆకాంక్ష మేరకు, గ్రామ అభివృద్ధికి పాటుపడతామని పేర్కొన్నారు. గ్రామస్తులు సైతం ఎన్నికల్లో గెలిపించిన మాదిరిగానే, అభివృద్ధిలో గ్రామ ప్రజలు సైతం సహకరించాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులను కోరారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నాయకుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని నూతన జి.పి. పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. తమను భారీ మెజార్టీతో గెలిపించడమే కాకుండా, సత్కరించి అభినందించిన గ్రామస్తులకు మరోసారి ధన్యవాదాలు నూతన జిపి పాలకవర్గ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధీర్, మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన సంఘాల సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## శాంతిదూత ఏసుక్రీస్తు ప్రపంచానికి ఆదర్శం

### టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు



**ఖమ్మం (ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం):** ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు యావత్ మానవాళికి ఆదర్శప్రాయుడని, శాంతి, ప్రేమ, సహనాల సందేశాన్ని ప్రపంచానికి అందించారని అన్నారు. శాంతి కోసం తన ప్రాణాన్ని అర్పించిన ఏసుక్రీస్తు శాంతిదూతగా నిలిచా రని పేర్కొన్నారు. అనంతరం క్రిస్మ స్ కేక్ ను కట్ చేసి క్రైస్తవ సోదరు లతో పాటు ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెవరెండ్ జి.టి.కవిరాజ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఇచ్చిన శాంతి సందేశం, ఆయన పుట్టుక సేవత్వం, విశేషాలు వివరించారు. శత్రు వులను సైతం ప్రేమించిన ప్రభువు సందేశం నేటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని అ న్నారు. ఆయన సూక్తులు, ప్రబో ధనలు చిరస్మరణీయమని, వాటిని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ శాం తిమయ జీవితం గడపాలని ఆకాం క్షించారు. అనంతరం ఉద్యోగులం దరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కార్యదర్శి జెడ్.ఎస్. జయపాల్, అసోసియేటెడ్ అధ్యక్షులు కొమర గిరి దుర్గాప్రసాద్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బూసా చంద్రశేఖర్, తాళ్లూ రి శ్రీకాంత్, నగర అధ్యక్షులు బెజ్జం కి ప్రభాకరరావు, నగర కోశాధికారి కొప్పుల దిలీప్, సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు చింతకాయల కృష్ణ, మ ధిర యూనిట్ అధ్యక్షులు జి. శ్రీని వాసరావు, మాజీ నగర కోశాధికారి రమణయాదవ్, హాస్టల్ సంక్షేమ ధికారుల సంఘం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజకుమార్ పాల్గొన్నారు.అలాగే మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కె.లలిత కుమారి, రాధికా రెడ్డి, విజయ, సు బ్బమ్మ, కత్తుల రవి, రూరల్ యూని ట్ అధ్యక్షులు సైదులు, బిట్టా ప్రవీ ణ్ కుమార్, మోహన్, మున్సిపల్ ఉద్యోగుల సంఘ నాయకులు బుర్రి వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసరావు, రాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బాల్కొండ ఎమ్మెల్యేను కలిసిన మోర్తాడ్ జి.పి. పాలకవర్గ సభ్యులు



**ఆర్మూర్, డిసెంబర్ 19 (నినాదం) :** రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ని మోర్తాడ్ గ్రామ నూతన జి.పి. పాలకవర్గ సభ్యులు బాల్కొండ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన వేల్పూర్ గ్రామంలో గల ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్వగృహంలో శుక్రవారం రోజున మోర్తాడ్ గ్రామ నూతన జి.పి. పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి మోర్తాడ్ గ్రామ నూతన జిపి పాలవర్గ సభ్యులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మర్యాదపూర్వకంగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ని కలిసిన మోర్తాడ్ జిపి నూతన పాలకవర్గ సభ్యులకు సైతం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విజయం సాధించిన ప్రతి ఒక్కరికి సన్మానించి,సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నూతన మోర్తాడ్ జిపి పాలకవర్గ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కొత్త పాలకవర్గాలు పని చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం ప్రజల చెంత ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బాల్కొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని సూచించారు.? తమపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, తమకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కి పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాసంగి వరి నారుమడిలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

### మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి



**ఖమ్మం, డిసెంబర్ 19(నినాదం):** యాసంగి వరి పంట నారుమడి యాజమాన్యంలో రైతులు తగు జాగ్రత్తలను తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రఘునాథ పాల మండలం పుటాన్ తండా గ్రామంలో యాసంగి వరి నారిమలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు . ఈ సందరరేగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యాసంగి వరి నారుమడులలో చలి తీవ్రత కారణంగా సూక్ష్మ పోషక ధాతువులైన జింక్ మరియు ఇనపధాతువు (ఐరన్) లోపం వలన నారు ఎర్రబడటం జరుగుతుందని దీని వలన నారు సరిగా ఎదగక ఎర్రబారి చనిపోవడం జరుగుతుందని తెలియజేశారు. దీని నివారణకు గాను రైతులు రాత్రిపూట నారుమడులలో నిల్వఉన్న నీరు ఉదయాన్నే తీసివేసి కొత్తనీరు అందించవలసి ఉంటుంది. సూక్ష్మధాతు లోప లక్షణాల నివారణ కొరకు లీటర్ నీటికి ఐదు గ్రాముల జింకు సలోటు, ఐదు గ్రాముల అన్నబేది, రెండు గ్రాముల నిమ్మ ఉప్పు కలుపుకొని పది రోజుల వ్యవధిలో మూడుసార్లు పిచికారి చేసుకున్నట్లయితే వరి నారు ఆరోగ్యవంతంగా పెరిగి తొందరగా నారు వేయటానికి అందుతుందని తెలియజేయడం జరిగింది. తప్పనిసరిగా యాసంగి వరి పంట కొరకు 20 నుంచి 25 రోజుల లోపల నారు మాత్రమే ఉపయోగించాలని తెలియజేయడం జరిగింది ఎక్కువ వయసు ఉన్నటువంటి నారు నాటినట్లయితే ముందుగా తల్లి కర్ర కంకి వేసి దుబ్బు సరిగా చేసే అవకాశం ఉండదని సూచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వ్యాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లు సంపత్ కుమార్



**కొత్తగూడెం, డిసెంబర్19(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ పెద్ద కుమారుడు కొల్లు సంపత్ కుమార్ తల్లికి తగ్గ తనయుడిగా బీసీల సామాజిక రాజకీయ చైతన్యం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందున సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి హెల్ప్ చేసే మంచి మనసున్న కొల్లు సంపత్ కుమార్ని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లు సంపత్ కుమార్ ని నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అఖిలేష్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొల్లు సంపత్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్ క ృష?య్యకి గొర్ల అఖిలేష్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి పూర్తి న్యాయం చేస్తానని రాష్ట్ర స్థాయిలో బీసీల రాజకీయ చైతన్యం కోసం పాటు పడతానని బీసీలకు రిజర్వేషన్ల సాధన కోసం క ృషి చేస్తానని తెలిపారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
చెన్నై - ఇందిరా నగర్ బ్రాంచ్
నెం. 77, మొదటి అవెన్యూ, ఇందిరా నగర్, చెన్నై-600020. ఫోన్: 044-24419083
Mail: ubin0901245@unionbankofindia.bank.in

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**

దిగువ వారికి:
1. రుణగ్రహీత, శ్రీ జలదంకి నాగ అరవింద్ కుమార్, నం: 18-730, 18 వార్డు, మార్కెట్ వీధి, ధర్మవరం, అనంతపురం, గుంటూరు - 522002, ఆంధ్రప్రదేశ్.
2. సహ-దరఖాస్తుదారు, శ్రీమతి పలాడి లక్ష్మీ ప్రసన్న, నం: 18-730, 18 వార్డు, మార్కెట్ వీధి, ధర్మవరం, అనంతపురం, గుంటూరు - 522002, ఆంధ్రప్రదేశ్.
3. శ్రీమతి పలాడి లక్ష్మీ ప్రసన్న, తండ్రి పలాడి శ్రీనివాసమూర్తి, నం: 11/206-సి, సాయి నగర్, అనంతపురం-515001, ఆంధ్రప్రదేశ్.
4. శ్రీ జలదంకి నాగ అరవింద్ కుమార్, ఫ్లాట్ నెం: సి717, 7వ అంతస్తు, కాసా గ్రాండ్ రాయల్ మోడల్ స్కూల్ రోడ్ ఎక్స్‌టెన్షన్, షోలింగనల్లూర్ విలేజ్, షోలింగనల్లూర్ తాలూక్, కాంచీపురం, చెన్నై - 600119.
5. శ్రీమతి పలాడి లక్ష్మీ ప్రసన్న, ఫ్లాట్ నెం: సి717, 7వ అంతస్తు, కాసా గ్రాండ్ రాయల్ మోడల్ స్కూల్ రోడ్ ఎక్స్‌టెన్షన్, షోలింగనల్లూర్ విలేజ్, షోలింగనల్లూర్ తాలూక్, కాంచీపురం, చెన్నై - 600119.
సర్/మేడమ్,
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 బ్యాంక్ వారికి రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు దిగువ వివరించబడిన తనఖాదారులకు చెందిన ఆస్తుల యొక్క అమ్మకం.**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇందిరా నగర్, చెన్నై బ్రాంచ్** యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద **తేదీ: 28.08.2025** గల డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టములోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేదీ: 20.11.2025న** స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేదీ మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
కావున ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువు లోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చు.

**దిగువ తెలుపబడిన స్థిరాస్తి యొక్క తనఖా:**
షెడ్యూల్-ఎ: కాంచీపురం జిల్లా, ప్రస్తుతం చెంగల్‌పట్టు జిల్లా మరియు షోలింగనల్లూర్ తాలూకా, షోలింగనల్లూర్-1 గ్రామం పట్టా ప్రకారం షోలింగనల్లూర్ గ్రామం, మోడల్ స్కూల్ రోడ్ ఎక్స్‌టెన్షన్ వద్ద 7 ఎకరాలు 25 సెంట్లు (అనగా 3,15,810 చ.అ.లు లేదా సుమారుగా) గల మొత్త భూమి విస్తీర్ణము యావదాస్తి. దిగువ తెలిపిన సర్వే నెం.లు కలిగిఉన్నవి అనగా

| క్ర. సం. | సర్వే నెంబర్లు | విస్తీర్ణము | క్ర. సం | సర్వే నెంబర్లు | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|
| 1. | 497/3A3 | 26.5 Cents | 2. | 508/37A2 | 34 Cents |
| | 497/3A4 | 55 cents | 3. | 505/9 | 28 Cents |
| | 497/2A1 & | | 4. | 505/8B1 | 50 Cents |
| | 497/2B2 | 1 acre 81 cents | 5. | 497/1C1A2 | 80 Cents |
| | 497/4A | 60 Cents | | Total | 7 acre 25 cents |
| | 497/4B | 1 acre 50 cents | | | |
| | 505/8A | 60.5 Cents | | | |

**సరిహద్దులు:** ఉత్తరం: సర్వే నెం. 497 భాగము, దక్షిణం: సర్వే నెం. 506 -భాగము, 508 భాగము, 505 భాగము, తూర్పు: సర్వే నెం.లు 497-భాగము, 505 భాగము & 508 భాగము, పడమర: సర్వే నెం.లు 497 భాగము, 506 భాగము, 508 భాగము & ప్రస్తుతమున్న 12 మీటర్ల రోడ్డు మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నీలంకరాయి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా చెన్నై సౌత్ వద్ద కలదు. **షెడ్యూల్-బి:** 2,58,824 చ.అ.లలోని మరియు 419 చ.అ.ల అవిభాజ్యవాటా భూమి. **షెడ్యూల్-సి: (అపార్ట్‌మెంట్ వివరణ)** కాసా గ్రాండ్ రాయల్ నివాసిత ప్రాజెక్ట్‌లో ఒక టాండమ్ కవర్డ్ కార్ పార్క్‌తో పాటు అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో 745 చ.అ.ల కార్పెట్ ఏరియా విస్తీర్ణము (1139 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియా కలిగి) 7వ అంతస్తులో అపార్ట్‌మెంట్ నెం. సి717 గల నివాసిత యూనిట్.

ప్రదేశము: చెన్నై
తేది: 02.12.2025
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ఖబ్రస్తాన్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

### డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ముస్లింల కృతజ్ఞతలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఖబ్ర స్థాన్‌లో వర్షపు నీరు ఆగి అంత్య క్రియలకు ఆటంకంగా మారింది ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూచు కుళ్ళ రాజేష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సుమారు 16 ఎకరాలలో విస్తరించి ఉన్న ముస్లింల



ఖబ్రిస్తాన్ లో వర్షపు నీరు నిలుస్తూ ఎవరైనా మృతి చెందితే వారి అంతక్రియలు చేపట్టడానికి తీవ్ర ఆటంకంగా మారింది. గతంలో నీరు బయటకు వెళ్లే దారులు ఉన్న క్రమక్రమంగా ఆ దారులు మూసి దుకాణాలుగా ఏర్పాటు చేయడం వల్ల ఖబ్రస్తాన్ లోని సమాధుల మధ్య నీరు నిలుస్తుంది. దీనికి తోడు వక్ఫ్ కాంప్లెక్స్ దుకాణాలలోని హోటల్లు ఇతర వ్యాపారులు డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం పనులు ప్రారంభం కావడంతో దుకాణదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుభాష్ చికెన్ సెంటర్ పక్కన నీరు వెళ్లడానికి డ్రైనేజీ ఉన్న నిర్వహణ లోపం కారణంగా అది మూసుకుపోయి నీరు వెళ్లే దారి లేక సమాధుల మధ్య నీరు ఇంకి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ముస్లిం సంఘాల బాధ్యులు, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు, ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డిల దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి శ్రీపురం రోడ్డు చౌరస్తా నుంచి సుభాష్ చికెన్ సెంటర్ వరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఇట్టి పనులను మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం ప్రారంభించారు. డ్రైనేజీ నిర్మాణం కోసం సహకరించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో పాటు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షుడు నాసర్ మోహియోద్దీన్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు నాగర్ కర్నూల్ పట్టణ ముస్లింలు, వక్ఫ్ కాంప్లెక్స్ టెనెంట్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం







### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 19 (నినాదం):** డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సై జ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.వరదలు, పరి శ్రమ ప్రమాదాల నియంత్రణపై శుక్రవారం జాతీయ విపత్తుల ని ర్వహణ అధారిటీ ఆధ్వర్యంలో ఎన్డిఎంఎ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వీడియో స మావేశం ద్వారా జిల్లా కలెక్టర్లు, అధికారులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్., ఎన్డిఎంఎ అధికారులు జిల్లాలలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు జరిగి న ప్పుడు స్పందించాల్సిన తీరుపై ముందస్తుగా జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశా రు.వీడియో కానారేన్స్లో పాల్గొన్న సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ తరచూ వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఆకస్మికంగా తక్కువ సమయంలో కురిసే భారీ వర్షాలతో వచ్చే వరదల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నా యని అన్నారు.వరదల సమయంలో ప్రజలకు మెరుగైన పునరుద్ధ రణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలని అన్నారు. పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమా దాలు జరిగిన సమయంలో పాటించాల్సిన పద్ధతుల ఎస్.ఓ.పి. తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి పరిశ్రమ నందు డిజాస్టర్ మే నేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటుకు చర్య లు చేపట్టాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అ ధారిటీ సూచనలు, గత అనుభ వాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యా చరణ తయారు చేయాలని అన్నారు. ఈసమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు, ఇరిగేషన్ ఎస్ఈ వెం కటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల శా ఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఆర్టిఓ వెంకటరమణ, డిఈ ఓ చైతన్య జైని, మునిసిపల్ ఎస్ఇ రంజిత్, పోలీస్, ఫైర్, పరిశ్రమలు, విద్యుత్, సంబంధిత శాఖల అధికా రులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ



**కొత్తగూడెం, డిసెంబర్19(నినాదం):** లక్ష్మీదేవిపల్లి మండలం గంగమ్మ కాలనీలోని అంగన్వాడి కేంద్రానికి భవనాన్ని నిర్మించి ఇచ్చిన కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటి సర్వీస్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ నిర్వాహకులు మరోసారి తమ మంచితనాన్ని చాటుకున్నారు. మండల పరిధిలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న 50 ఆదివాసీ కుటుంబాలకు దుప్పట్లు, రగ్గులను, చిన్నారులకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా టీం సంభవ ఫౌండేషన్ సభ్యులు రూప్లా నాయక్ మాట్లాడుతూ.. చలికాలం కావడంతో ఆదివాసీ పేదలు పడుతున్న ఇబ్బంది చూసి చలించిపోయి ఇదే విషయాన్ని టీం సంభవ ఫౌండేషన్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన వారు కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటి సర్వీస్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ సహకారంతో టీం సంభవ ఆధ్వర్యంలో 50 ఆదివాసీ కుటుంబాలకు మందికి దుప్పట్లు, రగ్గులు, చిన్నారులకు స్వెటర్లు అందజేశామని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆదివాసీలకు తమకు చేతనైన సాయం చేయడం ఎంతో సంత ృప్తినిచ్చిందని అన్నారు. భవిష్యత్తులో కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటి సర్వీస్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని రూప్లా నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బెల రమేష్, తేజావత్ లాలు, శేఖర్ పాల్గొన్నారు.

## టీఎన్జీఎస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం):** టీఎన్జీవో ఆధ్వర్యంలో... ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శేఖర్ అధ్యక్షతన, టీఎన్జీవో జిల్లా కార్యాలయం లో స్వర్గీయ బి.స్వామినాథం సమావేశం మందిరం లో, ప్రతి సంవత్సరం మాదిరిగా కులమతాలకు అతీతంగా క్రిస్టమస్ వేడుకలు (సెమీ క్రిస్టమస్) శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం , రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, క్రైస్తవ మత గురువులు పాస్టర్ కృపాకర్ ,అహరోన్ , శ్రీనివాస్ , శ్యామ్, జగన్ హాజరై క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను అంగరంగ వేగంగా నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు పాస్టర్ కృప మాట్లాడుతూ... క్రిస్మస్ వేడుకలు టిఎన్జీవో సంఘంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, కుల మతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం సుమన్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా ఉద్యోగులకు, జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, ఆ కరుణామయుడు చెప్పిన విధంగా ప్రతి ఒక్కరూ శాంతిని ప్రేరేపిస్తూ, ప్రేమ అనురాగాలతో .... సేవా మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులు ఆధ్యాత్మిక పాటలతో అలరించిన ప్రతి ఒక్కరికి టీఎన్జీవోస్ పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసిన టిఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు బృందం. ఈ కార్యక్రమానికి వీరితోపాటు టిఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం, జాఫర్ హుస్సేన్, అతిక్ అహ్మద్, అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, వెస్లీ, సన్నీ, టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు, ముఖ్యంగా అన్ని శాఖల క్రిస్టియన్ మైనారిటీ ఉద్యోగులు జిల్లా ప్రజలు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యూరియా పంపిణీ పారదర్శకత కోసం పాసు పుస్తకాలు

### పైనంపల్లి సోసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు



**పాలేరు డిసెంబర్ 19 (నినాదం):** నేలకొండపల్లి రైతులకు యూరియా ను పారదర్శకత తో పంపిణీ చేసేందుకు పాసు పుస్తకాలు అందించనున్నట్లు సోసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలం లోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ ని చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడారు. సోసైటీకి వచ్చిన యూరియా ను రైతులందరికీ విస్తీరణం ప్రకారం అందించనున్నట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. పాసు పుస్తకాల ద్వారా యూరియా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో ఏ.నాగేశ్వరరావు. సోసైటీ ఉపాధ్యాక్షుడు కలకుంట్ల శ్రీను,డైరెక్టర్లు విజయభాస్కర్. తిరపయ్య,బాలాజీ, నాగేశ్వరరావు,శ్రీను, సామేల్, వెంకటమ్మ సోసైటీ సూచించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో ఏ.నాగేశ్వరరావు, సోసైటీ ఉపాధ్యాక్షుడు కలకుంట్ల శ్రీను, డైరెక్టర్లు విజయభాస్కర్, తిరపయ్య,బాలాజీ, నాగేశ్వరరావు,శ్రీను, సామేల్, వెంకటమ్మ, సోసైటీ మాజీ అధ్యక్షుడు నల్లాని మల్లిఖార్జునరావు,వీరారెడ్డి, ప్రవీణ్,రాంబాబు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం


శనివారం 20-12-2025 | సంపుటి - 22 | సంచిక 88 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## రాష్ట్ర అభివృద్ధితో జగన్‌కు ఎదురుదెబ్బలు

**పిపిపి విధానంపై**
**కోటి సంతకాల పేర డ్రామా**
**కూటమి ఎంపిలో**
**సిఎం చంద్రబాబు వ్యాఖ్య**

**న్యూఢిల్లీ, నినాదం:** రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో జగన్ కి ఎదురుదెబ్బలే ఎక్కువగా తగులుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సుమారు 40 నిమిషాల పాటు వివిధ అంశాలపై వారితో మాట్లాడారు. ఒక్క వైద్య కళాశాలల పీపీపీ వ్యవహారం మాత్రమే వైకాపాకు దొరికింది. ఆ విషయంలో కూడా ప్రజలు వాళ్లకి అవకాశం ఇవ్వలేదు. కోటి సంతకాల పేరుతో డ్రామా చేయాలని జగన్ చూశారు. కానీ.. అది కూడా ఫెయిల్ అయ్యింది. ఢిల్లీ స్థాయిలోనూ పీపీపీ విధానంపై ఎంపీలు అధ్యయనం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నడుస్తున్న విషయాన్ని పలువురు ఎంపీలు సీఎంకు వివరించారు. మనకు గుర్తింపు పెరుగుతున్న కొద్దీ బాధ్యత ఎక్కువ అవుతుందని చంద్రబాబు అన్నారు.



# రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం

- మారుతున్న కాలానికి అనుగుణంగా పనితీరు మారాలి
- జిల్లా ప్రజా సంబంధాల అధికారుల వర్క్‌షాపులో
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

*ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.*

తెలంగాణ ప్రజలు ఏ మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచారో, ఆ మార్పును కేవలం రెండేళ్లలోనే ప్రజల కళ్ల ముందే నిలబెట్టామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

**హైదరాబాద్, డిసెంబర్ 19(నినాదం):**

తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి లోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునశ్చరణ తరగతులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మేం అధికారం చేపట్టినప్పుడు తెలంగాణ అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉంది.

▸▸తరువాయి 4లో..



## జీవన్ పరపతి తగ్గలే..!

# సంజయ్ గ్రాఫ్ పెరగలే..!

**పంచాయతీ ఎన్నికల్లో జీవన్ మార్క్ - జీవన్ రెడ్డికి 53. సంజయ్ కి 20**
**బిజెపి 7 బి ఆర్ ఎస్ 2 (.20 బి ఆర్ ఎస్/కాంగ్రెస్)**



రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 118 నియోజకవర్గాల తీరు ఒకలాగా ఉంటే జగిత్యాల నియోజకవర్గం తీరు మరోలా ఉంటుంది.. కాంగ్రెస్ పార్టీలో ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పెట్టినసిచ్చు పొగ సురుతూనే ఉంది. పార్టీలో ఒక రిద్దరు ముఖ్య నేతలు కలిసి ఫిరాయింపు వ్యూహాన్ని రచించి తనకు అన్యాయం చేశారంటూ మలిదశలో జీవన్ రెడ్డి పడుతున్న వేదన చర్చిని అంశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో నియోజకవర్గంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జీవన్ రెడ్డి నమ్ముకున్న పార్టీ. కోసం పనిచేయడంలో వెనుకంజ వేయలేదు.



**జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం):**

101 గ్రామపంచాయతీలకు గాను 53 మంది సర్పంచులను గెలిపించుకొని సత్తా చాటారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతు తో 20 మంది సర్పంచులు గెలుపొందారు. వీళ్లంతా ఎమ్మెల్యేతో చిన్నాచితక పని ఉండి కాంగ్రెస్ కండువా కప్పుకోలేని బహిరంగంగా జై కాంగ్రెస్.. అనలేని బి ఆర్ ఎస్ సర్పంచ్ లనే ప్రచారం ఉంది. అంటే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మారితే ఆయన వెంట 20 మంది సర్పంచులు కూడ పార్టీ మారుతారు అనడంలో సందేహం లేదు. పెద్దాయన మద్దతుదారులు 53 మంది సర్పంచులు వీళ్ళందరికీ కాంగ్రెస్ సభ్యత్వం తో పాటు రోడ్డు మీద నిలబడి బరి గీసి జై కాంగ్రెస్ రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలని కొట్లాడే సత్తా ఉన్న సర్పంచులు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మీడియా ను మేనేజ్ చేస్తూ పేడ్ ఆర్టికల్స్ తో ముఖ్యమంత్రి నుంచి కాంగ్రెస్ అధిష్టానాన్ని మభ్యపెడుతూ ఓ ప్రముఖ దినపత్రికలో 92 శాతం మంది సర్పంచ్లను గెలిపించుకున్నారని రాయించుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో నటిస్తూ బి ఆర్ఎస్ పార్టీలో ఉన్నానంటూ తనను తాను మోసం చేసుకుంటున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

జగిత్యాల నియోజకవర్గంలో 5 మండలాలు జగిత్యాల. జగిత్యాల అర్బన్. రాయికల్ , సారంగాపూర్ , బీర్పూర్ ,

బీర్పూర్ మండలం 17 జి పీ లు ఎమ్మెల్యే సంజయ్ మద్దతు తో 7 గురు సర్పంచులు గెలుపొందగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుదారులు 7 గురు సర్పంచులు గెలిచారు. రంగాసాగర్ సర్పంచ్ బి ఆర్ ఎస్ , కొమనపల్లి బిజెపి గెలుపొందింది అలాగే చిన్న కొలువై లో బి ఆర్ఎస్ సర్పంచ్ గెలుపొందారు మొత్తం 17 మంది సర్పంచులకు 14 కాంగ్రెస్ గెలుచుకుంది.

**జగిత్యాల రూరల్ .. మొత్తం 29 జి పి లు**

మండలానికి సంబంధించి మొత్తం 29 జిపిలు ఉండగా . ఇందులో 14 మంది సర్పంచులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో గెలుపొందారు. ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుతో 7 మంది సర్పంచులు గెలుపొందారు. ఎమ్మెల్యే తో చిన్నాచితకా పని కోసం కండువా కప్పుకోకుండా బి ఆర్ ఎస్ సర్పంచులనే ప్రచారం ఉంది. అనంతారం , అంతర్గాం. గుల్లపేట, గుట్రాజుపల్లి, మోరపల్లి, తక్కలపల్లి, తాటిపల్లి, తిమ్మాపూర్ సర్పంచులు తటస్థంగా ఉన్నారు.

**జగిత్యాల అర్బన్ మొత్తం 5 జి పి లు**

మండలంలోని ఐదుగురు సర్పంచుల్లో ముగ్గురు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో గెలుపొందగా మోతే సర్పంచ్ బి ఆర్ ఎస్ సర్పంచి గెలిచారు.. అంబర్ పేట సర్పంచ్ పిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతు గెలిపించారు.

▸▸తరువాయి 4లో..

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

- ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి
- గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు
- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

***పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు.***




4

**రాజన్నసిరిసిల్ల, నినాదం:**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెపల్లెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు.

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

**చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు**

**న్యూఢిల్లీ, నినాదం:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. ఉక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు.

4



# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

- దైవదూషణ పేరుతో హిందే యువకుడి దారుణ హత్య
- సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్

**ఢాకా,డిసెంబరు19(నినాదం):**

బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

4




## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

5 వివరాలు



- **9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ**
- **సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా**

**అమరావతి, నినాదం:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు.

## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

- డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు

4

**హైదరాబాద్, నినాదం:**

నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు,

## అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు

- ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు
- సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు
- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్
- ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా

4

**న్యూఢిల్లీ,డిసెంబర్19(నినాదం):**

పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరపున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం

## జీవన్ పరపతి తగ్గలే..! సంజయ్ గ్రాఫ్ పెరగలే..!

**రాయికల్ మండలంలోని 32 జి . పి.లు**

మండలంలోని 31 మంది సర్పంచుల్లో 18 మంది మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో గెలుపొందారు. ఐదుగురు సర్పంచులు ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుతో గెలుపొందారు ధర్మాజీపేట, కట్కాపూర్, కుమ్మరపల్లి, వడ్డలింగాపూర్, శ్రీరామ్ నగర్, సర్పంచులు బిజెపి నుంచి గెలుపొందారు. రాయికల్ మండలంలో బిజెపి సత్తా చాటింది. వస్తాపూర్ రామారావుపల్లి మూటపల్లి మాణిక్యతాండ సర్పంచులు తటస్థంగా ఉండిపోయారు.

**సారంగాపూర్ మండలంలోని 18 జి . పి.లు**

మండలంలోని గ్రామపంచాయతీలకు గెలుపొందిన వారిలో 11 మంది సర్పంచులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో గెలుపొందారు. ఆరేపల్లి, ధర్మానాయక్ తాండ సర్పంచులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుతో గెలుపొందారు. సారంగాపూర్ మండలంలో కూడా బిజెపి తన ఖాతా ఓపెన్ చేసింది. పోచంపేట సర్పంచ్ స్థానాన్ని బిజెపి గెలుచుకుంది. రేచపల్లి రంగపేట వడ్డెర కాలనీ మేడారం తండా సర్పంచులు తటస్థంగా ఉండిపోయారు. జగిత్యాల నియోజకవర్గం లోని 101 గ్రామ పంచాయతీలకు సింహభాగం సర్పంచ్ స్థానాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుదారులు గెలుచుకోవడం విశేషం. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి గెలుచుకున్న స్థానాలు 63 మాత్రమే

**16 మంది సర్పంచులు బి ఆర్ ఎస్ /కాంగ్రెస్**

జగిత్యాల నియోజకవర్గంలో ఐదు మండలాలకు సంబంధించి గెలుపొందిన 101సర్పంచుల్లో 16 మంది సర్పంచులు తటస్థంగా ఉన్నారు. గులాబీ కండువ తీయలే క కాంగ్రెస్ కండువా వేసుకోలేక అంతర్మదనంలో ఉన్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 22న సర్పంచ్ ల తో సమావేశం నిర్వహించనున్నారు. సమావేశానికి ముందే కాంగ్రెస్ పార్టీలో చేరితే గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేస్తామని నియోజకవర్గాల ఎమ్మెల్యేల ద్వారా సమాచారం ఇచ్చారు. జగిత్యాల నియోజకవర్గం లో 16 మంది సర్పంచులు కాంగ్రెస్లో చేరుతారా గులాబీ కండువా కే పరిమితం అవుతారా లేక ఎమ్మెల్యే సంజయ్ వెంట ఉంటారని ముఖ్యమంత్రి సమావేశం తర్వాత తెలుస్తుంది. గ్రామ పంచాయతీలకు నిధులు రావాలంటే అధికార పార్టీతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. అంటే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి ఉంటుంది. నైతిక విలువలు కట్టుబడి టిఆర్ఎస్ లోనే ఉంటే గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన కూడా ఉంది.

## పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లీమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి`జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

## బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కిలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని, గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్, ప్రొథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.

## అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు

వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ

**మొదటిపేజీ తరువాయి**

ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ సంక్షోభం నుంచి బయటపడి, అభివృద్ధి–సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నాం" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి ప్రతి రంగంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయని అన్నారు. అయితే, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదని అన్నారు. ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సంబంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత మీడియా మార్పులకు అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియా సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియాను ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి శక్తివంతమైన సాధనంగా వినియోగించాలని అన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి విజయవంతంగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటిని ప్రజలకు చేరేలా సృజనాత్మక ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన డీపీఆర్‌వోల నియమించాలని, ఇతర విభాగాలలో ఉన్నవారి డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఐ&పీఆర్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి,ఐడిసీ ఛైర్మన్ మువ్వ విజయబాబు, ఐ&పీఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీఎం సీపీఆర్వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.





## 250 గజాల ఇంటి స్థలం కోసం మంత్రి పొంగులేటి ని కలిసిన తెలంగాణ ఉద్యమకారులు

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో ఉద్యమకారులు కలిశారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లినవారు, జైలుకు వెళ్ళనివారు, ఉద్యమంలో పాల్గొన్న వారి కి అందరికీ 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని అన్నారు. చాలామంది ఉద్యమకారులపై కేసులు కాలేదని అలాంటి వారిని కూడా గుర్తించి 250 గజాల ఇంటి స్థలానికి లబ్ధిదారులుగా చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. 250 గజాల ఇంటి స్థలం కోసం ప్రత్యేకమైన మంత్రివర్గ ఉపసంగ కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులను గత ప్రభుత్వం గుర్తించలేదని తద్వారా ఉద్యమకారులు తీవ్రంగా నష్టపోయారని చాలామంది ఉద్యమకారులకు ఆరోగ్య సమస్యలు వచ్చి ఎలాంటి పనులు చేసుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి ఉద్యమకారులందర్నీ గుర్తించి రెండు వందల యాభై గజాల స్థలంతో పాటు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చాలని కోరారు. త్వరలో అన్ని జిల్లాలలో పర్యటించి ఉద్యమకారులను కలుస్తానని పిడమర్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్స్ డాక్టర్ బొమ్మెర స్టాలిన్, BSF రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ఉద్యమకారులు నక్క మహేష్ జోగు గణేష్ మీసాల మహేష్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణవేణి, పుష్పిణిలకు సెంట్రల్ 'వర్సిటీ డాక్టరేట్





హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో పరిశోధనలు చేసిన గొంగులూరి కృష్ణవేణి, దారిశెట్టి పుష్పిణిలకు హెచ్ సియు పిహెచ్.డి. డాక్టరేట్ డిగ్రీలను ప్రకటించింది. తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డిలో పార్ట్ టైమ్ తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న శ్రీమతి జి. కృష్ణవేణి 'తెలుగు సాహిత్య చరిత్రలు–పరిశీలన'అనే అంశంపైనా, శ్రీమతి దారిశెట్టి పుష్పిణి 'మరుపూరు కోదండరామరెడ్డి జీవితం, రచనలు సమగ్రపరిశీలన' అనే అంశంపై పరిశోధన చేశారు. ఇరువురూ యూజిసి వారి రీసెర్చ్ ఫెలోషిప్ పొంది, పరిశోధన చేశారు. ఇరువురూ ఎం.ఏ. తెలుగు, పిహెచ్.డి. లను సెంట్రల్ యూనివర్సిటీ లోనే పూర్తి చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధన పత్రాలను సమర్పించారు. అనేక పరిశోధన పత్రికల్లో పరిశోధన పత్రాలను రాశారు. ఇరువురికీ డాక్టరేట్ డిగ్రీకి అర్హత పొందినట్లు హెచ్ సియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కార్యాలయం వారు ఒక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇరువురికీ వచ్చే యేడాది అక్టోబరు లో జరిగే స్నాతకోత్సవంలో డిగ్రీపట్టాలను ప్రదానం చేస్తారు. తమ ఇరువురూ అధ్యాపక వృత్తి అంటే ఇష్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లల మర్రి రాములు, పర్యవేక్షకులు, తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఇతర అధ్యాపకులు, కుటుంబ సభ్యులు ఇరువురి పరిశోధకులకు శుభాకాంక్షలు

## దొంగనోట్ల కలకలం

**క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు**

**మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం**

**పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభం**

**నిజామాబాద్, నినాదం:**

బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

**ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ముగ్గురు మృతి**

విశాఖపట్టణం :

విశాఖ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పెందుర్తి సింహపురి కాలనీ బీఆర్టీఎస్ రోడ్డులో తీవ్ర విషాదం నెలకొంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ద్విచక్రవాహనంపై భార్య, కుమారుడితో వెళ్తున్న ఓ వ్యక్తి.. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో డివైడర్‌పై పడి అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన మహిళ, ఆరు సంవత్సరాల బాలుడిని కేజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. స్థానికుల సమాచారం మేరకు ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, మృతి చెందిన వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు బాధితుల వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా, ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల్లో పదుల కొద్దీ ప్రాణాలు పోవడం ఆందోళన కలిగిస్తోంది.

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

**అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు**

నాగర్‌కర్నూలు : భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీనుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారత దేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో దారుణం

**కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు**

**ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నం కోసం వేధింపులు**

**దుడ్డుకర్రతో కొట్టి చంపిన దుండగుడు**

వికారాబాద్, నినాదం:

వికారాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లాడిన వాడే ఆమె పాలిట కాలయముడయ్యాడు. పెళ్లయినప్పటి నుంచి అదనపు కట్నం కోసం చిత్రవధలకు గురిచేశాడు. చివరకు విచక్షణారహితంగా కొట్టి చంపేశాడు. ఈ దారుణ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. తాజాగా ఈ కిరాతకానికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్, అనూష (22) ప్రేమించుకున్నారు. పరమేశ్ పట్టుబట్టడంతో అతని తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా సరే, 8 నెలల క్రితం పెళ్లి జరిపించారు. ప్రేమించి పెళ్లాడిన వ్యక్తితో సంతోషంగా గడపొచ్చని భర్తతో మెట్టింటికి అడుగుపెట్టిన అనూషకు నిరాశే ఎదురైంది. అత్తమామలతో పాటు భర్త నుంచి వరకట్న వేధింపులు మొదలయ్యాయి. కొద్దిరోజులుగా కట్నం కోసం వారు వేధింపులకు గురిచేశారు. వారం రోజుల క్రితం విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన అనూష తల్లి, సోదరుడి వరసయ్యే వ్యక్తి వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అయితే అనూషను మంచిగా చూసుకుంటానని చెప్పిన పరమేశ్.. గురువారం నాడు ఆమెను తీసుకుని ఇంటికి వెళ్లాడు. ఆ తర్వాత మరోసారి అనూషతో గొడవపడ్డాడు. ఆమెను తీవ్రంగా కొట్టాడు. దీంతో అనూష అపస్మారక స్థితిలోకి చేరుకుంది. ఇది గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అనూష మృతి చెందింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అనూషను పరమేశ్ ఇంటి బయట విచక్షణారహితంగా కొట్టడం అక్కడే సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

## పండగ సీజన్‌తో ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ : పండగ సీజన్ వచ్చేసింది. క్రిస్మస్, సంక్రాంతి పండగలకు స్కూళ్ల సెలవులు ఇప్పటికే ప్రకటించేశారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వివిధ రైల్వే జోన్లలో ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడుపుతోంది. అయినా ప్రతియేడు రైళ్లలో ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతోంది. వీళ్లను దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 244 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే శాఖ తాజాగా ప్రకటించింది. రానున్న రోజుల్లో మరిన్ని రైళ్లను నడిపే అవకాశం ఉందంటూ రైల్వే మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడిరచింది. దేశవ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఉన్న ప్రధాన మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయని రైల్వే శాఖ తెలిపింది. ముంబై ` నాగ్‌పూర్, పూణెళి ` సంగానేర్ తదితర మార్గాల్లో అదనపు రైళ్లను నడుపుతోంది.

## శబరిమల బంగారం మాయం కేసు

**ఇడి దర్యాప్తునకు కేసు అప్పగింత**

తిరువనంతపురం : శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది.

## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

**మొదటిపేజీ తరువాయి**

23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడిరచారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.



## PUBLIC NOTICE

The general public hereby informed that LAXMI NARAYANA NIDIGONDA S/O. NIDIGONDA SAILU, aged about 37 years, Occu: Business, R/o.H. No.8-14/31, WPTPS, Chamundipatnam Phase-1, Vardhana School, Ahmadguda, Medchal-Malkajgiri has approached the Shriram Finance Ltd, Kukatpally Branch, Hyderabad by put his documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person's having any objections, right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to LAXMI NARAYANA NIDIGONDA S/O. NIDIGONDA SAILU, and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Piece and Parcel of Open Plot No.404 Eastern Part of East Side, in Sy.No.163, admeasuring an 150 Sq. yds., out of 180 Sq.Yds Situated at Ghatkesar Village & Municipality, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: NORTH : Plot No.394, SOUTH : 30' Wide Road, EAST: Plot No.405, WEST: Plot No.404 Eastern Part of West Side.

R.Venkateshwar Rao
Advocate & Panal Advocate of Shriram Finance Ltd.
5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad- 72.
Cell: 9391093566, 8519985749

## PUBLIC NOTICE

The general public hereby informed that RAAVI LAGNAJITA W/O R. VAMSI KRISHNA MOHAN, aged about 43 years, Occu: Doctor, R/o.H. No.8-3-669/670/G-2, Yellareddyguda, RBI Quarters, Hyderabad, has approached the Shriram Finance Ltd, Kukatpally Branch, Hyderabad by put his documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person's having any objections, right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to RAAVI LAGNAJITA W/O R.VAMSI KRISHNA MOHAN, and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Piece and Parcel of Open Plot bearing No.44, admeasuring area 295.00 Sq. yds., in Sy.No.124/A, in the name and style of 'SAI VINOOTHNA PARADISE' Situated at Mansanpally Village and Grampanchayat, Maheshwaram Mandal, Ranga Reddy Dist., and bounded by: NORTH: Plot No.45, SOUTH: Park, EAST: Others Land, WEST: 33'-0' Wide Road.

R.Venkateshwar Rao
Advocate & Panal Advocate of Shriram Finance Ltd.
5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad- 72.
Cell: 9391093566, 8519985749

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-PRL. DISTRICT & SESSIONS JUDGE:: RANGA REDDY DISTRICT:: AT L.B. NAGAR::
O. P. No. 413 OF 2025

BETWEEN
Smt.P.Madhavi @ Pathapati Madhavi & Others ....Petitioners
AND
Mr.Ramu Guguloth and Another ... Respondents

To
Mr.Ramu Guguloth, S/o.G.Lalu, Aged 31 Years, Occ: Driver-cum-Owner of Crime Vehicle, R/o. Plot No 13, Ambedkar Nagar, Gayathri Nagar, Saroornagar, Ranga Reddy District-500 079
...Respondent No.1

Please take notice that the above Petitioners have filed the above case for compensation of Rs. 75,00,000/- (Rupees Seventy Five Lakhs Only) against the Respondents. The Hon'ble Court has ordered a Publication against you for service of summons by way of Paper Publication. Therefore, you are hereby directed to appear before the said Court on 12-01-2026 at 10.30 A.M. personally or through an Advocate, failing which the matter will be heard in your absence.

// BY ORDER OF THE COURT//
GUDAY KUMAR,
SREE LATHA CHATLA, Advocates
#10-1-703, Plot No.514, 1st Floor, Road No.10, Lane No.9, Kasturba Gandhi College Road, West Marredpally, Secunderabad-500 026

## INCRED FINANCIAL SERVICES LIMITED
## (Formerly known as KKR INDIA FINANCIAL SERVICES LTD.)

InCred finance

నమోదిత కార్యాలయం: యూనిట్ నెం. 1203, 12వ అంతస్తు, బి వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నెం. సి-70, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబయి-400051.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/లు కొరకు)** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద నోటీసు.

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8(1)ను అనుసరించి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు/ల ప్రకారము సంబంధిత రుణగ్రహీత/లను ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తెలిపిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు/ల స్వీకరణ తేది/సదరు నోటీసు(ల) తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీత/లు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తి/లను దిగువ సంతకముదారు ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తి/లతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక జరిపినట్లయితే **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం మరియు రుణ ఒప్పందం ప్రకారం దానిపై వడ్డీ క్రింద వర్తించును. చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) క్రింద సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను వినియోగించుకొనగలరని రుణగ్రహీత అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

| రుణ ఒప్పందం నెం./రుణగ్రహీత(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది & స్వాధీనత రకం: |
|---|---|---|
| రుణ ఒప్పందం నెం. LNSYP31524-257275547<br>1. ఝాన్సీ కిరాణం అండ్ జనరల్ మర్చంట్ రుణగ్రహీతగా,<br>2. నెమ్మది ఝాన్సీ,<br>3. నెమ్మది అంజయ్య సహ-రుణగ్రహీతలుగా | 17.09.2025 & 17.09.2025 నాటికి రూ. 32,26,822.64 (రూపాయలు ముప్పై రెండు లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై రెండు మరియు పైసలు అరవై నాలుగు మాత్రమే) | 16.12.2025 & లాంఛనప్రాయ స్వాధీనత |

తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తి: సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ మం॥, హుజూర్‌నగర్ మున్సిపాలిటీ మరియు రెవెన్యూ, శ్రీనగర్ కాలనీ వద్ద బ్లాక్ నెం. 15 క్రింద సర్వే నెం. 107 & 108 లలో 76 1/2 చ॥గ॥లు లేదా 64.26 చ॥మీ॥ల విస్తీర్ణము, ఆర్.సి.సి. 1248 (గ్రౌండ్ + మొదటి అంతస్తు)లతో అసెస్‌మెంట్ నెం. 1181001376, పాత నెం. 15-144, ఇంటి నెం. 15-144/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: షేక్ ఇస్మాయిల్ యొక్క ఇల్లు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: జెట్టి శారద యొక్క ఇల్లు.

పైన తెలిపిన విధంగా సదరు రుణగ్రహీతలు ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారికి చెల్లించుటలో విఫలమైతే ఐఎఫ్ఎస్ఎల్ పైన తెలిపిన పార్టీల వ్యయప్రయాసాల మేరకు నష్టపూచీపై వర్తించు రూల్స్ మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రిందపై సెక్యూర్డ్ ఆస్తులపై ముందుకు సాగెదరు.

ప్రదేశం: సూర్యాపేట
తేది: 20.12.2025

సం/- ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు అధీకృత అధికారి
(ఇంతకుముందు కెకెఆర్ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడేది)

## ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

రిజిస్టర్డ్ ఆఫీస్ : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362 266
కార్పొరేట్ కార్యాలయం : 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, MH

**స్వాధీనతా ప్రకటన** (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)ను చూడుము)

జాతీయ కంపెనీ లా ట్రిబ్యూనల్-అహ్మదాబాద్ వారి తేది 24.03.2025న జారీచేసిన ఉత్తర్వులను రికార్డు చేసి తేది 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** మరియు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** వారితో విలీనమైనారు అనంతరం SARFAESI చర్యల క్రింద తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించిన **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** వారు విలీన కంపెనీ అయిన **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** వారికి బదిలీ చేసినారు.

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టములో సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు (పేర్లు మరియు చిరునామా దిగువ తెలుపబడినవి)ను కోరడమైనది.

కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **లాంఛనప్రాయంగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL)** వారికి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | స్థిరాస్తి (తనఖాపెట్టిన ఆస్తులు) వివరణ | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ అల్లా కార్లు, దాని ప్రొప్రైటర్ మహమ్మద్ అబ్దుల్ మన్నన్<br>2. శ్రీ మహమ్మద్ అబ్దుల్ మన్నన్ తండ్రి మహమ్మద్ అబ్దుల్ సత్తార్.<br>3. శ్రీమతి అష్రఫ్ సుల్తానా, భర్త / తండ్రి మహమ్మద్ అబ్దుల్ సత్తార్,<br>LAN : ABHYDSTS000000810946 | డి.ఎన్. తేది : 07.10.2025 09.10.2025 నాటికి రూ. 60,75,539/- | హైదరాబాద్, నందింసులై గూడ వద్ద 154.25 చ.అ.ల విస్తీర్ణపు భూమి, ఇం.నెం.19-5-33/ఏ యొక్క యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** మున్సిపల్ నెం.19-533/ఏ గల ఆస్తి భాగము, **పడమర:** మున్సిపల్ నెం.19-533/ఏ గల ఆస్తి భాగము, **ఉత్తరం:** పొరుగువారి ఇం.నెం.19-5-33/ఏ/1 గల ఆస్తి భాగము, **దక్షిణం:** మెయిన్ రోడ్డు 60'-0" వెడల్పు. ప్రస్తుతం ఉన్న నిర్మాణము మరియు భవనములతో పాటు | 19.12.2025 (లాంఛన ప్రాయంగా స్వాధీనత) |
| 2. | 1. మెస్సర్స్ లతీఫ్ రైస్ డిపో, ద్వారా దాని భాగస్వామి మహమ్మద్ అబ్దుల్ లతీఫ్<br>2. శ్రీ మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ తండ్రి మహమ్మద్ అబ్దుల్ మజీద్.<br>3. శ్రీమతి రుబిన ఫిర్దోస్ భర్త మహమ్మద్ అబ్దుల్ లతీఫ్.<br>LAN : ABNIZSTS000000615228 & ABNIZSTS000000756698. | డి.ఎన్. తేది : 07.10.2025 09.10.2025 నాటికి రూ. 41,06,423/- | రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నిజామాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ నిజామాబాద్ పరిధిలో నిజామాబాద్ మాలపల్లి (ముజాహిద్ నగర్) వద్ద 497.11 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా, 150 చ.గ.లు లేదా 125.41 చ.మీ.ల విస్తీర్ణం నిజామాబాద్ శివారు సర్వే నెం.2492లో కలిగిన భూమి యొక్క భాగములో ప్లాట్ నెం.(లేదు) లోని భాగంపై నిర్మితమైన మున్సిపల్ నెం.9-20-182/1బి గల ఖాళీ ప్రదేశంతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ నివాసిత ఇంటి యావత్తు. మొత్తం విస్తీర్ణం 150 చ.గ.లు లేదా 125.41 చ.మీ.ల ప్లింత్ ఏరియా ఆర్‌సిసి రూఫ్ 497.11 చ.అ.లు. సరిహద్దులు : తూర్పు : 30'-0" వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.(లేదు), ఉత్తరం : మహమ్మద్ అబ్దుల్ రఫీ ఇల్లు, దక్షిణం : షేక్ ఉమ్మర్ ఇల్లు మరియు ఉర్దు మోడల్ హై స్కూల్ ఆవరణము. ప్రస్తుతం ఉన్న నిర్మాణము మరియు భవనములతో పాటు | 18.12.2025 (లాంఛన ప్రాయంగా స్వాధీనత) |

ప్రదేశం : హైదరాబాద్, నిజామాబాద్, తెలంగాణ
తేది : 20.12.2025

సం/-
అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

## యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

UNITY Small Finance Bank

నమోదిత కార్యాలయము : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ- 110057
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**డిమాండ్ నోటీస్ సెక్షన్ 13(2) క్రింద**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) లోని నిబంధనల క్రింద.

రూల్ 3తో చదవుబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను నోటీసు(ల)లో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేచబడలేదు, అందువలన సదరు నోటీసు(ల)ను సర్వీసు యొక్క ప్రత్యామ్నాయ విధానము అనగా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(ల)కు అందజేయబడుతుంది.

| క్ర.సం. | రుణ ఖాతా వివరాలు | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|
| 1. | రుణగ్రహీతల పేరు(లు):<br>1. బిస్మిల్లా ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత)<br>2. షేక్ హసీనా (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. షేక్ సుభాని (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 23/11/2023<br>రుణ ఖాతా నెం: USFBVJWLOAN000005013756<br>రుణ మొత్తం: రూ.15,95,292.00/-<br>ఎన్‌పిఏ తేదీ: 03/12/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 10/12/2025 (11-12-2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 05/12/2025 నాటికి రూ.14,94,010.00/- (రూపాయలు పద్నాలుగు లక్షల తొంభై నాలుగు వేల పది మాత్రమే) | గుంటూరు రెవెన్యూ జిల్లా, తాడికొండ సబ్ జిల్లా, తాడికొండ రెవెన్యూ మండలం, తాడికొండ గ్రామ పంచాయతీ, తాడికొండ గ్రామం, డి.నెం. 361/1, అసెస్మెంట్ నెం. 5287, డోర్ నెం. 2-229/2లో ఉన్న 93.33 చదరపు గజాల స్థలంలోని ఎసిసి షీటెడ్ షెడ్‌తో కూడిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా /అమ్మకపు పత్రం ప్రకారం): తూర్పు: జాయింట్ బజార్ 19'00, పడమర: యర్రా చంద్రయ్య ఆస్తి- 21'00, ఉత్తరం: రాయిని నాగయ్య ఆస్తి- 42'00, దక్షిణం: తాడికొండ నుండి గుంటూరు రోడ్డు-42'00. |
| 2. | రుణగ్రహీతల పేరు(లు):<br>1. గౌతమి కెమికల్స్ అండ్ పెస్టిసైడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)<br>2. బాపిరాజు గొలుగురి (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. భువనేశ్వరి గొలుగురి (సహ-రుణగ్రహీత)<br>4. బచ్చు రాజ్‌కుమార్ (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 29/08/2023<br>రుణ ఖాతా నెం: USFBVJWLOAN000005011755<br>రుణ మొత్తం: రూ.1,00,80,943.00/-<br>ఎన్‌పిఏ తేదీ: 03/12/2025,<br>డిమాండ్ నోటీసు తేదీ: 08/12/2025 (12-12-2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 05/12/2025 నాటికి రూ.95,35,429.16/- (రూపాయలు తొంభై ఐదు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు పదహారు మాత్రమే) | గ్రేటర్ హైదరాబాద్, ఉప్పల్ మండలం, కాప్రా మునిసిపాలిటీ, నాచారం, ఐ.డి.ఏ.లో ఉన్న ప్లాట్ నెం. పి-8/5 పార్ట్‌లో, 1608 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న షెడ్‌తో సహా స్థిరాస్తుల యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 8/2, పి-8/1 & పి-8, దక్షిణం: ప్లాట్ నెం. 8/5 పార్ట్ & 40' కామన్ ప్యాసేజ్, తూర్పు: ప్లాట్ నెం. 8/4, పడమర: ప్లాట్ నెం. 8/6. |
| 3. | రుణగ్రహీత(ల) పేరు:<br>1. లక్ష్మి గంగా గ్రానైట్స్ (రుణగ్రహీత)<br>2. మద్రి గంగమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. మద్రి పెదన్న (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 14/08/2023<br>రుణ ఖాతా నెం: USFB-VJWLOAN000005011726<br>రుణ మొత్తం: రూ.51,44,179.00/-<br>ఎన్‌పిఏ తేదీ: 03/12/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 08/12/2025 (11-12-2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 05/12/2025 నాటికి రూ.47,83,400.84/- (రూపాయలు నలభై ఏడు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందలు మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) | పిన్ 523301, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ జిల్లా, మార్టూరు మండలం, మార్టూరు గ్రామ పంచాయతీ పరిధి, మార్టూరు గ్రామంలోని సర్వే నెం.714-1బిలో, ఎ. 1.00 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న సేరీ మెట్ట భూమి, ఇందులో డోర్ నెం. 7-13/5 గల గ్రానైట్ ఫ్యాక్టరీ గల స్థిరాస్తి యావత్తు.<br>సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి (తాకట్టు/అమ్మకపు పత్రం ప్రకారం): తూర్పు: మద్రి అంజయ్యకు చెందినది, పడమర: 60 లింకుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: మద్రి పెదన్నకు చెందిన భూమి, దక్షిణం: కాకోలు కోటేశ్వరరావుకు చెందిన భూమి. |
| 4. | రుణగ్రహీత(ల) పేరు:<br>1. ప్రసాద్ కిరాణా షాప్ (రుణగ్రహీత)<br>2. కుంచాల ప్రసాద్ రెడ్డి (సహ-రుణగ్రహీత)<br>3. కుంచాల కుమారి (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>మంజూరు తేదీ: 12/05/2023<br>రుణ ఖాతా నెం: USFBVJWLOAN000005009888<br>రుణ మొత్తం: రూ.15,29,649.00/-<br>ఎన్‌పిఏ తేదీ: 03/12/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 08/12/2025 (12-12-2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 05/12/2025 నాటికి రూ.14,87,119.49/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఎనభై ఏడు వేల నూట పందొమ్మిది మరియు పైసలు నలభై తొమ్మిది మాత్రమే) | బాపట్ల జిల్లా, చెరుకుపల్లి సబ్-జిల్లా, చెరుకుపల్లి మండలం, కుంచలవారి పాలెం గ్రామ పంచాయతీ పరిధి, రాంభొట్లపాలెం గ్రామంలోని డి.నెం. 333/3లో ఉన్న 505.55 చదరపు గజాల స్థలంలో, తలుపు నంబర్ 3-21/1 మరియు 514 అసెస్‌మెంట్ నంబర్ గల ఎసిసి షీట్లతో కప్పబడిన ఇల్లుతో కూడిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి (తాకట్టు/అమ్మకపు పత్రం ప్రకారం): తూర్పు: బాల మీరా రెడ్డికి చెందిన ఆస్తి-78, పడమర: కుంచల వెంకటేశ్వర్లు రెడ్డికి చెందిన ఆస్తి-62, ఉత్తరం: బాల మీరా రెడ్డికి చెందిన ఆస్తి-64, దక్షిణం: ఉమ్మడి బజార్-66. |
| 5. | రుణగ్రహీత(ల) పేరు:<br>1. శ్రీహరి చనిగళ్ళ (రుణగ్రహీత & తనఖాదారు)<br>2. మెట్లపల్లి మనీషా (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 30/06/2024<br>రుణ ఖాతా నెం: USFBVJWMSME000001823<br>రుణ మొత్తం: రూ.10,65,677.00/-<br>ఎన్‌పిఏ తేదీ: 03/12/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 08/12/2025 (12-12-2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 05/12/2025 నాటికి రూ.11,11,164.82/- (రూపాయలు పదకొండు లక్షల పదకొండు వేల నూట అరవై నాలుగు మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే) | మైలవరం సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, జి.కొండూరు మండలం, వెల్లటూరు గ్రామ పంచాయతీ గ్రామం & గ్రామ పంచాయతీలోని భీమవరప్పాడు గ్రామ ఎస్.నెం. 37/2ఎ, డోర్ నెం 10-22/అసెస్‌మెంట్ నెం 1182 (పత్రం ప్రకారం), ప్రస్తుత డోర్ నెం 6-104, అసెస్‌మెంట్ నెం: 1104 (పన్ను రసీదు ప్రకారం), 484.0 చదరపు గజాలు లేదా 404.624 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి యావత్తు. ఆస్తి యొక్క సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి (తనఖా/అమ్మకపు పత్రం ప్రకారం): తూర్పు: కె. శివయ్య ఆస్తి, పడమర: ఎస్. రోశయ్య మరియు కె. వెంకటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: ఉమ్మడి రామారావు ఆస్తి. |
| 6. | రుణగ్రహీత(ల) పేరు:<br>1. సుజన కిరాణా షాప్ (రుణగ్రహీత)<br>2. రెడ్డి సత్యనారాయణ (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. రెడ్డి త్రివేణి (సహ-రుణగ్రహీత)<br>మంజూరు తేదీ: 21/02/2023<br>లోన్ ఖాతా నెం: USFB-VJWLOAN000005008875<br>రుణ మొత్తం: రూ.15,16,085.00/-<br>ఎన్‌పిఏ తేదీ: 03/12/2025<br>డిమాండ్ నోటీసు తేదీ: 08/12/2025 (12-12-2025న పంపబడింది)<br>డిమాండ్ నోటీసు మొత్తం: 05/12/2025 నాటికి రూ.14,56,283.18/- (రూపాయలు పద్నాలుగు లక్షల యాభై ఆరు వేల రెండు వందల ఎనభై మూడు మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే) | ఆస్తి 1- గుంటూరు జిల్లా, తాడికొండ సబ్ జిల్లా, తాడికొండ గ్రామ పంచాయతీ, తాడికొండ గ్రామంలోని డి. నెం. 361/1లో ఉన్న 59.11 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఏసీసీ షీట్ ఇంటితో కూడిన డోర్ నెం. 11-237, అసెస్‌మెంట్ నెం. 5276 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి (టైటిల్ సెర్చ్ రిపోర్ట్ ప్రకారం): తూర్పు: కోటపతి సాంబయ్యకు చెందిన ఆస్తి 14'5", దక్షిణం: షేక్ మల్లిక్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి 36'7", పడమర: రెడ్డి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి 14'5", ఉత్తరం: రెడ్డి నరసమ్మకు చెందిన కొంత విస్తీర్ణంలో ఉన్న ఆస్తి 36'7".<br>ఆస్తి 2- గుంటూరు జిల్లా, తాడికొండ సబ్ జిల్లా, తాడికొండ గ్రామ పంచాయతీ, తాడికొండ గ్రామంలోని డి.నెం. 361/1లో ఉన్న 16.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న సర్వే నెం. 11-237, అసెస్మెంట్ నెం. 5276 గల ఏసీసీ షెడ్ ఉన్న స్థలం గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: టైటిల్ సెర్చ్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు తూర్పు: కోటపత్తి సాంబయ్యకు చెందిన ఆస్తి 30'0", దక్షిణం: ఐటెం నెం. 1కి చెందిన స్థలం 5'0", పశ్చిమం: రెడ్డి నరసమ్మకు చెందిన ఆస్తి 30'0", ఉత్తరం: పంచాయతీ బజార్ 5'0" |

(60) రోజులలో పైన తెలిపిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని నిబంధనల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయుటకు దిగువసంతకందారు ముందుకు సాగెదరు. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులలో దేనినైనా బదిలీచేయుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు. ఈ నిబంధనను ఉల్లంఘించినచో చట్టం క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది.

డిమాండ్ నోటీస్ కాపీ రుణగ్రహీత(లు) కోరినట్లయితే దిగువసంతకందారు వద్ద లభ్యమగును, వాటిని ఏదేని పని దినమున వద్ద కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్
తేది: 20.12.2025

సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# ఎస్బీఐ సురక్ష ఇన్సూరెన్స్ క్లెయిమ్

### బాధిత కుటుంబానికి తక్షణ సాయం




హైదరాబాద్,(నినాదం): విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ ఏఈగా పనిచేసిన దివంగత రేపల్లె చెన్నారావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి రూ.53.10 లక్షల పాలసీ పొందారు. ఆయన ఎస్బీఐ సురక్ష ఇన్సూరెన్స్ పాలసీ కింద బీమా రక్షణ పొందారు. దుర దృష్టవశాత్తు, ఓ రోడ్డు ప్రమాదంలో రేపల్లె చెన్నారావు మృతి చెందారు. ఈ విషాద సమయంలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వేగంగా స్పందించి రూ.51,91,237. 16 మేర బీమా క్లెయిమ్‌ను పరిష్కరించి బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసాను అందించింది.ఈ క్లెయిమ్ చెక్కును ఏజీఎం సత్యం నాయుడు, దివంగతుల నామినీ,జీవిత భాగస్వామి భార్గవి అధికారుల సమక్షంలో అందజేశారు. క్లెయిమ్ ప్రక్రియను వేగవంతం చేయడంలో డి.రాజశేఖర్, చీఫ్ మేనేజర్ (మెయింటెనెన్స్) ఆయన బృందం కీలక పాత్ర పోషించారు. అలాగే శోభన్‌బాబు, మేనేజర్ ఎస్ఐఆర్‌ఓ కూడా విలువైన సహకారం అందించారు.ఈసందర్భంగా సాయి శ్రీనివాస్, చీఫ్ మేనేజర్ (సాంక్షన్స్), ఎస్బీఐ లైఫ్‌కు చెందిన అనిల్ పాల్గొన్నారు. ఈ సంఘటన బీమా రక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పడంతో పాటు, కస్టమర్లలో ఖాతాదారుల,వారి కుటుంబాలకు అండగా నిలిచే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థల నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**పాకబండ యుందు 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..**



ఖమ్మం (ప్రతినిధి, డిసెంబర్19 (నినాదం) : ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సర్ఫరా చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం ఖమ్మం పట్టణం పాక బండ వద్ద నూతన నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 2.5 కోట్ల నిధులతో ఖమ్మం పట్టణంలో పాకబండ వద్ద నూతనంగా 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టిందని, దీని ద్వారా చెరువు బజార్, హౌసింగ్ బోర్డ్, ఆల్లిపురం క్రాస్ రోడ్ బిటి హబ్ ఏరియా, రామచంద్రయ్య నగర్, అల్లు లో కలాం నగర్, పార్క్ బంధం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మెరుగు అవుతుందని అన్నారు. నగరం లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసుకోవాలని, ప్రజాప్రతినిధులు స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మనం చేసే పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఖమ్మం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, ప్రతి ఒక్క రూపాయి పూర్తి స్థాయి లో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్.ఇ. శ్రీనివాస చారి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ఇంకా పలు శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేదీ: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **18 డిసెంబర్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) **యూసుఫ్ సయ్యద్, తండ్రి జాఫర్ సయ్యద్,** వయస్సు 59 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, ఇంటి నెం. 13-3-1163/2, ముస్తాదిపుర, జియాగూడ, బస్ స్టాప్ దగ్గర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్- 500006, బి/ఓ. "యూసుఫైన్ క్లాత్ స్టోర్" యొక్క యజమాని, నెం. 13-4-180/5, క్లాత్ మార్కెట్, సబ్జిమండి, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, 9290519980. 2) **సమీనా సైదా @ అలియాస్ సైదా సమీరా, తండ్రి సయ్యద్ యూసుఫ్,** వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం: 13-3-1163/2, ముస్తాదిపుర, జియాగూడ, బస్ స్టాప్ దగ్గర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, 6302172481. 3) **సయ్యద్ శామీర్, తండ్రి సయ్యద్ యూసుఫ్,** వయస్సు 27 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 13-3-1162/2, ముస్తాదిపుర, జియాగూడ, బస్ స్టాప్ దగ్గర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, 6302172481. 4) **ముజీబ్ అహ్మద్, తండ్రి కులాం మహమ్మద్ @అలియాస్ గులాం మహమూద్,** వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 13-3-21/1, ముస్తాదిపుర, కార్వాన్ సాహు, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, బి/ఓ. "ఎం ఎస్ ఫుట్ వేర్" యొక్క యజమాని, జియాగూడ, హైదరాబాద్-500064, 6303604134.<br>...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. 28,28,262/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల రెండు వందల అరవై రెండు మాత్రమే) |

**IBPTMTF2301050002 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి హోల్డర్ పేరు సయ్యద్ యూసుఫ్, తనఖాపెట్టిన తేదీ: **30.12.2022,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **8207/2022,** గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్డ్ చేయబడింది. హైదరాబాద్ జిల్లా, ముస్తాదిపుర, జియాగూడ వద్ద 120.55 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 100.77 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న నివాస ఇంటి నెం. 13-3-1163/2 (పిటిఐఎన్ నెం. 1071314359) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఎండి ఖాజా ఇంటి నెం. 13-3-1163/3, **పడమర:** మున్న మియా ఇంటి నెం. 13-3-1163/1, **ఉత్తరం:** ఎండి సలీమ్ ఇంటి నెం. 13-3-21/1/4, **దక్షిణం:** పబ్లిక్ రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 19-12-2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నగదు బహుమతులు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం) : జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫోటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధీర్ రెడ్డి తో కలిసి '100 వీకెండ్ వండర్స్' పోస్టర్ ను ఆవిష్కరించారు. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాలు వారాంతాల్లో వెళ్లేందుకు కొత్త ప్రదేశాలను అన్వేషిస్తుంటారని, ఈ నేపథ్యంలోనే 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో ఒక పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పెద్దగా తెలియని జలపాతాలు, పురాతన దేవాల యాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించి వాటి వివరాలతో ఒక కాఫీ టేబుల్ బుక్ రూపొందించడమే ఈ పోటీ లక్ష్యమని పేర్కొన్నారు. నేచర్, వైల్డ్ లైఫ్, ఆర్ట్ అండ్ కల్చర్, హెరిటేజ్, వాటర్ బాడీస్, వంటకాలు, ఫామ్ స్టేస్, రిసార్ట్స్, స్పిరిచువల్, అడ్వెంచర్ వంటి 10 విభాగాల్లో ఎంట్రీలు పంపవచ్చని అన్నారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫోటోలు, 60 సెకన్ల వీడియో, ఆ ప్రదేశానికి రవాణా, బస, బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్లో పేర్కొన్న గూగుల్ ఫామ్ లేదా సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు ఫస్ట్ ప్రైజ్ రూ.50 వేలు, సెకండ్ ప్రైజ్ గారూ.30 వేలు, థర్డ్ ప్రైజ్ గారూ.20 వేలు అందిస్తామన్నారు. కన్సోలేషన్ బహుమతులుగా హరిత హోటల్స్ లో ఉచిత బస కల్పిస్తారని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5లోపు ఎంట్రీలు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 19 (నినాదం) : వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కీర్తిశేషులు బలరాం యాదవ్ సతీమణి సీతమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం కడుకుంట్ల గ్రామంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సీతమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ సహార్థం వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబానికి తను ఎల్లప్పుడూ అండదండగా ఉంటారని భరోసా కల్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చిలుక బుచ్చన్న ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకున్న సంగతి తెలుసుకున్న ఎమ్మెల్యే బాధితుడిని పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలి

**మంత్రి తుమ్మల**
**ఖమ్మంలో పలు అభివృద్ధి**
**ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సమీక్ష**




ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 19(నినాదం) : ఖమ్మం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో తుమ్మల మాట్లాతూ ఖిల్లా రోప్వే పనులు వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతానికి 20 శాతం పనులు పూర్తయ్యాయని, సెప్టెంబర్ 2025లో భూమి అప్పగించినందున అగ్రిమెంట్ ప్రకారం 15 నెలల్లోనే పనులు పూర్తి చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు అదేవిధంగా యంగ్ ఇండియా గురుకుల నిర్మాణ పనులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని మంత్రి తుమ్మల సూచించారు. పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు కలెక్టర్‌కు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద 29 చెరువుల నింపే పనులు మార్చి 2026 నాటికి పూర్తిచేయాలని మంత్రి తెలిపారు. రెండవ దశ క్రింద మరో 17 చెరువుల ప్రతిపాదనలు త్వరలో ప్రభుత్వం ముందుకు వెళ్తాయని తెలిపారు సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ పనులు అత్యవసరంగా పూర్తిచేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. పెండింగ్ ఉన్న టన్నెల్, కెనాల్, ప్యాకేజీల పనులను వేగవంతం చేయాలని అధికారులకు తెలిపారు. ఖమ్మం కేబుల్ బ్రిడ్జ్ పనులు వేగవంతం చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. నిర్మాణంలో 15 స్లాబుల్లో 10 పూర్తయినట్టు పేర్కొన్నారు. జూన్ 2026 నాటికి ప్రాజెక్టు ప్రజల వినియోగం లోకి రానుందని తెలిపారు ఖమ్మం క్రికెట్ స్టేడియం అత్యున్నత ప్రమాణాలతో నిర్మించాలని మంత్రి సూచించారు. డిపిఆర్ తయారీ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ చుట్టూ 4 లైన్ రహదారి, విస్తరణ పనులు చేపట్టాలని మంత్రి చెప్పారు. ఆక్రమణలను తొలగించి రైతులకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సన్నద్ధంగా ఉన్నాం.. ఆమోదించండి

## సీఎం చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 19(నినాదం):** దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ & షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రం తరపున పలు కీలక అంశాలపై చర్చించారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ & షిప్ రిపేర్ క్లస్టర్‌కు 3,488 ఎకరాల భూమి సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ సైతం సిద్ధమైందని చెప్పారు. నౌక నిర్మాణానికి అనుబంధ MSME యూనిట్లు, కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సమగ్ర క్లస్టర్‌గా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్రమంత్రికి చంద్రబాబు వివరించారు. దుగరాజపట్నాన్ని నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌గా త్వరితగతిన ఆమోదించాలని కోరారు. "ఫేజ్-1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలి. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాం. ఫేజ్-1లో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను రూ.1361.49 కోట్లతో చేపట్టాం. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరు అయ్యాయి. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసింది. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదు. ఫేజ్-1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉంది. ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలి. మొత్తం మీద రూ.590.91 కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉంది." అని



కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు

## పరిమితికి మించి ఇసుక తరలింపు

### మూడు లారీలను సీజ్ చేసిన టాస్క్‌ఫోర్స్



**కాకినాడ, డిసెంబర్ 19(నినాదం):** ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను జిల్లా సాండ్ టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జరిగిన ఈ తనిఖీల వివరాలను టాస్క్ ఫోర్స్ ఎస్సై కే. ఆంజనేయులు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఇసుక ర్యాంపు నుండి బయలుదేరిన మూడు లారీలు, సీతానగరం మండలం రఘుదేవపురం ర్యాంపు మీదుగా వెళ్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు బొబ్బిల్లంక వద్ద అడ్డుకున్నారు. ఈ లారీలలో సుమారు 60 టన్నుల కంటే ఎక్కువ ఇసుక ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనల ప్రకారం ఇది తీవ్ర ఉల్లంఘన కావడంతో లారీలను అదుపులోకి తీసుకుని సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 43, 49 ప్రకారం ఇసుక రవాణాలో కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఇసుక తవ్వకాలు, నిల్వ, రవాణాపై స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశిస్తురది. రవాణా సమయంలో లారీ సామర్థ్యాన్ని బట్టి నిర్దేశిరచిన పరిమితిలోనే లోడు ఉండాలి. అక్రమ రవాణా, నిబంధనల ఉల్లంఘన జరిగినప్పుడు విధించాల్సిన జరిమానాలు, వాహనాల సీజింగ్, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక లోడు వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉంటుందని, అందుకే ఈ జీవోల ప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నామని ఎస్సై స్పష్టం చేశారు. అనుమతించిన దానికంటే ఎక్కువ లోడుతో ప్రయాణించే వాహనాలపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

### 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ

### సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



**అమరావతి, డిసెంబర్ 19(నినాదం):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# జగన్ వర్సెస్ సత్యకుమార్..

## తీవ్రరూపం దాల్చుతోన్న వైరం

**అమరావతి, డిసెంబర్ 19(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయం హీటెక్కింది. వైసీపీ వర్సెస్ బీజేపీగా మారిపోయింది. కూటమి సర్కార్‌పై వైసీపీ చేస్తున్న విమర్శలకు బీజేపీ సైతం అదే స్థాయిలో కౌంటర్లు ఇస్తోంది. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై వైఎస్ జగన్ చేసిన కామెంట్స్ కాక రేపుతున్నాయి. దీంతో వైఎస్ జగన్, మంత్రి సత్యకుమార్ యాదవ్ మధ్య సవాళ్ల వార్ నడుస్తోంది. ఇప్పుడు ఈ రెండు పార్టీ వ్యవహారం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమర్థవంతంగా పాలన అందిస్తోంది. ఇందులో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని తీసుకురావడాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. ప్రభుత్వ విధానాన్ని తప్పు బట్టింది. తమ హయాంలో తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపించింది. ఈ మేరకు ఉద్యమం చేపట్టింది. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేపట్టింది. ఈ ప్రతులను గవర్నర్‌కు అప్పగించింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని తిరస్కరించాలని కోరింది. ఇంతవరకూ బాగానే ఉన్నా.. గవర్నర్‌ను కలిసిన సందరరేగా వైసీపీ అధినేత జగన్ చేసిన కామెంట్స్ మాత్రం చాలా సెన్సేషన్ అయ్యాయి. దీంతో రాష్ట్ర బీజేపీ నొచ్చుకుంది. తాము అధికారంలో వస్తే తప్పుడు విధానాలతో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను రద్దు చేయడంతో పాటు ఆ నిర?యం తీసుకున్న నాయకులను, మెడికల్ కాలేజీలను సొంతం చేసుకున్న వారిని అరెస్ట్ చేస్తామని వైఎస్ జగన్ హెచ్చరించడాన్ని సీరియస్‌గా తీసుకుంది. ఇకపై సై అంటే సై అనే సంకేతాన్ని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇచ్చారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల పీపీపీ నిర?యం కేంద్ర ప్రభుత్వానిదని, రాష్ట్రంలో మంత్రిగా ఉన్నానని కాబట్టి తనను అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారు. జగన్‌కు దమ్ముంటే ముందుగా తనను జైలుకు పంపాలని, సీబీఐ విచారణ కోరాలని ఛాలెంజ్ చేశారు. మెడికల్ కాలేజీ విషయంలో తన ఆటవిక మనస్తత్వాన్ని జగన్ బయటపెట్టారని విమర్శించారు. మెడికల్ కాలేజీలను నిర్మించేందుకు ముందుకు వస్తున్న సంస్థల వెంట్రుక కూడా పీకలేరంటూ వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు జగన్



కేసుల పుట్టుపుర్వత్రాలను కూడా మంత్రి సత్యకుమార్ బయటకు తీశారు. జగన్‌పై 30 కేసులున్నాయని, ముందు వాటిని చూసుకోవాలని హితవు పలికారు. అయితే జగన్‌పై వివిధ కేసులున్న విషయం దేశమంతా తెలుసు. ఆ కేసుల విచారణ కొనసాగుతోంది. కొన్ని కేసుల్లో వాదనలు వినిపిస్తున్నారు. ఆస్తుల కేసులో ఇటీవల వైఎస్ జగన్ కోర్టుకు సైతం హాజరయ్యారు. అయితే మంత్రి సత్యకుమార్ చేసిన కేసుల కామెంట్స్ సంచలనంగా మారాయి. రాష్ట్రంలో కూటమి భాగస్వామిగా బీజేపీ ఉంది. ఇప్పటివరకూ కూటమి నాయకులపై జగన్ చేసిన విమర్శలకు బీజేపీ నాయకులు ఇచ్చిన కౌంటర్లు నార్మల్‌గానే ఉన్నాయని పలువురి నుంచి అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇదే విషయం ప్రధాని మోడీ దృష్టికి సైతం వెళ్లాయి. ఈ మేరకు పాలన పరంగా ఇటీవల ఏపీ బీజేపీ నాయకులను ప్రధాని మోడీ మెచ్చుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలను స్ట్రాంగ్‌గా కౌంటర్లు ఇవ్వాలని సూచించారు. అంతలో పీపీపీ విధానంపై జగన్ చేసిన అరెస్ట్ కామెంట్స్ చేయడంతో మంత్రి సత్యకుమార్ వెంటనే రియాక్ట్ అయ్యారు. జగన్ దీటుగా అంతేస్థాయిలో ఇచ్చి పడేశారు. దీంతో మిగిలిన బీజేపీ నేతలు సైతం సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యారట. వైసీపీ నేతల విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారట. ఇలా ప్రధాని మోడీ ఇచ్చిన ధైర్యం, మంత్రి సత్యకుమార్ భరోసాతో బీజేపీ నేతలు ఢీ అంటే ఢీ అంటున్నారట. ఇలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు అస్త్రశస్త్రాలు రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## మున్సిపల్ కార్మికులపై దాడులా?

### మంత్రి స్పందించకపోవడంపై ఆందోళన

**బాపట్ల, డిసెంబర్ 19(నినాదం):** నెల్లూరులో మునిసిపల్ కార్మికుల పై దాడులు జరుగుతున్న కనీసం మంత్రి నారాయణ దాడులను అరికట్టకపోగా కనీసం స్పందించకపోవటం అమానుషం అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం.వసంతరావులు అన్నారు. మునిసిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చీరాల మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత సమ్మె కాలుపు ఒప్పందాలు అమలు చేయాలనీ కోరుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం గత 41 రోజులుగా ఆందోళన చేపడుతున్నప్పటికీ సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించకపోవడమే కాకుండా కార్మికులపై దాడులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. కార్మికుల పై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మున్సిపల్ పనులను అవుట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగించడం తక్షణమే ఆపాలని సమ్మె కాలానికి జీతాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఉద్యోగ భద్రత, హక్కులను కల్పించాలని కోరారు. మునిసిపల్ శాఖ మంత్రి తక్షణమే స్పందించి అధికారులతో, కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ జిల్లా నాయకులు గుంటగాని ఇమ్మానియెల్, వై. సింగయ్య, చీరాల మునిసిపల్ యూనియన్ నాయకులు గేరా క్రాంతి సాగర్, నాగరాజు, స్వరూప, భవాని తదితరులు పాల్గొన్నారు.

# 255 చర్చిలకు గుడ్ న్యూస్..

## మునుపెన్నడు లేని విధంగా క్రిస్మస్ సెలబ్రేషన్స్

**అమరావతి, డిసెంబర్ 19(నినాదం):** నూజివీడు మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సెమీ క్రిస్టమస్‌కు ప్రత్యేక అతిథిగా హాజరై ఫాదర్స్, మత పెద్దలకు, సోదర, సోదరీ మణులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు మంత్రి కొలుసు పార్థసారథి క్రిస్టమస్ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. మొదటిగా మంత్రికి ఘనంగా స్వాగతం పలికి చర్చి ఫాదర్స్, సిస్టర్స్ వాక్యం చదివిన అనంతరం కేక్‌ను కట్ చేసి అందరికీ ఆయన అందజేశారు. స్నేహ రైట్స్ బి.నగేష్ రావు ఆధ్వర్యంలో 30 మంది నిరుపేదలకు 17 రకాలు నిత్యవసర సరుకులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మునుపెన్నడు లేని విధంగా క్రిస్టియన్ సోదరులు అభివ ృద్ధి, సంక్షేమానికి రూ 150 కోట్లు అదనంగా కేటాయించామని అన్నారు. జెరూసలేము యాత్రకు, విదేశీ విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించామని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు కావలసిన తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. క్రైస్తవులు కుటుంబాలు మంచి ప్రేమ, ఆప్యాయతలు కలవారని ఈ సందరరేగా గుర్తుచేశారు. దేవుడు ద ృష్టిలో మానవులంతా సమానం అని, ఎవరికి కావలసిన అవసరాలు వారికి పుట్టించినప్పుడే వారికి సమ ృద్ధిగా ఇస్తారని తెలిపారు. దేవుడి దయతో మాత్రమే ఈ పదవులు, ప్రభుత్వాలు ఏర్పడ్డాయని అన్నారు. దేవుని మార్గంలో నడిస్తే అందరూ ఆరోగ్యంగా, అభివ ృద్ధి చెందుతారని అన్నారు. అన్ని వర్గాలు ప్రజలకు న్యాయం చేసే ప్రభుత్వాన్ని కూడా ఆశీర్వదించాలని



మత పెద్దలను, ఫాదర్స్‌లను కోరారు. గతంలో 255 క్రైస్తవ మందిరాలకు బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం కూడా మన ప్రజా ప్రభుత్వమేనని తెలిపారు. గతంలో క్రిస్టియన్ సోదరులకు అనేక అభివ ృద్ధి, సంక్షేమ ఫలాలు ఇచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని తెలిపారు. ప్రభువు ఆశీస్సులతో రాష్ట్రం, నియోజకవర్గం అంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి వెలుగులు నింపాలని, విజయాలు సిద్ధించాలని ఏసు ప్రభువును కోరానని అన్నారు.

# విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ

### నేతల భూకబ్జాలతో పరువు పోతోంది

### చర్యలు తీసుకోకుంటే పెట్టుబడులు వెనక్కే

### మాజీమంత్రి, వైకాపా నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు

**విశాఖపట్టణం, డిసెంబర్ 19(నినాదం):** అధికార పార్టీ నేతల భూకబ్జాలతో విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని కూటమి సర్కార్‌పై మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలకు దిగారు.. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్‌కు తీవ్ర భంగం కలుగుతోందన్న విమర్శలు ఊపందుకుంటు న్నా యి. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఎమ్మెల్యేలు, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు భూ కబ్జాలు, భూ వివాదాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాలు



పెట్టుబడుల కోసం ముందుకొచ్చే ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయని అన్నారు. రాజకీయ వర్గాలు, పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అమర్నాథ్ అన్నారు. ప్రత్యేకంగా భూ వివాదాలు, సివిల్ సెటిల్‌మెంట్ల విషయంలో ఎమ్మెల్యేల జోక్యం పెరుగుతుండటంతో పాలనా యంత్రాంగం చేతకాని స్థితిలో పడిపోయిందన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేలను కట్టడి చేయలేకపోవడమే ఈ పరిస్థితికి కారణ మని ఆరోపించారు. కలెక్టర్లు, ఎస్పీలను పిలిపించి క్లాస్ పీకడం వల్ల ప్రయోజనం ఉండదని, అసలు సమస్యకు మూలమైన ఎమ్మెల్యేలపైనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. సామంత రాజుల్లా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి వస్తుందని అన్నారు. విశాఖను అంతర్జాతీయ పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఈ భూ కబ్జాలు, అక్రమ జోక్యాలు పెద్ద అడ్డంకిగా మారుతున్నాయని గుడివాడ విమర్శించారు .. పెట్టుబడులు పెట్టాలనుకునే ఇన్వెస్టర్లు భూ భద్రత, చట్టపరమైన స్థిరత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వెనకడుగు వేస్తున్నారనే సమాచారం కూడా బయటకు వస్తోందన్నారు.. ఈ నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.. ప్రజాప్రతినిధులు చట్టానికి లోబడి వ్యవహరించేలా కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## జగన్ బెదిరిపు రాజకీయాలు మానాలి

### కోటి సంతకాలు బోగస్ సంతకాలే

### మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, డిసెంబర్ 19(నినాదం):** వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెదిరింపు రాజకీయాలు మానుకోవాలని, మెడికల్ కాలేజీలపై వైసీపీ సేకరించిన కోటి సంతకాలు బోగస్ సంతకాలే అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. బెదిరింపు చర్యలతో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర పీపీపీ విధానంపై జగన్ విమర్శల గురించి స్పందించారు. 'వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా పీపీపీ విధానాన్ని కొనసాగించారు. కానీ జగన్‌కు మాత్రం పీపీపీ విధానం నచ్చడం లేదు. పీపీపీ విధానంలో గతంలో జరిగిన అభివృద్ధి జగన్‌కు కనిపించడం లేదు. కేవలం రాజకీయ స్వలాభం కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై విష ప్రచారం చేస్తున్నారు. జగన్ విధ్వంసకర మాటలు మాట్లాడుతున్నారని అంటూ



మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని, కేవలం పగటి కలలు కంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడుతు న్నారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయడం వల్ల మెడికల్ సీట్లు పెరుగుతాయని, పేదలకు వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. అలాగే జగన్ వ్యాప్తి చేస్తున్న అపోహలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

## తిరుపతి, భీమవరంలకు తొలి రెండు స్థానాలు

**అమరావతి, డిసెంబర్ 19(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025 లను కూటమి సర్కార్ ప్రకటించింది. తిరుపతి మున్సిపాలిటీకి గోల్డ్ అవార్డు, భీమవరం మున్సిపాలిటీకి సిల్వర్ అవార్డులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలకు ఈ అవార్డులు ప్రకటించగా.. తిరుపతి మొదటిస్థానం, భీమవరం మున్సిపాలిటీ రెండో స్థానం సొంతం చేసుకున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విద్యుత్ వినియోగం, ఆదా చేయడంలో కృషి చేసిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులు లభించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తా చాటింది. గ్రూప్ -11 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. వరసగా నాలుగో ఏడాది సైతం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో ఏపీ సాధిస్తున్న పురోగతి, విద్యుత్తు ఆదాలో రాష్ట్రం సాధించిన విజయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కాగా, జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గత ఆదివారం నాడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్రం తరఫున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివశంకర్ అందుకున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలో శనివారం నాడు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపల్ కమిషనర్లు అవార్డులు అందుకోనున్నారు.

## ఎపిఎన్జీవో నేత అకాల మరణం

**కాకినాడ, డిసెంబర్ 19(నినాదం):** చాగల్లు మండలం, కలవలపల్లి గ్రామ సచివాలయంలో సంక్షేమ, విద్యా సహాయకునిగా విధులు నిర్వహిస్తున్న డొంక విజయ్ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అతను ఏపీఎన్జీవో సంఘం రాష్ట్ర కమిటీలో సభ్యులుగా కొనసాగుతున్నారు. విజయ్ అకాల మరణం పట్ల సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. విజయ్ కు భార్య ఒక కుమారుడు ఉన్నారు. వీరి సొంత ఊరు నిడదవోలు, నిడదవోలు రూరల్ లో 5 సంవత్సరముల కాలంగా విజయ్ తన విధులు పట్ల అంకితభావాన్ని, సేవ దృక్పథంను కనబరిచి ఎంతో మంది అభిమానం సంపాదించుకున్నారు. ఇటీవల 2025 జూలై ట్రాన్స్‌ఫర్స్‌లో నిడదవోలు మండలం నుండి చాగల్లు మండలం కలవలపల్లి గ్రామానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.


### 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు

# గోదావరి పుష్కరాలు..

### ప్రభుత్వం కీలక నిర్ణయం

### కట్టుదిట్టమైన ప్రణాళికలు సిద్ధం

### జిల్లాల వారీగా స్నాన ఘట్టాలను ఏర్పాటు



**అమరావతి, డిసెంబర్ 19(నినాదం):** గోదావరి పుష్కరాలపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటి నుంచే కట్టుదిట్టమైన ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జిల్లాల వారీగా స్నాన ఘట్టాలను ఏర్పాటు చేస్తోంది. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపైనా మైక్రో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 2015లో జరిగిన పుష్కరాల కంటే 2027 పుష్కరాలను రెట్టింపు స్థాయిలో నిర్వహించాలని, భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇందుకు తగిన స్థాయిలో భద్రత, వసతి ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారలతో సచివాలయంలో సిఎస్ విజయానంద్ సమీక్ష నిర్వహించారు. గోదావరి పుష్కరాలతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. గోదావరి పుష్కరాల తేదీలను ప్రకటించారు.

## భోజనం తర్వాత ఓ పాన్ నోట్లో వేసుకోండి..!

-ప్రయోజనాలు....



చాలా మందికి భోజనం తర్వాత తమలపాకు పాన్ తినే అలవాటు ఉంటుంది. ఇది నోటిని తాజాగా ఉంచుతుంది. నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. అంతేకాదు..తమలపాకు పాన్ తినటం వల్ల మీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుందని మీకు తెలుసా?తమలపాకును సరైన పద్ధతిలో తీసుకుంటే, అది మీ శరీరానికి బహుళ ప్రయోజనాలను అందించగలదని అనేక అధ్యయనాలు నిరూపించాయి. వాటి గురించి తెలుసుకుందాం.

తమలపాకు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు :

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది– ఒక అధ్యయనం ప్రకారం భోజనం తర్వాత తమలపాకును నమలడం వల్ల లాలాజలం, గ్యాస్ట్రిక్ రసాల స్రావం పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది జీర?క్రియను సులభతరం చేస్తుంది. బరువు, గ్యాస్, అజీర?ం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది ప్రత్యేకంగా కార్బోహైడ్రేట్ల జీర?క్రియకు సహాయపడుతుంది.

నోటి బాక్టీరియాను తొలగిస్తుంది – నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇనార్మేషన్ పరిశోధన నివేదిక ప్రకారం, తమలపాకులలో ఉండే యూజినాల్, హైడ్రాక్సీచావికాల్ వంటి సహజ సమ్మేళనాలు నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడతాయి. ఇది దుర్వాసన, కావిటీస్, చిగుళ్ల సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

వాపు, నొప్పి నుండి ఉపశమనం– తమలపాకు శరీరంలోని వాపును తగ్గించేందుకు సహాయపడుతుంది. దీని ప్రభావం నొప్పి నివారణ మందుల మాదిరిగానే పనిచేస్తుంది. ఇది తేలికపాటి మంట, చికాకు నుండి ఉపశమనం కలిగిస్తుంది.యాంటీఆక్సిడెంట్లు సమ ృద్ధిగా ఉంటాయి – నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇనార్మేషన్ నుండి వచ్చిన మరో నివేదిక ప్రకారం, తమలపాకులో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయని, ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయని పేర్కొంది. ఇది కణాలను రక్షిస్తుంది. వయస్సు సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది– వీటన్నింటికీ మించి, తమలపాకు రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యంగా నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది కార్బోహైడ్రేట్ల విచ్ఛిన్నతను నెమ్మదిస్తుంది. చక్కెర స్థాయిలలో ఆకస్మిక పెరుగుదలను నివారిస్తుంది. అందువల్ల, డయాబెటిక్ రోగులు భోజనం తర్వాత తమలపాకును నమలడం వల్ల వారి రక్తంలో చక్కెర స్థాయిలలో ఆకస్మిక పెరుగుదలను నివారించవచ్చు. చక్కెర క్రమంగా శరీరంలోకి విడుదల అవుతుంది.

ఒక రోజులో ఎన్ని తమలపాకులు తినాలి?:

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోజుకు ఒకటి నుండి రెండు సాదా తమలపాకులు సరిపోతాయి. తమలపాకులతో పొగాకు లేదా తీపి పాన్ మసాలా వంటివి కలిపి తినకుండా ఉండాలి. సాదా తమలపాకులను మాత్రమే తినండి.



## ఈ జ్యూస్‌తో కిడ్నీలో రాళ్లు ఇట్టే కరిగిపోతాయి





మూత్రపిండాల్లో రాళ్లకు కారణాలు: మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి వివిధ కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి తగినంత నీరు త్రాగకపోవడం వల్ల కలిగే నిర్జలీకరణం, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం, మధుమేహంతో సహా జీవక్రియ రుగ్మతలు, అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు, అధిక సోడియం తీసుకోవడం వంటివి.మూత్రపిండాల్లో రాళ్ళు అంటే ఏంటి?: మనం కిడ్నీలో రాళ్ల గురించి ఆలోచించినప్పుడు, కిడ్నీల లోపల ఉండే చిన్న ఇసుక రాళ్లను గుర్తుకు తెచ్చుకుంటాము. అది తప్పు. అవి ఒక రకమైన ఆక్సలేట్ రాళ్ళు. జీర?క్రియ సమయంలో ఉత్పత్తి అయ్యే యూరిక్ యాసిడ్, మన శరీరంలో అదనపు కాల్షియం ఆక్సలేట్ వంటి కొన్ని ఖనిజాలు అధికంగా ఉత్పత్తి అయినప్పుడు, అవి రక్తంలో పేరుకుపోతాయి. మూత్రపిండాలు వాటిని శుద్ధి చేసి మూత్రం ద్వారా విసర్జిస్తాయి. స్థాయిలు పెరిగి మూత్రపిండాలు వాటిని విసర్జించలేనప్పుడు, అవి క్రమంగా పేరుకుపోయి గట్టి రాళ్లుగా మారుతాయి.రణకల్లి మూత్రపిండాల్లో రాళ్లను కరిగిస్తుంది: చాలా మందికి రణకల్లి గురించి తెలుసు. కానీ దానికి మూత్రపిండాల్లో రాళ్లను కరిగించే శక్తి ఉందని వారికి తెలియకపోవచ్చు. ఎందుకంటే చాలా మంది ఈ మొక్కను అందం కోసం ఇళ్లలో కుండీలలో పెంచుతారు. కానీ చాలా మందికి దాని ఔషధ గుణాల గురించి తెలియదు. మీరు దాని నుండి ఒక ఆకును తీసుకొని తేలికగా నేలలో నాటితే, దాని నుండి చాలా వేర్లు పెరుగుతాయి. చాలా మొక్కలు పెరుగుతాయి. మీరు ఈ రణకల్లి ఆకును తిన్నప్పుడు, మీకు తేలికపాటి కారంగా, కొద్దిగా పుల్లగా రుచి ఉంటుంది. ఇందులో వివిధ పోషకాలు, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు, యాంటీవైరల్ లక్షణాలు, సూక్ష్మజీవుల లక్షణాలు మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి.మూత్రపిండాల్లో రాళ్లను కరిగించడానికి రణకల్లి ఎలా తీసుకోవాలి: ఐదు నుండి ఆరు రణకల్లి ఆకులను తీసుకొని బాగా కడిగి, మిక్సీ జార్‌లో వేసి, చిటికెడు ఉప్పు, ఒక చెంచా తేనె, కొద్దిగా నీరు వేసి, మెత్తగా చేసి, వడకట్టండి. దానికి మరో గ్లాసు నీరు వేసి, సగం నిమ్మకాయ రసం పిండుకుని, బాగా కలపండి. అంతే రణకల్లి రసం సిద్ధంగా అవుతుంది. ఈ రసాన్ని ఉదయం ఖాళీ కడుపుతో 24 రోజులు తీసుకుంటే, మూత్రపిండాల్లో రాళ్లు క్రమంగా కరిగి, మూత్రం ద్వారా పూర్తిగా విసర్జించబడతాయి.కిడ్నీ డిటాక్స్, ప్రయోజనాలు: రణకల్లి ఆకు మూత్రపిండాలను శుభ్రపరుస్తుంది. విషాన్ని తొలగిస్తుంది. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. దీని మూత్రవిసర్జన లక్షణాలు మూత్ర నాళాల ఇనెక్షన్ల వంటి సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడతాయి. రక్తంలో క్రియాటినిన్ స్థాయిని తగ్గిస్తాయి. దీని యాంటీఆక్సిడెంట్లు మూత్రపిండాలలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటం ద్వారా మూత్రపిండాల కణాలను రక్షిస్తాయి.

## ఈ పండు ఎక్కడ దొరికినా అస్సలు వదిలిపెట్టకండి

### 360 రోగాలను తుడిచిపెట్టే సర్వరోగనివారిణి

శీతాకాలంలో మార్కెట్లలో లభించే అదుతేమైన పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని దరే హులి, కరంబల పండు, నక్షత్ర హులి లాంటి పలు పేర్లతో పిలుస్తారు. రుచిలో అదుతేంగా ఉండే ఈ స్టార్ ఫ్రూట్ ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్టార్ ఫ్రూట్‌లో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పండు శరీరానికి అందించే అనేక ప్రయోజనాలను ఇప్పుడు చూసేద్దాం. స్టార్ ఫ్రూట్లలో విటమిన్ బి6 సమ ృద్ధిగా ఉంటుంది. ఇది శరీర జీవక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. ఫలితంగా, శరీరంలోని క్యాలరీలు త్వరగా కరిగిపోయి, కొవ్వు తగ్గుతుంది. ఇది బరువు నియంత్రణకు కూడా తోడ్పడుతుంది.విటమిన్ సి స్టార్ ఫ్రూట్‌లో అధికంగా లభిస్తుంది. ఈ విటమిన్ రోగనిరోధక శక్తిని గణనీయంగా బలపరుస్తుంది, తద్వారా శరీరాన్ని కాలానుగుణ వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సాధారణ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందడంలో ఇది సహాయపడుతుంది. అంతేకాకుండా, స్టార్ ఫ్రూట్‌లో ఉండే విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, అది పొడిబారకుండా నిరోధిస్తుంది, చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. ఫైబర్ విషయానికి వస్తే, సుమారు




100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో దాదాపు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఈ అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది గ్యాస్, ఆమ్లత్వం (ఎసిడిటీ) వల్ల కలిగే సమస్యల నుండి ఉపశమనం కలిగించడం ద్వారా మలబద్ధకాన్ని సమర్థవంతంగా తగ్గిస్తుంది. క్రమబద్ధమైన జీర?క్రియను ప్రోత్స హిస్తుంది. ఈ పండు నాడీ వ్యవస్థకు కూడా మేలు చేస్తుంది. స్టార్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థ మెరుగుపడుతుంది, నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పుల నుండి ఉపశమనం లభించడంలో ఇది సహాయపడుతుంది.ద ృష్టిని మెరుగుపరచడంలో స్టార్ ఫ్రూట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా కళ్ళను కూడా రక్షిస్తుంది. విటమిన్ ఎ ద ృష్టిని మెరుగుపరచడంలో కీలకమైనది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళల్లో కంటి శుక్లాలు రాకుండా నిరోధించవచ్చని, కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. స్టార్ ఫ్రూట్‌లో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును కూడా



పెంచి, మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

## శీతాకాలంలో పిల్లల రోగనిరోధక శక్తి బలహీనం.. అసలు కారణం ఏంటి.?



పిల్లల్లో రోగనిరోధక శక్తి తగ్గడానికి కారణాలు: పిల్లల రోగనిరోధక శక్తి బలహీనపడటానికి ప్రధాన కారణం, సీజన్లలో పర్యావరణ మార్పులు, ప్రవర్తనా కారకాల కారణంగా వారు తరచుగా అనారోగ్యానికి గురవుతారు.వాతావరణం చాలా చల్లగా ఉండటం వల్ల, పిల్లలు ఇళ్లకే పరిమితం అవుతారు. అందువల్ల, వారు పెద్దలతో చాలా సన్నిహితంగా ఉంటారు. పెద్దలకు ఏవైనా తేలికపాటి వైరల్ ఇనెక్షన్లు ఉంటే, అది పిల్లలకు సులభంగా వ్యాపిస్తుంది. పాఠశాలల్లోని ఆడుకోవడానికి అనుమతించక పోవడం కారణం కావచ్చు: సాధారణంగా, పిల్లలు శీతాకాలంలో పాఠశాలకు వెళ్ళేటప్పుడు, వారు ఇతర పిల్లలతో దగ్గరగా ఉండాలి. ఆట స్థలాలలో దగ్గరగా ఉండే అవకాశం ఉంది. కానీ శీతాకాలంలో, పిల్లలు ఆట స్థలాలలో ఆడుకోవడానికి అనుమతించబడరు. దీని కారణంగా, తక్కువ వెంటిలేషన్ ఉంటుంది. ఇది అన్ని రకాల ఇనెక్షన్లను సులభంగా ప్రోత్సహిస్తుంది.

**జలుబు, ఫ్లూ వంటి ఇన్‌ఫెక్షన్లు:** జలుబు, ఫ్లూ ఇతర శ్వాసకోశ సమస్యలతో సంబంధం ఉన్న వైరస్‌లు ఇతర సీజన్‌ల కంటే శీతాకాలంలో ఎక్కువగా ఉంటాయి. ఈ ఇనెక్షన్‌లు శీతాకాలంలో పొడి గాలిలో ఎక్కువ కాలం పాటు కొనసాగే అవకాశం ఉంది. ఇది పిల్లల ముక్కులోని శ్లేష్మ పొరలను నేరుగా ఎండిపోయేలా చేస్తుంది. అలాగే, ఈ సీజన్‌లో పిల్లలు ఎక్కువ నీరు త్రాగరు. ఇది ముక్కులోని శ్లేష్మ పొరలను కూడా ఎండిపోయేలా చేస్తుంది, తద్వారా వారు శీతాకాలపు జలుబుకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.


**పోషకాహార లోపం, ఇతర అంశాలు:** శీతాకాలంలో, సూర్యరశ్మికి గురికావడం చాలా తక్కువగా ఉంటుంది. దీనివల్ల విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి విటమిన్ డి చాలా ముఖ్యమైన పోషకం . వారు చాలా తక్కువ తాజా పండ్లు, కూరగాయలు తింటారు. ఇది పోషకాహార లోపాలకు కూడా దారితీస్తుంది. అదనంగా, క్రమం తప్పకుండా నిద్రపోవడం చాలా ముఖ్యం, కాబట్టి వారి రోగనిరోధక శక్తి చాలా త్వరగా బలహీనపడుతుంది.

**శారీరక బలహీనతను ఎలా నివారించాలి?:** డాక్టర్ చెప్పే మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే పైన పేర్కొన్న ప్రభావాలు చాలావరకు తాత్కాలికమే. దీనిని నివారించడానికి, వారికి అన్ని పోషకాలు కలిగిన ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం ఇవ్వడం అవసరం. శరీరాన్ని బాగా హైడ్రేట్ గా ఉంచడం ముఖ్యం. వారికి పుష్కలంగా నీరు త్రాగించండి. శీతాకాలంలో అవసరమైన ఫ్లూ, ఇన్ఫ్లూఎంజా టీకాలు వేయడం, సబ్బు, నీటితో తరచుగా చేతులు కడుక్కోవడం మొదలైనవి సీజన్లో రోగనిరోధక శక్తి బలహీనపడకుండా నిరోధించవచ్చు.






## మారిన NPS రూల్స్..! ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు ప్రయోజనాలు!



పెన్షన్ ఫండ్ రెగ్యులేటర్ జాతీయ పెన్షన్ సిస్టమ్ నియమాలలో గణనీయమైన మార్పులు చేసింది. మీరు ఇప్పుడు 85 సంవత్సరాల వయస్సు వరకు NPS పథకంలో ఉండవచ్చు.అలాగే వార్షిక కొనుగోలు పరిమితి (పెన్షన్ పథకం) 20 శాతానికి తగ్గించారు. సిస్టమాటిక్ యూనిట్ రిడంప్షన్ అనే కొత్త సౌకర్యం ప్రవేశపెట్టారు. ఈ మార్పులు ప్రభుత్వ, ప్రభుత్వేతర ఉద్యోగులు, లైట్ చందాదారులకు వర్తిస్తాయి. NPSలో ఉండటానికి గరిష్ట వయస్సును ప్రభుత్వం 75 నుండి 85కి పెంచారు. మీరు మీ డబ్బును 85 సంవత్సరాల వయస్సు వరకు ఉంచుకోవచ్చు. ప్రైవేట్ రంగ ఉద్యోగులు ఇప్పుడు వారి మొత్తం నిధులలో కనీసం 20 శాతం పదవీ విరమణ తర్వాత లేదా కొన్ని పరిస్థితులలో యాన్యుటీలను కొనుగోలు చేయడానికి ఉపయోగించవచ్చు. గతంలో మీ నిధి రూ.5 లక్షల కంటే ఎక్కువగా ఉంటే మీరు యాన్యుటీలను కొనుగోలు చేయడానికి మీ నిధులలో కనీసం 40 శాతం ఉపయోగించాల్సి ఉండేది.

**రూ.8 లక్షల వరకు డిపాజిట్లకు మినహాయింపు?**


మొత్తం నిధి రూ.8 లక్షలు లేదా అంతకంటే తక్కువ ఉంటే మీరు ఒకేసారి మొత్తం మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తమ నిధిలో 40 శాతం వరకు యాన్యుటీలలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుంది. అయితే ప్రైవేట్ ఉద్యోగులు తమ నిధిలో కనీసం 20 శాతం యాన్యుటీల కోసం ఉపయోగించాల్సి ఉంటుంది (మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోకుంటే) ప్రభుత్వం సిస్టమాటిక్ యూనిట్ రిడంప్షన్ అనే కొత్త విత్‌డ్రా పద్ధతిని ప్రవేశపెట్టింది. ఇది మ్యూచువల్ ఫండ్ (సిస్టమాటిక్ విత్‌డ్రావల్ ప్లాన్ ) లాంటిది . ఈ సౌకర్యం రూ.8 లక్షల నుండి రూ.12 లక్షల మధ్య నిధులు ఉన్నవారికి మాత్రమే . వారు ఒకేసారి రూ.6 లక్షల వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. మిగిలిన మొత్తాన్ని ద్వారా వాయిదాలలో విత్‌డ్రా చేసుకోవచ్చు. చందాదారుడు కనీసం 6 సంవత్సరాల పాటు వాయిదాలలో డబ్బును విత్‌డ్రా చేసుకోవాలి.



### మహిళలకు గుడ్‌న్యూస్..

## భారీగా తగ్గిన, బంగారం, వెండి ధరలు

ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పుచేర్పులు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపు ధర పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో మహిళలు బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు.ప్రస్తుతం సామాన్యుడు గ్రాము బంగారం కొనాలంటేనే భయపడే రోజులు వచ్చాయి. ఇప్పుడు పది గ్రాముల బంగారం కొనాలంటేనే లక్షా 35 వేల వరకు చెల్లించుకోవాల్సిందే.అయితే ప్రతి రోజు ఉదయం 10 గంటల సమయంలో బంగారం ధరలు అప్‌డేట్ అవుతుంటాయి. ఈ సమయంలో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రస్తుతం శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 660 రూపాయల వరకు తగ్గింది. దీంతో ఇప్పుడు తులం ధర రూ.1,34,180 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,000 వద్ద కొనసాగుతోంది.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. అందుకే చాలా మంది బంగారం, వెండి కొనుగోలులో బిజీగా ఉన్నారు. చాలా మంది వ్యక్తిగత ఉపయోగం కోసం, వారి భవిష్యత్తు కోసం కూడా బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. మీరు కూడా ఇలాంటిదే ఆలోచిస్తుంటే, కొనుగోలు



చేసే ముందు బంగారం, వెండి ధరలను ఖచ్చితంగా తనిఖీ చేయాలి.ఇక వెండి ధరల్లో ఈ గణనీయమైన పెరుగుదల కొనసాగుతోంది. వెండి కూడా ఏ మాత్రం తగ్గకుండా పరుగులు పెడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.2000 వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం కిలో వెండి ధర దేశీయంగా రూ.2,09,000 వద్ద ఉంది.ఇక హైదరాబాద్, చెన్నై, కేరళ ప్రాంతాల్లో అయితే ధర భారీగా ఉంది. ఇక్కడ కిలో వెండి ధర రూ.2,21,000 వద్ద కొనసాగుతోంది. దేశీయ డిమాండ్ నుండి ప్రపంచ ఉద్రిక్తతలు, ఇతర అంశాల వరకు అనేక ప్రధాన కారణాలు వెలుగులోకి వచ్చాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణమని నమ్ముతారు. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలలో వెండికి బలమైన డిమాండ్ దాని నిరంతర పెరుగుదలకు దారితీసింది.

### మీషో దూకుడు..

## కేవలం 7 రోజుల్లో డబ్బు రెట్టింపు




దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. వరుస సెషన్లలో సూచీలు పతనం అవుతున్నాయి. అయితే మార్కెట్లు పడిపోతున్నప్పటికీ కొన్ని స్టాక్స్ మాత్రం అదుతేంగా రాణిస్తున్నాయి.ఇందులో ప్రధానంగా ఇటీవల స్టాక్ ఎక్స్చేంజీల్లో లిస్టయిన మీషో లిమిటెడ్. వరుస సెషన్లలో లాభాలు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం రోజు కూడా దూసుకెళ్లింది. ఇది ఈ స్టాక్ ఆల్ టైమ్ గరిష‘ ధర కావడం విశేషం.ఈ ఆన్‌లైన్ షాపింగ్ యాప్ మీషో షేర్లు అదుతేమైన ర్యాలీని చూస్తున్నాయి. 7 ట్రేడింగ్ సెషన్లలోనే కంపెనీ షేర్ ధర దాని %ఖూూ% నుండి రెట్టింపు అయింది. డిసెంబర్ 18న మీషో షేర్లు 8% పెరిగి రూ.233 రికార్డు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. లిస్టింగ్ అయినప్పటి నుండి స్టాక్ వేగవంతమైన పెరుగుదల కొనసాగించింది. ఈ పెరుగుదలతో మీషో స్టాక్ కేవలం 7 ట్రేడింగ్ సెషన్లలో దాని ఇష్యూ ధర రూ.111 నుండి దాదాపు 110% పెరిగింది. ఈ రోజు ర్యాలీ తర్వాత కంపెనీ మొత్తం మార్కెట్ క్యాప్ రూ.1 లక్ష కోట్లు దాటింది. ఇది దాని ఇష్యూ ధర నుండి రెట్టింపు అయింది.

మునుపటి సెషన్‌లో అంతర్జాతీయ బ్రోకరేజ్ సంస్థ UBS స్టాక్‌పై కొనుగోలు రేటింగ్ ఇచ్చింది. అలాగే రూ.220 టార్గెట్ ధరను సూచించింది. దానిని స్టాక్ ఇప్పటికే అధిగమించింది. కంపెనీ ఆస్తి, ప్రతికూల వర్కింగ్ క్యాపిటల్ మోడల్ స్థిరంగా సానుకూల నగదు ప్రవాహాన్ని ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుందని యూబీఎస్ తెలిపింది. ఇది అనేక ఇతర ఇంటర్నెట్ కంపెనీల కంటే భిన్నంగా ఉంటుంది.

**కంపెనీ స్థితి:**

మధ్య కంపెనీ నికర వస్తువుల విలువ ఏటా దాదాపు 30% చొప్పున బలంగా పెరుగుతుందని బ్రోకరేజ్ అంచనా వేసింది. ఇంకా సహకార మార్జిన్లు 6.8%కి మెరుగుపడవచ్చు. అలాగే 30 నాటికి సర్దుబాటు చేసిన మార్జిన్లు 3.2%కి చేరుకోవచ్చు. యూబీఎస్ ప్రకారం.. వార్షిక క్రియాశీల కస్టమర్ల సంఖ్య 199 మిలియన్ల నుండి 518 మిలియన్లకు పెరగడం, ఆర్డర్‌ల సగటు సంఖ్య 9.2 నుండి 14.7కి పెరగడం ద్వారా ఈ వ ృద్ధి జరుగుతుంది. అయితే మెరుగైన లాజిస్టిక్స్ సామర్థ్యాల ప్రయోజనాలను కంపెనీ తన పెద్ద ప్లాట్‌ఫామ్ ద్వారా కస్టమర్‌లకు బదిలీ చేస్తున్నందున సగటు ఆర్డర్ విలువ రూ.274 నుండి రూ.233కి తగ్గవచ్చు.

### కొత్త బీమా సవరణ బిల్లు

## 2025కే ఆమోదం!

-బీమా రంగంలో వచ్చే మార్పులు ఇవే..!




కేంద్ర ప్రభుత్వం బీమా రంగంలో పెద్ద మార్పు తీసుకొచ్చింది. అందరికీ బీమా, అందరికీ భద్రత (సబ్కా బీమా సబ్కీ రక్ష) పేరుతో కొత్త బీమా సవరణ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు.దీనికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. బీమా రంగంలో సమగ్ర మార్పులు చేయడానికి, దాని పరిధిని విస్తరించడానికి, ఈ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త బీమా బిల్లులో ఐఆర్‌డిఏకి ఎల్ఐసికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఐఆర్‌డిఏఐకి అధికారాలు ఇచ్చారు.కొత్త బిల్లు బీమా చట్టం 1938, LIC చట్టం 1956, IRDAI చట్టం 1999 లలో ప్రధాన మార్పులను చేసింది. ఈ కొత్త మార్పు బీమా రంగాన్ని విస్తరిస్తుంది. వినియోగదారుల కోసం అనేక ఉత్తేజకరమైన ప్రణాళికలను ప్రవేశపెట్టనున్నారు. కొత్త బీమా బిల్లు విదేశీ పెట్టుబడులు, నియంత్రణకు ఒక పెద్ద అడుగుగా పరిగణిస్తారు. విదేశీ పెట్టుబడులను 74 శాతం నుండి 100 శాతానికి పెంచాలని నిర?యించారు.ఈ రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తారు. విదేశీ కంపెనీలు బీమా రంగంలోకి ప్రవేశించడంతో పోటీ పెరుగుతుంది. దీనివల్ల కస్టమర్లకు ఉత్తేజకరమైన ప్రణాళికలు లభిస్తాయి. కస్టమర్లను ఆకర్షించడానికి బీమా పాలసీలు చౌకగా మారతాయి. దానితో పాటు, కస్టమర్లకు కొన్ని సౌకర్యాలు, తగ్గింపులు కూడా లభిస్తాయి. క్లెయిమ్‌లు వేగంగా పరిష్కరిస్తారు. బీమా కంపెనీలు విశ్వసనీయత, మెరుగైన సేవ కోసం ప్రయత్నిస్తాయి. డిజిటలైజేషన్ వల్ల కస్టమర్లు ఎంతో ప్రయోజనం పొందుతారు.

### గోల్డ్ లోన్ తీసుకోవాలని

## అనుకుంటున్నారా?

ఏదైనా అత్యవసర అవసరం వస్తే చాలా మంది తమ వద్ద ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి నగదు పొందుతుంటారు. ఇతర లోన్ల కంటే బంగారు రుణాలపై తక్కువ వడ్డీ ఉంటుంది.ఎందుకంటే మన బంగారం బ్యాంక్ వద్ద ఉంటుంది కనుక. ప్రస్తుతం బంగారం ధరలు భారీగా పెరిగిపోయాయి. దీంతో బంగారం తాకట్టు పెడితే కూడా భారీ మొత్తంలో నగదు వస్తుంది. మరి వీటిపై ఏ బ్యాంక్‌లో ఎంత వడ్డీ రేటు ఉందో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

సాధారణంగా పర్సనల్ లోన్స్ బ్యాంకుల్లో 16 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తుంటారు. అదే సమయంలో బంగారం రుణాల పైన వడ్డీ 10 శాతం కన్నా తక్కువగా ఉంటుంది. అలాగే ఈ రుణం పొందేందుకు మీకు ఎలాంటి సిబిల్ స్కోర్ అవసరం లేదు. అందుకే బంగారు రుణాలను తీసుకునేందుకు జనం ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: 8.05 శాతం నుండి 8.35 శాతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా : 7.50 శాతం నుండి 9.00 శాతం
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్: 8.20 శాతం నుండి 11.60 శాతం
పంజాబ్ నేషనల్ బ్యాంక్ : 8.35 శాతం నుంచి ప్రారంభం
బ్యాంక్ ఆఫ్ ఇండియా: 8.60 శాతం నుండి 8.75 శాతం
ఇండియన్ బ్యాంక్: 8.75 శాతం నుంచి ప్రారంభం
కెనరా బ్యాంక్: 8.75 శాతం నుంచి ప్రారంభం
బ్యాంక్ ఆఫ్ బరోడా: 9.00 శాతం నుంచి ప్రారంభం
కోటక్ మహీంద్రా బ్యాంక్: 9.00 శాతం ప్రారంభ రేటు
ICICI బ్యాంక్: 9.15 శాతం నుండి ప్రారంభం
HDFC బ్యాంక్: 9.30 శాతం ప్రారంభం

# చర్లపల్లి డివిజన్ పార్కుల అభివృద్ధికి నిధుల మంజూరు : బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, డిసెంబర్ 19 ( నినాదం) :** చర్లపల్లి డివిజన్ కాప్రా డివిజన్ మేనేజర్ లోకేష్ కుమార్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సమావేశంలో యూబీడీ నిధుల సహకారంతో మారుతి ఎన్క్లేవ్, అంబేద్కర్ నగర్ మరియు ఈసీ నగర్ పార్కుల అభివ ృద్ధికి రూ.65 లక్షలు. వైష?వ్ ఎన్క్లేవ్ పార్క్ అభివ ృద్ధికి రూ.95 లక్షలు మంజూరు చేయించారు. పార్కుల సుందరీకరణ, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చర్లపల్లి డివిజన్‌ను పచ్చదనంతో, సౌకర్యవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం క ృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, రఘు గౌడ్, ప్రకాష్ రెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి కృషి చేస్తా

**బీఆర్ఎస్ ఎల్పీ విప్.ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 19 (నినాదం) :** కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాసా శ్రీనివాసులు గుప్తా, మహాసభ కార్యవర్గ సభ్యులు శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాసా శ్రీనివాసులు గుప్తా, ప్రధాన కార్యదర్శి దారం ఇంద్రసేన గుప్తా, కోశాధికారి పవన్ కుమార్ గుప్తాలను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య మహాసభ అభివ ృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, సంఘం అభివ ృద్ధికి క ృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆకుల ప్రభాకర్ గుప్తా, తోట బిక్షపతి గుప్తా, బీరెల్లి వేణుగోపాల్ గుప్తా, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతే లక్ష్యం

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్**



**చేవెళ్ళ డిసెంబర్19(నినాదం):** పచ్చదనం పరిశుభ్రతతో పాటు వాయు కాలుష్యాన్ని తగ్గించడం, జీవవైవిధ్యాన్ని పెంచడం భూమిని మరింత పచ్చగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురువ మహిపాల్ అన్నారు.. శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో స్వఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ మన ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాల ప్రాంతంలో కూడా శుభ్రంగా ఉండాలి. శుభ్రమైన ఇల్లు పరిశుభ్రమైన పరిసరాలు ఇదే స్వఛమైన మన భారతదేశం. ఈ భారతదేశంలో ప్రతి ఇంట్లో పరిశుభ్రత పాటిద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం అని నినాదం ప్రతి ఒక్క విద్యార్థుల్లో యువకుల్లో ఉండాలి. అప్పుడే మన భారతదేశం ప్రపంచంలోనే పరిశుభ్రతమైన దేశంగా నిలుస్తుంది ఇది మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో కూడా శుభ్రపరిస్తేనే రోగులు బాగుంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి,హారిక,అనిల్, ప్రశాంత్, వివేకానంద,రంజిత్, అఖిల్,భరత్,అక్షిత,అక్షయ, అనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థల విస్తీర్ణ సరిహద్దుల నిర్ధారణ



**అల్వాల్, డిసెంబర్ 18 (నినాదం) :** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని కౌకూర్ ఉన్నత పాఠశాల స్థల విస్తీర?ం సరిహద్దుల నిర్ధారణ కోసం మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు. ఈ సర్వే కార్యక్ర మంలో ఆర్మీ విభాగానికి చెందిన డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ వెంకన్న సిబ్బంది, మండల రెవెన్యూ కార్యాలయానికి చెందిన సర్వేయర్ అన్నపూర? మరియు ఇతర సిబ్బంది పాల్గొని పాఠశాల స్థల సరిహద్దులను పరిశీలించారు. సర్వే పూర్తి చేసిన అనంతరం పూర్తి వివరాలతో నివేదిక (రిపోర్ట్)ను త్వరలో జేస్తామని అధికారులు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల స్థలాలకు సంబంధించి ఎలాంటి సందిగ్ధత లేకుండా స్పష్టత తీసుకురావడం ద్వారా విద్యార్థులకు భద్రతతో కూడిన విద్యావాతా వరణం కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ మురళీకృష్ణ పాఠశాల సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్ యాదవ్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం.. అన్నదానం గొప్పది

**మేడ్చల్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**జవహర్ నగర్, డిసెంబర్ 19 (నినాదం):** లోకంలో అన్నం పరబ్రహ్మ స్వరూపమని... అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప దానమని మేడ్చల్ బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఉమా రామలింగేశ్వర ఆలయంలో శుక్రవారం అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ లోకంలో అన్ని దానాల్లోకెల్లా అన్నదానం... మహా గొప్ప వరమని అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఆ స్వరూపాన్ని భక్తులకు అనాథలకు అభాగ్యులకు పంచినప్పుడే పుణ్యం లభిస్తుందని తెలిపారు. అన్నదానానికి మించిన గొప్ప వరం ఇంకోటి లేదని జవహర్ నగర్ లో ప్రతి దేవాలయంలో విరివిగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అమావాస్య అన్నదానానికి గొప్ప ప్రాశస్త్యమైన చరిత్ర ఉన్నదని అన్నదానంతో పేద ప్రజల ఆకలిని తీర్చడమే కాక ఆ దేవుని ఆశీస్సులకు పాత్రులం కాగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మహేందర్ యాదవ్, లిఖిత యాదవ్, జోగారావు, అనిల్ గుప్తా, వెంకన్న, యాదగిరి ,శ్రీధర్, విషు?వర్ధన్, మల్లికార్జున్, సందీప్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతి కాలనీ అభివృద్ధికి పెద్దపీట

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్, డిసెంబర్ 18 (నినాదం) :** ప్రతి కాలనీ అభివ ృద్ధి చేస్తున్నానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్ సంపత్ చిత్తారయ్య కాలనీలో పర్యటిం చిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసుల పిలుపు మేరకు కాలనీలో మౌలిక వసతులపై ఆరా తీశారు. అంతర్గతంగా డ్రైనేజీ మంచినీటి సమస్య, అంతర్గత రోడ్లు, కరెంటు స్తంభాల వంటి సమస్యలపై సత్వరమే చర్య కాలనీవాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. జలమండలి సూపర్వైజర్ శేఖర్, కాలనీవాసులు ఊర్మిళ , సాయి లత ,అర్చన, లావణ్య జ్యోతి అంబిక ,మోహన్ రావు స్థానిక నాయకులు శరన్ గిరి ,ప్రేమ కుమార్, యాదగిరి గౌడ్ ,అరుణ్, సాజిద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో వృద్ధుడి అదృశ్యం

**పీఎస్‌లో ఫిర్యాదు చేసిన కుమారుడు**



**జవహర్ నగర్, డిసెంబర్ 19 (నినాదం):** ఇంటి నుండి బయటకు వెళ్లిన వ ృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పురపాలక సంఘం డెంటల్ కాలేజి సమీపంలో గడ్డం వంశీ తండ్రి బాలమల్లు కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. బాలమల్లు (60) కూతురైన కిష్టవ్వ బాలాజీ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటుంది. ఈనెల 18న బాలమల్లు కూతురు కిష్టవ్వ ఇంటికి వెళుతున్నానని చెప్పి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. తండ్రి సమాచారం కోసం వంశీ కిష్టవ్వకు ఫోన్ చేయగా ఇక్కడికి రాలేదని తెలిపింది .దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుమారుడు వంశీ జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# స్వామివారికి ప్రత్యేక పూజలు



**మహేశ్వరం డిసెంబర్ 19 (నినాదం) :** అమావాస్య అన్నప్రసాదం ,ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర వాసవి అన్నపూర్ణ సేవా సంస్థవారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్నప్రసాద కార్యక్రమము ఈరోజు మార్గశిర అమావాస్యను పురస్కరించుకొని గౌలిపుర బతుకమ్మ బావి వద్ద గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం అన్నిధానాలలో కెల్ల అన్నదానం ముఖ్యం అందులో అమావాస్య రోజులి శివునికి చాలా ప్రీతికరమైన రోజు ఇలాంటి పుణ్యకర్యం గత 69 నెలలు గా దాతల సహకారంతోలి నిర్విగ్నంగా నిర్వహిస్తున్నామన్నారు అనంతరం ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడమైనది ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర అధ్యక్షులు శ్రీరాం కోటయ్య గుప్త ఐపిపి శ్రీధర మల్లికార్జున్ గుప్త ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్త అడ్మిన్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల బిక్షపతి గుప్త ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్క శేఖర్ గుప్తా గ్రీటింగ్స్ కమిటీ చైర్మన్ బెజగం చెంద్రమోహన్ రేణికింది కిరణ్ మిర్యాల రాజశేఖర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మహేశ్వరం డిసెంబర్ 19 (నినాదం) :** భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శ్రీ పోచమ్మ పెద్దమ్మ ఆలయంలో కాళీ పుత్ర మిషన్ ఆద్య కాళీ ఫౌండేషన్ చైర్మన్ గురు ప్రవీణ్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంపాపేట్ డివిజన్ సాగర్ రింగ్ రోడ్ పోచమ్మ ఆలయంలో అనంతరం 250 మంది భక్తులకు అన్నదాన విస్తరణ చేపట్టారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య రాష్ట్ర వ్యాప్తంగా నాల్గవ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఆలయంలో చేపడుతున్నట్టు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయంలో అమ్మవారి విగ్రహాలు డ్యామేజ్ అయిన కొత్త విగ్రహాలు 10 నుండి 11 లో ఫీట్లు విగ్రహాలు ఉచితంగా అందజేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుష్మ, కౌశిక్, నవత, కిషోర్ మానస భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్ రామస్వామికి ఘన సన్మానం



**చేవెళ్ల డిసెంబర్ 19( నినాదం):** మండల పరిధిలోని అంతారం గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన జుట్టు రామస్వామిని అంతారం సన్నిధానస్వాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్నిధానస్వాములు జుట్టు రామస్వామికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాభివ ృద్ధికి అంకితభావంతో పని చేయాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందుతూ సర్పంచ్‌గా ఎన్నికైన జుట్టు రామస్వామి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలిపారు. అంతారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పథంలో నడిపించేందుకు క ృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, జుట్టు సుధాకర్, ఏ రాజశేఖర్, సిహెచ్ రమేష్, సి స్నేహిత్, జి శేఖర్, ఎం నవీన్ గౌడ్, పి సాయి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్ డిసెంబర్ 19 (నినాదం) :** శంషాబాద్ మండలం పాలమాకులలోని తెలంగాణ బీసీ వెలోరే రాష్ట్రస్థాయి అండర్ 14, 17, 19 స్పోర్ట్స్ 2025 26 ఆటల పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెలోరే రెసిడెన్షియల్ బాలికల స్కూల్, కళాశాలలో తెలంగాణ బీసీ వెలోరే రాష్ట్రస్థాయి , జిల్లా సాయి క్రీడా పోటీలను ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు శారీరక ద ృఢత్వానికి , క్రమశిక్షణకు, దోహదపడతాయన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా సూర్తిని సూచిస్తాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇలాంటి రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను క్రీడల్లో ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర , జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, స్థానిక ప్రజాప్రతి నిధులు రెసిడెన్షియల్ స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల తొలగింపే లక్ష్యం

**ఎన్నారం యాదయ్య**

**చేవెళ్లకు చేరుకున్న సైకిల్ యాత్ర**

**చేవెళ్ల,డిసెంబర్ 19 (నినాదం):** గ్రామాల్లో యువతను, పేద కుటుంబాలను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులు పూర్తిగా తొలగించే వరకు తన పోరాటం కొనసాగుతుందని నాగసాన్‌పల్లి పంచాయతీ 1వ వార్డు సభ్యుడు ఎన్నారం యాదయ్య స్పష్టం చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల తొలగింపు డిమాండ్‌తో వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలం నాగసాన్‌పల్లి నుంచి అసెంబ్లీ వరకు చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం చేవెళ్లకు చేరుకుంది. బుధవారం స్వగ్రామం నుంచి యాత్రను ప్రారంభించిన ఆయన చేవెళ్ల పట్టణంలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, పండుగల సాయన్న, దొడ్డి కొమురయ్య, ఆచార్య జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, అబ్దుల్ ఘని, నర్సింలు యాదయ్య సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడిన ఎన్నారం యాదయ్య గ్రామాల్లో అనధికార మద్యం అమ్మకాల వల్ల సామాజిక సమస్యలు



పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజల మద్దతుతో అసెంబ్లీ వరకు తన సైకిల్ యాత్రను కొనసాగిస్తానని తెలిపారు.

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వీరన్న పల్లి గ్రామంఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో మ ృతుడు బొల్లంపల్లి శంకరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 ఈరోజు తలకొం డపల్లి మండలంలోని వీరన్న పల్లి గ్రామం బొల్లంపల్లి శంకరయ్య మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయ కుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మ ృతుడు బోలంపల్లి శంకరయ్య కుమారుడు భీమయ్య ఆర్థిక సహాయం 3000 అందించడం జరిగింది. ఆర్థిక సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామ అధ్యక్షులు నూనె ఆనంద్ కృష్ణారెడ్డి, రాఘవేందర్, దేవేందర్, మిన్నల మధు, పెరుమల యాదయ్య, మిన్నాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు



**మహేశ్వరం డిసెంబర్ 19 (నినాదం) :**

# ఘనంగా మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**అల్వాల్, డిసెంబర్ 18నినాదం) :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి లోనిశుక్రవారం మహాలక్ష్మి దేవాలయం భారతి నగర్ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు ఉంటాయని ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

# శివాలయంనగర్ ఆర్యన్ వైన్స్‌లో దొంగతనం

**లక్ష రూపాయల నగదు 15 మద్యం బాటీలు చోరీ.**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 19 (నినాదం) :** సూరారం పి.యస్ పరిధి శివాలయం నగర్ ఆర్యన్ వైన్స్ లో దొంగతనం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్యన్ వైన్స్ గోడకు కన్నం వేసి లోపల కి దూరి, లక్ష రూపాయల నగదు, 15 మద్యం బాటిల్లు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.సి.సి కెమెరాలో నమోదైన దొంగతనం ద ృశ్యాలను ఆధారంగా చేసుకుని వైన్స్ యజమాని ఫిర్యాదు చేశారు. ఆర్యన్ వైన్స్ యజమానించిన ఫిర్యాదు మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకొని చోరీపై దర్యాప్తు చేస్తున్నట్లు సి.సి ఫుటేజ్ ల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు సూరారం పోలీసులు వివరించారు.



# విశ్వాసము పరోపకారం అహింసా శాంతి సహనాలే క్రీస్తు సందేశాలు

**డి ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు**



**జవహర్ నగర్, డిసెంబర్ 19 (నినాదం):** విశ్వాసము, పరోపకారము, అహింస, శాంతి సందేశాలే యేసు మనకు ఇచ్చిన గొప్ప వరాలని డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఏసు జ్వాలా మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో పాస్టర్ జాన్, పాస్టర్ బార్నా బాస్ అధ్యక్షతన జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధిలోని గబ్బిలాల పేటలో మినీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్ ఎస్ అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ యేసు జీవితం మానవాళికి శుభ సందేశాన్ని పరోపకారాన్ని పరమత సహనాన్ని, శాంతి కరుణను బోధిస్తుందని, క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఎంతో ఉపయో గకరమని, తెలిపారు. కరుణ, శాంతిని మించిన గొప్ప వాక్యాలు ప్రపంచంలో ఏవి లేవని సమాజంలో ఏ పనైనా ప్రేమతో శాంతి సహనంతో సాధించవచ్చునని అన్నారు. జవహర్ నగర్ ప్రజలు క్రీస్తు సందేశాలు , సత్యవాక్యాలను, సామాజిక నడవడిని అనుసరించి ముందుకెళ్లాలని సూచించారు. అనంతరము క్రిస్టమస్ కేక్ కట్ చేసి మినీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రీస్తు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ అధ్యక్షులు అందే నరేందర్, ఎన్ఎఫ్ వి కాలనీ అధ్యక్షుడు నాగేష్ రజక, వెంకన్న, కుమార్, మౌలాలి, కృష్ణ, ఏసేపు, రాజు, ప్రేమ్, శ్రీను దేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# కండువా కప్పుకుంటే 36 లేకపోతే సున్నా..!



**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 19 నినాదం:** జగిత్యాల నియోజకవర్గంలో ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతు గెలిచిన 20 మంది మరో పదహారు మంది తటస్థ సర్పంచులు ఏ పార్టీలో ఉన్నారు..? ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విధంగానే సర్పంచులు కూడా బిఆర్ఎస్ లో ఉండి ఎమ్మెల్యేతో కలిసి పని చేస్తున్నారా..? ఇదే నిజమైతే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతు తో గెలిచిన సర్పంచ్ల సంఖ్య సున్నానే అవుతుంది. మొత్తం 36 మంది సర్పంచులు కాంగ్రెస్ కండువా కప్పుకుంటానే ఎమ్మెల్యే మెజారిటీ 36 అవుతుంది లేదంటే సున్నా అవుతుంది. న్యాయపరమైన చెక్కులను అధిగమించేందుకు కాంగ్రెస్తో కలిసి పనిచేస్తున్న ఇంకా టిఆర్ఎస్ లోనే ఉన్నామంటూ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. కానీ సర్పంచ్ల అంశం అట్లా కాదు. 20 సంవత్సరాలుగా బి ఆర్ఎస్ తో పనిచేస్తున్న నాయకులు గ్రామాల్లో ఇప్పుడు సర్పంచులుగా గెలుపొందారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ ఫిరాయించడంతో సర్పంచ్లు సంజయ్ కుమార్ తో కలిసి ఉన్న కాంగ్రెస్లో చేరడానికి సుముఖంగా లేరని తెలుస్తుంది. ఈనెల 22న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని సర్పంచ్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముందే ఎమ్మెల్యే మద్దతుతో గెలిచిన సర్పంచులు కాంగ్రెస్ కండువా తప్పుకుంటే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సర్పంచ్ల సంఖ్య ఇరవై తోపాటు మరో పదహారు మంది తటస్థంగా ఉన్న సర్పంచులు కూడా కాంగ్రెస్లో చేరితే 36 అవుతుంది. కానీ మెజారిటీ సంఖ్య సర్పంచులు కాంగ్రెస్లో చేరడానికి సుముఖంగా లేనట్లు తెలుస్తుంది. సంజయ్ కుమార్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు కలిసి పనిచేసే అభివృద్ధి నిధులు తెచ్చుకొని ఆ తర్వాత టిఆర్ఎస్ లో కొనసాగాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది ఇదే జరిగితే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు నియోజకవర్గంలో సర్పంచ్ల సంఖ్య సున్నా అవుతుంది. అప్పుడు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడా కాంగ్రెస్ కార్యకర్తలు సహకరించక ఇన్నాళ్లు కలిసి పనిచేస్తున్న టిఆరస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరకపోతే పొలిటికల్ చౌరస్తాలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంటుందని రాజకీయ వర్గాలు చెబుతున్న మాట.

# కోరపల్లి సర్పంచ్ ఎన్నికల్లో అవకతవకలు

**-కలెక్టర్‌కు స్వతంత్ర అభ్యర్థి ఫిర్యాదు**



**జమ్మికుంట, డిసెంబర్ 19 (నినాదం):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని స్వతంత్ర అభ్యర్థి పల్లె రవికుమార్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కోరపల్లి గ్రామం నుంచి తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని, తన ఎన్నికల గుర్తు ఫుట్‌బాల్ అని రవికుమార్ గౌడ్ తెలిపారు. అయితే ఎన్నికల నిర్వహణలో నిబంధనలను బేఖాతరు చేస్తూ వ్యవహరించారని ఆరోపించారు. కోరపల్లి గ్రామానికి ప్రిసైడింగ్ అధికారిగా నియమితుడైన అలుగువెల్లి జగన్ సారోత్తం రెడ్డి (పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు) ఎన్నికల నిబంధనలను పాటించలేదని, ఎంఈఓ సహకారంతో కొందరు అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గెలిచిన అభ్యర్థి ఇంటి పక్కనే తన నివాసం ఉండటంతో, వ్యక్తిగత పరిచయాల ఆధారంగా పక్షపాతంగా వ్యవహరించినట్లు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. గ్రామంలోని పోలింగ్ బూత్ నంబం 2, 5వ వార్డు పరిధిలో తప్పుడు ఓటింగ్ జరిగిందని, కౌంటింగ్ సమయంలో కూడా ఒక నిర్దిష్ట గుర్తు ఉన్న అభ్యర్థికి అనుకూలంగా సహకరించిన ట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఫుటేజ్ ఉన్నప్పటికీ, వాటిని పరిశీలించేందుకు అధికారులు నిరాకరించారని తెలిపారు. తనకు వచ్చిన ఓట్ల వివరాలను చూపించడానికి కూడా అధికారులు అంగీకరించలేదని, దీంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయని రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# అల్ఫోర్స్ స్కూల్ ఇమ్మెన్స్ వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 19 (నినాదం):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని చదువులో విజయం సాధించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిం చడమే కాకుండా అత్యుత్తమ జీవితాన్ని కొనసాగించ గలుగుతామని పమేలా సత్పతి, ఐఏఎస్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆకాశమే హద్దుగా ఇమ్మెన్స్ పేరుతో నిర్వహించినటువంటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించి విద్యార్థులం దరికీ శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో విద్యార్థులు చక్కటి ప్రణాళికలను రూపొందించి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, చదువులో రాణించి ఉత్తమ స్థానాలలో స్థిరపడాలని తల్లిదండ్రుల ఆశాయలకు అనుగుణంగా కృషి చేయాలని సూచించారు. చిన్నతనం నుండి చదువు పట్ల మక్కువ పెంచుకొని సమాజంలో ఏదో ఒక అద్భుతమైన స్థానంలో స్థిరపడాలని కోరికను దృఢపరుచుకొని నేడు మన కరీంనగర్ జిల్లాకు కలెక్టర్ గా వ్యవహరిస్తున్నాని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క కార్యకలాపాలను పరిశీలించాలని మరియు తగిన సందర్భాలలో సలహాలు ఇవ్వాలని చెప్పారు. భారత దేశంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు పలు నైతిక విలువలను పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడం గొప్ప విషయమని తెలుపుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికై నరేందర్ రెడ్డి, చేస్తున్నటువంటి కృషి చాలా స్ఫూర్తిదాయకమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అల్ఫోర్స్ విద్యా సంస్థలు ముందంజలో నిలుస్తున్నాయని కొనియాడారు.. విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సాధన చేయడమే కాకుండా వాటిలో పట్టు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు తల్లిదండ్రులు ఏర్పరిచిన లక్ష్యాలను సాధించాలని కోరారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికల రూపొందించుకొని లక్ష్యం వైపు పయనించాలని వారు చెప్పారు ఇటీవల కాలంలో మన దేశంలోనే పలు ప్రాంతాల్లో సందర్శించిన ఫుట్బాల్ దిగజం మెస్సిలాంటి క్రేజీను సంపాదించుకోవాలని ఉదాహరణ చెప్పారు. జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మీకు గొప్ప స్ఫూర్తి మార్గదర్శకమని ప్రశంసించారు. కాలంలో విద్యార్థులకు నైతిక విలువల చాలా అవసరమని వాటి ద్వారానే విద్యార్థులకు ఖ్యాతి వస్తుందని చెప్పారు. విద్యాసంస్థల ఆరంభం నాటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విజయం సాధించే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు.

# పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్‌కు మొదటి స్థానం

**కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, డిసెంబర్ 19(నినాదం):** కరీంనగర్ జిల్లాలో ఇటీవల మూడు దశల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో, అత్యం త సమర్థవం తంగా విజయవంతంగా పూర్తిచేసినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఐఏఎస్ కి టీఎన్జీవోల సంఘం, టీజీవోల సంఘంల తరఫున పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి కరీంనగర్ జిల్లాను ముందువ రుసలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగం చూపిన సమన్వయం ప్రశంసనీయమని టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీవోల జిల్లా అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు గానీ, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దిగ్విజయంగా ఎన్నికలను నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఐఏఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, అరవింద్ రెడ్డి, గడ్డం సుధాకర్, ముప్పిడి కిరణ్ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి రాగి శ్రీనివాస్, సర్దార్ అరవింద్ సింగ్, అభినవ రెడ్డి, మహేందర్ రెడ్డితో పాటు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు కోటా రామస్వామి, శంకర్ శ్రీనివాస్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్‌కు

# ఘన సన్మానం



**కరీంనగర్, డిసెంబర్ 19(నినాదం)** జిల్లెల గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన దుబ్బాక రజిత రమేష్‌లను శుక్రవారం రోజున తెలంగాణ ఉద్యమకారులు జంగలపెల్లి కుమార్, కెమసారం తిరుపతి, బిజిగిరి నవీన్ కుమార్, ఘనసన్మానం చేయడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దుబ్బాక రమేష్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తోపాటు బీసీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని జిల్లెల గ్రామానికి చేసిన సేవలను గుర్తించి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు సేవ చేసి మారేని ఉన్నత పదవులు రావాల్సిందిగా కోరారు.

## తండ్రి మందలింపుతో

# విద్యార్థి ఆత్మహత్య

**- నెల రోజులుగా చికిత్స పొందుతూ మృతి**



**జమ్మికుంట, డిసెంబర్ 19 (నినాదం):** వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఎలో తు ంగా జు రామచంద్ర(14) అనే విద్యార్థి చదువు ఇష్టం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మొదటి తండ్రి భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం పోతరాజు వీణవంక మండల కేంద్రంలోని కేరళ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. చదువుకోవడం ఇష్టం లేక గత నెల 19న పురుగుల మందు తాగగా వాంతులు రావడంతో సమాచారం తెలుసుకొని జమ్మికుంట పట్టణంలో చికిత్స చేయించి కరీంనగర్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స కోసం వైద్యం చేయించారు. ఇక్కడి నుండి హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స చేయించిన అనంతరం తిరిగి మళ్లీ అస్వస్థతకు గురికాగా కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుండగా శుక్రవారం మృతి చెందాడు. మృతుడు స్కూలుకు పోవడం ఇష్టం లేకనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి భాస్కర్ ఫిర్యాదు చేయడంతో ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

**విద్యార్థి మృతి బాధాకరం**

కేరళ స్కూల్ విద్యార్థి మృతి చెందడం బాధాకరమని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని క్షణిక ఆవేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకొని కడుపుకోత కలిగించవద్దని టిఆర్ఎస్ నాయకులు అప్పని హరీష్ వర్మ తెలిపారు. రాము పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు హరీష్ పేర్కొన్నారు.

## నిరుపేదల గూడు ఇందిరమ్మ ఇల్లు

## సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 19 ( నినాదం):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ముప్పట్ల సుమలత కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని సుమలత కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేద లకు గూడు కల్పించే మహత్తర కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు. అర్హులైన ప్రతీ నిరుపేదకు ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి సంబంధిత బిల్లులు పొందాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో అర్హులైన వారు ఉన్నట్లయితే వెంటనే అధికారులను సంప్రదించి నిర్మాణ పనులు ప్రారంభిం చాలని సూచించారు. నిర్మాణం ఆలస్యమైతే, ఇతర అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే పరిస్థితి వస్తుందన్నారు.

# కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**-బిజెపి సర్పంచ్ లకు ఘన సన్మానం**



**జమ్మికుంట, డిసెంబర్ 21 (నినాదం):** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో బిజెపి బలపరిచిన సర్పంచ్ లను సన్మానించిన జిల్లా అధ్యక్షులు గంగాడి కృషా?రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, హుజురాబాద్ నియోజకవర్గంలో గెలిచిన సర్పంచులను శుక్రవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృషా?రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు లు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలంతా బలంగా విశ్వసించడంతోనే మొదటి, రెండో, మూడో విడత ఎన్నికల ఫలితాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారన్నారు. మోడీ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇన్నేళ్లుగా గ్రామాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోనే గ్రామాల ముఖచిత్రం మారిందని తెలిపారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయన్నారు. నాటి కెసిఆర్ సర్కార్ సర్పంచుల జీవితాలతో చెలగాటమాడిందని, ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితి బిఆర్ఎస్ పాలనలో నే వచ్చిందన్నారు. సర్పంచులను ఆదుకుంటామని, గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఊదరగొట్టి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా గ్రామాల కోసం చేసిందేమీలేదన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పంచాయతీలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కి దక్కుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి ,పంచాయతీ వ్యవస్థను చక్కదిద్దే ఆలోచన కాంగ్రెస్ కి లేదన్నారు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగా బిజెపి సర్పంచ్ లు గెలుపొందిన గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సర్పంచులు రాగం శ్రీనివాస్, వలిగే కళ్యాణి, ఉప్పు మహేష్, దాట్ల వీరస్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ముషం సంగీత , మంతెన సుమలత, ఉప సర్పంచ్లు దొంతర వీణ రమేష్ యాదవ్, లింగమూర్తి, చెట్ల అనిత, పూరీల కుమార్ మరియు బిజెపి వార్డు మెంబర్లు బిజెపి నాయకులు పుప్పాల రఘు, చిన్న మాధవి నరసింహారాజు, ఆకుల రాజేందర్, వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, గుజ్జ శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, బచ్చు శివన్న, కైలాస కోటి గణేష్, సిరియాల విజయ్, గాండ్ల శ్రీనివాస్, పుల్లూరు ఈశ్వర్, కొల్లూరి రాకేష్, కనబోయిన సమ్మయ్య, ఐలయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పూర్తి కానీ రోడ్లతో తరచూ ప్రమాదాలు



**కరీంనగర్,డిసెంబరు 19 (నినాదం) :** నగరంలోని పలు ప్రాంతాల్లో రెండేళ్ల నుంచి అసంపూర్తిగా వదిలిపెట్టిన రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. మరోవైపు తరచూ మంచినీటి పైపులైన్ల లీకేజీలు, విలీన గ్రామాల్లో పైపు లైన్ల కోసం తవ్వి వాటిని పూర్తిగా మరమ్మతు చేయకుండా వదిలివేయడంతో రోడ్లు, ప్రధాన రహదారుల్లో ఏర్పడ్డ గుంతలనుపూడ్చే వారే లేకుండా పోవడంతో నగరం లో ప్రతిరోజూ అనేక ప్రమాదాలు జరు గుతూనే ఉన్నాయి. రోడ్ల మరమ్మ తులు, అసంపూర్తి రోడ్లను మరమ్మత్తులు చేయా లని, కొత్తగా రోడ్లను వేయాలని పలుకాలనీల ప్రజలు, ఆయా డివిజన్ల నాయకులు, మాజీ కార్పొరేటర్లు పలు మార్లు విజ్ఞప్తి చేసిన పట్టించు కునే వారే లేరు

నగరంలో అధ్వానంగా ఉన్న రోడ్డు...

కమిషనర్, అధికారులకు విజ్ఞప్తి చేసినా, మంత్రులు, ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేరని ప్రజలు వాపోతున్నారు. కొన్నిచోట్ల పనులు మధ్య లోనే నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంత మందిమాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేయాలనుకునే ఔత్సాహిక నాయకు లు ఓవైపు అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడం, మరోవైపు నిరసన, ఆందోళన కార్యక్రమా లను చేపడుతున్నారు. మరికొన్ని డివిజన్ల లో మాజీ కార్పొరేటర్లు, నాయకులే వారి స్వంత డబ్బులతో తాత్కాలిక మరమ్మతు లు చేయిస్తున్నారు. తాజాగా గురువారం కొత్త 10వ డివిజన్, పాత 11వ డివి జన్ పరిధిలోని కట్టరాంపూర్ ప్రాంతంలో అసంపూర్తిగా వదిలిపెట్టిన రోడ్డుపై మాజీ కార్పొరేటర్ కోడూరి రవీందర్ గౌడ్ తన స్వంత డబ్బులతో మొరం పోసి తాత్కాలిక మరమ్మతు చేయించారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకొని మరమ్మతు చేయాలని, నగరపాలక సంస్థ కమీషనర్ నకు విజ్ఞప్తి చేసినే చలనం లేదు అసంపూర్తి రోడ్లను పూర్తి చేయా లని ఆయన నాయకులను, అధికారును కోరారు.

## జమ్మికుంటలో చోరీ



**జమ్మికుంట, డిసెంబర్ 19 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కారు కోడి దేవేందర్ భార్యా పిల్లలతో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికలు ఉండడంతో ఈ నెల 11న సొంత గ్రామమైన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేటకు వెళ్లారు. తిరిగి శుక్రవారం రోజు ఇంటికి రాగా ఇంటిలోని వస్తువులని చిందరవందరగా ఉండడంతో పాటు తులం బంగారం, పది తులాల పట్టీలు 30 వేలు అపహరించుకొని పోయారు. తన ఇంటి ముందు ఉన్న మాట్ల రవీందర్ ఇంటిలో సైతం 12 గ్రాముల పుస్తెలతాడు తోపాటు తొమ్మిది వేల రూపాయల నగదును గుర్తుతెలియని దొంగలు దొంగలించారని ఫిర్యాదు చేయడం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## గెలిచినా, ఓడినా

# ప్రజలకు అందుబాటులో ఉండాలి

**తిమ్మాపూర్ బీజేపీ మండల ఎన్నికల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి**



**కరీంనగర్, డిసెంబర్ 19(నినాదం):** స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలిచిన వారైనా, ఓడిపోయిన వారైనా ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానిక సంస్థల బీజేపీ మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అధ్యక్షతన శుక్రవారం కొత్తపల్లి లో సమీక్ష నిర్వహించారు. రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా పిస్క సౌజన్య కిషోర్, ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ఉప్పులేటి ప్రవీణ్, గుంటుక లత, వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, గొల్లపల్లి వార్డు సభ్యులు మారం శివాణి, పోరండ్ల వార్డు సభ్యులు నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, మల్లాపూర్ వార్డు సభ్యులు తాళ్లపల్లి నందకిశోర్, గొల్లన అనిల్, బాలయ్యపల్లి వార్డు సభ్యులు జాడి రాజు లకు మండల పార్టీ పక్షాన శాలువాలతో సన్మానం చేసారు. ఓటమిపాలైన వారి కష్ట సుఖాలు తెలుసుకొని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కలిపించినట్లు మండల అధ్యక్షులు తెలిపారు. ప్రతీ గ్రామం లోని బూత్ ల వారిగా పార్టీ ని పటిష్టం చేసుకొని ఓటు ను పొందాలని అన్నారు. ప్రతీ గ్రామంలో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రం లోని ప్రధాని నరేంద్ర మోదీ ఇస్తున్నవేనని వాటిని అత్యధికంగా తీసుకురావడానికి స్థానిక ఎంపీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా నాయకులు వేల్పుల రవీందర్, కొయ్యడ శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓ దయ్య, రామిడి మహేందర్ రెడ్డి, తక్కిటి దేవేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గరిగంటికి జననీరాజనం

**-మంగళ హారతులతో ఘనస్వాగతం**

**-విలాసాగర్‌లో విజయోత్సవ ర్యాలీ**





**జమ్మికుంట, డిసెంబర్ 21 (నినాదం)** గ్రామస్తులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండి నేనున్నానంటూ చేయూతనందించిన గరిగంటి శ్రీధర్ సర్పంచ్ బరిలో విజయం సాధించడంతో గ్రామస్తులు నీరాజనాలు పట్టారు. జమ్మికుంట మండలం లోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన గరిగంటి శ్రీధర్ కు శుక్రవారం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత గ్రామంలో శుక్రవారం భారీగా తరలి వచ్చిన ప్రజల మధ్య విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యా లయం నుండి భారీగా ర్యాలీ చేయగా శ్రీధర్ కు గ్రామస్తుల మంగళ హారతులతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, తనపై అభిమానంతో ఆశీర్వ దించి గెలిపించిన గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి ఇంటికి బిడ్డల సేవలు అందిస్తానని ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. గ్రామస్తులు తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు కుంటానని ఈ విజయోత్సవ ర్యాలీ ద్వా రా తమ అభిమా నాన్ని చాటుకున్న నా సహచర మిత్రులు స్నేహితులు మా ఆడబిడ్డలు అన్నదమ్ములకు గ్రామ పెద్దలకు పేరుపేరునా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. నా గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతపూర్వకంగా ఉంటానని గ్రామ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామస్తులు అందరూ కూడా నా ఆత్మీయ బంధువులే అని పేర్కొన్నారు. ఏ రంగంలోనైనా గెలుపు ఓటములు సహజమని గెలిచిన వారు ఓడిన వారు అందరూ నా ఆత్మీయులేనని తప్పకుం డా అందర్నీ కలుపు కొని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.

**గోవర్ధనగిరి 1 వార్డ్ మెంబర్ గా దామెర చంటి గెలుపు**



**హుస్నాబాద్ డిసెంబర్ 19 నినాదం :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం లో మూడో విడత ఎన్నికల్లో గోవర్ధనగిరి 1 వార్డ్ మెంబర్ గా విజయం సాధించిన దామెర చంటి. అతి చిన్న వయసులో ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో రాజకీయాలకు యువత ముందుకు వచ్చి గోవర్ధనగిరి 1 వార్డ్ మెంబర్గా విజయం సాధించాడు. ఈ విజయం పట్ల గోవర్ధనగిరి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గోవర్ధనగిరి 1 వార్డ్ ప్రజలందరికీ నన్ను అతి చిన్న వయసులో విజయం సాధించేలా నా వెంట ఉన్న అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మానం



**జమ్మికుంట, డిసెంబర్ 19 (నినాదం) :** జమ్మికుంట మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా వారిని శుక్రవారం ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, హుజురాబాద్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవడం శుభసూచకమని వారి గెలుపుకు సహకరించిన ప్రజలకు కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రణవ్ బాబు సారథ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రమేష్ పేర్కొన్నారు. మండలంలోని తనుగుల మడిపల్లి నాగారం గ్రామాలలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులను వారు ఘనంగా సన్మానించారు.

# వెన్నుపోటు రాజకీయాల వల్లే పార్టీకి నష్టం

## చిన్నారెడ్డిపై ఏఐసీసీ పీసీసీకి ఫిర్యాదు చేస్తా

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల వల్ల కాంగ్రెస్ జండా మోసిన కార్యకర్తలకు నష్టం వాటిల్లిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పై ఏఐసీసీ, పీసీసీ, క్రమశిక్షణ సంఘానికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నంది హిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలోని 140 గ్రామపంచాయతీ స్థానాలకు ఇటీవల జరిగిన గ్రామసర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజలు తమ సంతృప్తిని ఓటురూపకంగా



తెలిపారన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ మద్దతు తెలిపిన ఓటర్లకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో 51 శాతం బీసీలను బరిలో దింపామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో 35.09 శాతం పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15-20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కారణంగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం జరిగిందని పరోక్షంగా చిన్నారెడ్డి పై మండిపడ్డారు. ఈ విషయమై ఏఐసీసీ, క్రమశిక్షణ కమిటీ, హైకామాండ్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే గా నాపై, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పై కోపం ఉంటే ప్రత్యక్షంగా చూసుకోవాలని, కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా, జండా మోసిన కార్యకర్తలను టార్గెట్ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల మని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేసేవాళ్ళ తీరును కాంగ్రెస్ పార్టీ మేధావులు, ప్రజలు గమనిస్తున్నారని, సీనియర్ నాయకులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లబెల్లి జిపిఓల సంఘానికి కొత్త కార్యవర్గం

### సంఘం అధ్యక్షునిగా సదానందం ఏకగ్రీవం



**నల్లబెల్లి, డిసెంబర్ 19(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల గ్రామ పాలన అధికారుల సంఘం (జీపీఓ) అధ్యక్షుడిగా సదానందం, గౌరవ అధ్యక్షుడిగా రాగం సుదర్శన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో జీపీఓల అత్యవసర సమావేశం నిర్వహించి ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఈ విధంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బి. నాగరాజు, కార్యదర్శిగా కె. క్రాంతి, ఉపాధ్యక్షులుగా దాసరి సారంగం, బి. ఐలేష్, కోశాధికారిగా కె.రవికుమార్లను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా ఎం. గోవర్ధన్, ఎస్. రాకేష్, ఎస్. సందీప్, జి. రాజేష్, కె. శ్యామ్, సిహెచ్. ఆరోగ్యం, ఎన్. ఉపేందర్, టి. చిరంజీవి, టి. పైడయ్యలు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు తహసిల్దార్ ముప్పు కృష?ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ శాలువాలు, పుష్పగుచ్ఛాలేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీపీఓలతో పాటు మండల గిర్దావర్ మాడ సంపత్, అదనపు గిర్దావర్ చామంతి, సీనియర్ సహాయకుడు సలీం పాషాతో పాటు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని

# సద్వినియోగం చేసుకోండి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచన



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 19 (నినాదం):** జాతీయ కుటుంబ ప్రయోజనం పథకంనకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ తెలిపారు. కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు మరణిస్తే వారి కుటుంబానికి ఈ పథకం కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందుతుందని ఆయన వెల్లడించారు. ఆయా మండలాల తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇటీవల వనపర్తి జిల్లాలో 689 మంది దరఖాస్తు చేసుకోగా వారందరి దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. వాటిలో 574 మందికి ప్రభుత్వం నుంచి ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగిందని, మిగతావి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కాబట్టి వనపర్తి జిల్లాలో జాతీయ కుటుంబ ప్రయోజనం పథకంనకు అర్హులైన వారు(దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు) ఉంటే దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. తద్వారా ఆయా కుటుంబాలకు ఆపత్కాలంలో రూ.20వేలు లబ్ది జరుగుతుందని తెలిపారు.

# ముందస్తు అప్రమత్తతతో ప్రాణ ఆస్తి నష్టాలను నివారించవచ్చు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 19 (నినాదం):** ముందస్తు అప్రమత్తత, సంసిద్ధత ద్వారానే విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం ప్రకృతి విపత్తులు (వరదలు, పారిశ్రామిక ప్రమాదాల) నుంచి చేపట్టే రక్షణ చర్యలు, మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణపై సిఎస్ రామకృష్ణారావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) అధికారులు మేజర్ జనరల్ సుధీర్ బల్, సయ్యద్ అదా హుస్సేన్ తో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ, సంసిద్ధతపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కానారేన్స్ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఖీమ్య నాయక్ తో కలిసి హాజరయ్యారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. లైన్ డిపార్ట్మెంట్ ల అధికారులు అందరూ సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు



అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వీడియో కానారేన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. విపత్తుల కారణంగా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు. విస్తృతంగా ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో అన్ని లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధికి మాజీ మంత్రి రెడ్యానాయక్ కృషి

### స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా



**డోర్నకల్/మరిపెడ, డిసెంబర్ 19(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ అధిక స్థానాలను గెలుచుకుంది. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి రెడ్యానాయక్ చేసిన అభివృద్ధి పనులే స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ గెలుపునిచ్చాయి. బాల్య తండా గ్రామపంచాయతీలో జరుపుల కాలు నాయక్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందారు. ఉగ్గంపల్లి మాజీ మంత్రి రెడ్యానాయక్ స్వగృహంలో సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి అభివృద్ధి చేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ బానోత్ హరి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాప నాయక్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లోరిగూడెం గ్రామ ఉపసర్పంచిగా

## గడగోటి రమణమ్మ రాంబాబు ఏకగ్రీవం



**మునుగోడు, డిసెంబర్ 19 (నినాదం):** మునుగోడు మండలం గుండ్లోరి గూడెం మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు జరగగా, రెండో వార్డు సభ్యురాలు అయినా గడగోటి రమణమ్మ రాంబాబు ఘనవిజయం సాధించారు. శుక్రవారం నాడు గ్రామ ఉపసర్పంచిగా ఎన్నికైన సందర్భంగా గడగోటి రమణమ్మ రాంబాబులకు హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ ప్రజలలు ఈ సందర్భంగా, ఉప సర్పంచ్ తీర్మాన పత్రాన్ని ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎండిఓ చేతుల మీదుగా ఉపసర్పంచ్ రమణమ్మకు అందజేశారు.

# రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

**నల్లబెల్లి, డిసెంబర్ 19(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం మార్గశిర మాసం అమావాస్య పర్వదినాన్నిపురస్కరించుకొని దాతల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వేకువజాము నుంచి దేవాలయంలో దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భువనగిరి పట్టణ వాస్తవ్యులు మర్రి పాండు-స్వప్న దంపతుల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు దేవాలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పెందోట మురళీ మోహనా చారి, దేవాలయ కమిటీ సభ్యులు పురం బద్రీనాథ్, మార్త మార్కండేయ, పడాల మురళి, ముత్యాల కుమారస్వామి, మురికి మనోహర్ రావు, ఉప్పుల రాజేష్, మార్త



రాజేంద్రప్రసాద్, పురం సతీష్, మురికి అనుదీప్తో పాటు స్థానిక భక్తులు పురం మౌనిక, నాగేల్లి లక్ష్మి, దేవిక, వైనాల సుస్మిత, వెలగందుల ధనలక్ష్మి, ఉప్పుల కావ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ధర్మకర్త రవీందర్ గుప్తా మాట్లాడుతూ, ప్రతి అమావాస్య రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మా ఆఫీసుల ముందుకొస్తే తాట తీస్తాం

### కాంగ్రెస్ పార్టీ నాయకులకు

### బిజెపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య హెచ్చరిక



**మునుగోడు డిసెంబర్ 19 (నినాదం) :** మా ఆఫీసుల ముందు నిరసనలు చేసే సాంస్కృతి మంచిది కాదు పద్ధతి మార్చుకోకపోతే ఊరుకునేది లేదు తాట తీస్తామని, కాంగ్రెస్ పార్టీ నేతలకు మునుగోడు బిజెపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య హెచ్చరించారు. వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలను నీ కల్లబొల్లి మాటలతో మోసం చేస్తూ, ఎన్నికల ముందు 420హామీలు 6 గ్యారంటీ లని అమలుచేయలేని మీరు లక్షలాది మంది హిందువుల కు బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి న ఇందిరాగాంధీ వేలాది మంది సాధువులను చంపించిన ఇందిరగాంది,కోర్టు తీర్పు లో దోషిగా నిరూపించబడి తన ప్రధాని పదవి కోసమే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి దేశ వ్యాప్తంగా భయంకరమైన ఎమర్జెన్సీ విధించి లక్షలాదిమంది ప్రజలను జైల్లో పెట్టినా ఇందిరాగాంధీ పేరు తో సంక్షేమ పథకాలను ప్రకటించి తెలంగాణా ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ న్నారు. తస్మాత్ జాగ్రత్త మీబెదిరింపులకు దేశం కోసం ఏర్పాటైన. బిజెపి ఏనాడు భయపడే ప్రసక్తే లేదు. హిందువుల ను నంతం చేద్దామని చూస్తూన్న కాంగ్రెస్ పార్టీ నంతం చేయడమే బిజెపి పంతం అన్నారు.

# ములుగుపల్లి హైస్కూల్‌కు పుస్తకాల బహుకరణ

**మహాముత్తారం, డిసెంబర్ 19(నినాదం):** నేషనల్ అగ్రో ఫౌండేషన్ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమంలో భాగంగా హెచ్‌డీఎఫ్‌సి బ్యాంకు సహకారంతో మహముత్తారం ప్రాజెక్టు పరిధిలోని ములుగు పల్లె ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి అన్ని రకాల విజ్ఞాన సామాజిక ఆరోగ్య సంబంధ విలువైన పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇంజనీర్ కె శ్రీకాంత్ మాట్లాడుతూ నేషనల్ అగ్రో ఫౌండేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివిధ పాఠశాలల్లో కావాల్సిన వనరులు సమకూర్చుకోవడంతో పాటు విద్యార్థుల అవసరాలను తీర్చడంలో నేషనల్ అగ్రోస్ ఫౌండేషన్ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. తమ సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ రంగస్వామి మేనేజర్ రూబన్ సహకారంతో వివిద పాఠశాలలను దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయ పుస్తకాలను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సకరం నాయక్ పాఠశాల గ్రంధాలయ ఇంచార్జ్ పెనుకుల యాదగిరికి అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సకరం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయ పుస్తకాలు చదివి విజ్ఞానవంతులు కావాలని. గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం అన్నారు. నేషనల్ అగ్రో ఫౌండేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అనిల్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి, సుంకు చంద్రకళ, జి సుధాకర్ రెడ్డి, పిఈటి పి వెంకటేష్, పాల్గొన్నారు.



# టీడీపీ ఓటు బ్యాంకుతోనే సర్పంచుల ఎంపిక సాధ్యమైంది

### టీడీపీ ఉపాధ్యక్షులు గోసుకొండ వెంకటేష్

**మునుగోడు, డిసెంబర్ 19 (నినాదం):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీ సర్పంచుల ఎంపిక తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు తోనే సాధ్యమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేష్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రాతినిధ్యం వహించినప్పటికీ స్పష్టమైన ఓటు బ్యాంకు కలిగిన తెలుగుదేశం పార్టీ గ్రామాల వారిగా అభివృద్ధికి పాటుపడే అభ్యర్థులకు మద్దతు ఇవ్వడంతో 105, మంది సర్పంచులు అఖండ విజయం సాధ్యమైందని గోస్కొండ వెంకటేష్ అన్నారు. జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ పార్టీ ప్రజా సంక్షేమానికి పాటుపడి పనిచేసే అభ్యర్థులకు మద్దతుగా నిలిచి గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం



చేశారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో, అనుకూల గ్రామాల్లో టిడిపి అభ్యర్థులు రంగంలో ఉంటారని ఆయన తెలిపారు. 95 నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ మరియు ఆల్ పార్టీస్ తెలుగుదేశం పార్టీ మద్దతు తీసుకొని గెలిచిన వారేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ లేదు అన్నవారే ఈరోజు అదే తెలుగుదేశం పార్టీ మద్దతు తీసుకొని గెలిచిన వారేనని,ఇప్పటికైనా స్పష్టంగా అన్ని పార్టీలకు అర్థమైందని, ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్థిరంగా ఉన్నారని వాళ్లు ఎక్కడికి పోలేదని పట్టించుకునే నాయకుడు లేకపోయినా ప్రతిష్టంగా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఒక సర్పంచ్, ఉప సర్పంచ్, పది వార్డు మెంబర్లు గెలుపొందడం జరిగింది. రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బరిలో నిలబడి అత్యధిక సీట్లను కైవసం చేసుకోవడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అయ్యప్ప సన్నిధిలో మహా మృత్యుంజయ హోమం

**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల అనంతగిరి అయ్యప్ప సన్నిదిన అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా మహా మృత్యుంజయ హోమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సమస్త ప్రజల అప మృత్యు భయ దోశాలు తొలగి, ఆరోగ్యముగా జీవించాలని హోమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, గాదం శ్రీను, జూలూరి శివ, రాంప్రసాద్ పురోహితులు తీర్థం వెంకటేశ్వరా శర్మ తదితరులు పాల్గొన్నారు.



## చలికోట్లు పంపిణీ



**నూతనకల్,డిసెంబర్ 19 (నినాదం):** మండల కేంద్రంలో నూతనకల్ గ్రామపంచాయతీ 16 మంది పారిశుధ్య కార్మికులకు శుక్రవారం ఎర్రపాహడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డి రూ.10 వేల విలువైన చలి కోట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు గ్రామ ప్రజల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుధ్య కార్మికులకు చలి నుండి రక్షణ కల్పించుట కొరకు ఈ స్వెటర్లను చిరు కానుకగా అందించినట్లు తెలిపారు. తదనంతరం కార్మికులు ఉపాధ్యాయుడు సవేందర్ రెడ్డిని సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటి,చంద్రయ్య, యుగంధర్ రెడ్డి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 28 నుండి పోలికేపహాడ్‌లో సంత

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం):** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికే పహాడ్ గ్రామంలో ఈనెల 28 ఆదివారం నుండి సంత ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం పాటిగడ్డ ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య ఆధ్వర్యంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నూతనంగా గ్రామంలో ప్రతి ఆదివారం సంతను ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. పోలికే పహాడ్ గ్రామంతో పాటు గ్రామ పరిధిలో ఉన్న తండాలు, పల్లెలు ఈ సంతకు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు ఎంతో దూరం వెళ్లి ఇబ్బందులు పడకుండా ప్రతి ఆదివారం సంత జరపాలని నిర్ణయించినట్లు సర్పంచ్ నక్క బంగారయ్య



తెలిపారు. అలాగే గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ప్రజలు దీనివల్ల ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన సర్పంచ్ కుక్కల సమస్యను తమ సొంత ఖర్చులతో గ్రామంలో లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుంటి శేఖర్, జనిగె చంద్రయ్య, మంకలి శాంతయ్య, వడ్డేమాన్ వెంకటస్వామి, ఏదుట్ల రవి, లవ కుమార్, మన్సూర్, మహేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### • డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి



**కోదాడ/నినాదం :** కోదాడ కోర్టు ఆవరణలో ఈ నెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపులా సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందన్నారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల క్రిమినల్, కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్టం ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చని వెల్లడించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

## రాజకీయాల్లో తమ సత్తాచాటిన కుమ్మరులు



**కోదాడ/రూరల్ (నినాదం):** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి కులానికి చెందిన అభ్యర్థులు ఘన విజయాలు సాధించి గ్రామ రాజకీయాల్లో తమ ప్రాభవాన్ని మరోసారి చాటారు. 5వ వార్డులో కోళ్ళూరి వెంకటేశ్వర్లు అత్యధిక మెజార్టీతో విజయం సాధించగా, 10వ వార్డులో ఏదులాపురం నాగమల్లేశ్వరి ఘన విజయం సాధించారు. ఇదే గ్రామంలో గతంలో కుమ్మరి కులానికి చెందిన కోళ్ళూరి రామారావు ఉపసర్పంచ్‌గా, శేషు వార్డు మెంబర్ గా గెలుపొందడం గమనార్హం. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రజల్లో ఆ కులానికి పెరుగుతున్న విశ్వాసానికి ఈ తాజా ఫలితాలు నిదర్శనంగా నిలిచాయి. విజయం అనంతరం గ్రామంలో సంబరాలు నెలకొనగా, గ్రామస్తులు, కుల సంఘ నాయకులు, శ్రేయోభిలాషులు గెలుపొందిన వార్డు సభ్యులను ఘనంగా అభినందించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామని గెలుపొందిన ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లూరి వెంకట్, పలువురు నాయకులు కార్యకర్తలు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు లాంఛనంగా కొత్త కోర్టుల ప్రారంభం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతనంగా మంజూరైన రెండు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను తెలంగాణ రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ శనివారం వర్చ్యువల్ గా ప్రారంభిస్తారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్ రమేష్ బాబు తెలిపారు. హై కోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అయిన జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్ , హై కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నామవారపు రాజేశ్వర్ రావు , జస్టిస్ బి. ఆర్. మధుసూదన్ రావు అతిధులుగా వర్చ్యువల్ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా మూడు జిల్లాలు అయిన జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ న్యాయశాఖ ఉద్యోగుల క్రీడలను కూడా ఈ సందర్భంగా వారు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

## మణుగూరు బొగ్గు బ్లాక్ వేలం ఆపాలి

### -సింగరేణి రక్షణే లక్ష్యం : టి.బి.జి.కే.ఎస్.అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి



**గోదావరిఖని, డిసెంబర్ 18 (నినాదం):** మణుగూరు బొగ్గు బ్లాక్ వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణిని నిర్వీర్యం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటున్నాయని ఆయన విమర్శించారు. గోదావరిఖని సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలు వేలంలో పాల్గొనాలని యాజమాన్యంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుండటం దారుణమని పేర్కొన్నారు. మణుగూరు బొగ్గు బ్లాక్కు సింగరేణితో పాటు జెన్కో, అదానీ, ఏఎంఆర్ తదితర సంస్థలు దరఖాస్తు చేశాయని తెలిపారు. వేలంలోకి వెళ్తే బ్లాక్ తప్పనిసరిగా సింగరేణికే వస్తుందన్న హామీ లేదన్నారు. అనుభవం లేని సంస్థలకు బొగ్గు తవ్వకాలు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అవసరమైన యంత్రాలు, సాంకేతిక నైపుణ్యం, మానవ వనరులు సింగరేణికే ఉన్నాయని, అలాంటి సంస్థను పక్కన పెట్టి వేలం విధానం అమలు చేయడం వెనుక కుట్రలు ఉన్నాయన్నారు. డీప్సైడ్ బ్లాక్ సింగరేణికి రాకపోతే మణుగూరులోని వేలాది కార్మికుల జీవనాధారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. బొగ్గు బ్లాకులను పూర్తిగా సింగరేణికే కేటాయించాలని, లేదంటే ఉద్యమాలు చేపడతామనీ హెచ్చరించారు. ఈ అంశంపై కేసీఆర్, కేటీఆర్లతో చర్చించిన అనంతరం కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కే.సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, జావేద్ పాషా, కోశాధికారి చెల్పూరి సతీష్తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ లో చేరిన ఉపసర్పంచ్

### -పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంథని మాజీ ఎమ్మెల్యే



**మంథని డిసెంబర్ 19 (నినాదం)** కమాన్ పూర్ మండలం పెరపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నికైన ఎరుకల పల్లవి శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెరపల్లి 6వార్డ్ మెంబర్ ఆకుల సరిత - రమేష్, ఎరుకల లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

### -మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్



**సుల్తానాబాద్, డిసెంబర్ 19(నినాదం):** మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వ హిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ తి ప్పరాజు రమేష్ సూచించారు. శుక్రవారం సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డుల్లో పారి శుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సం దర్భంగా వార్డుల లో చెత్తను గాని ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ సి బ్బందికి ఆదేశించారు. అలాగే ఇళ్లలోని చెత్తను రో డ్లపై ఇష్టానుసారంగా పడ వేయకుండా తడి పొడి చెత్తగా వేరుచేసివార్డులోకి వచ్చే స్వచ్ఛ ఆటో ట్రా లీలకి ఇవ్వాలని వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పా టు మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంట కలుస్తున్న ప్రజాస్వామ్యం

**డబ్బులతో నడుస్తున్న రాజకీయం...**

**లక్షల్లో ఖర్చుపెట్టి గెలిచిన సర్పంచ్లు**

**ప్రజల సేవ చేస్తారా...??**

**సామాన్యుడికి లేని రాజకీయ భవిష్యత్తు...??**

**స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం**




**సుల్తానాబాద్, డిసెంబర్ 19 (నినాదం):** రోజు రోజుకు మారుతున్న రాజకీయ పరిమాణా లను చూస్తుంటే భవిష్యత్తులో బలహీన వర్గాలు రాజకీయా లకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కోట్లు రూపాయలు ఉంటేనే రాజకీయ భ విష్యత్తు ఉంటుందని ఇటీవల జరిగిన స్థానిక సం స్థల ఎన్నికలే నిదర్శనం. స్థానిక సంస్థల ఎన్నికల లో పోటీ చేయడానికి డబ్బులు ఉంటేనే అర్హత ఉ న్నట్టు ప్రస్తుతం రాజకీయాలు కనిపిస్తున్నాయి. గ్రామానికి ఏదో ఒక సేవ చేయాలనే సంకల్పం లక్ష్యం ఉన్న డబ్బులు పెట్టే స్తోమత లేని సామాన్య మ ధ్య తరగతి వ్యక్తులు సర్పంచ్ లుగా, కనీసం వార్ మెంబర్లుగా కూడా పోటీ చేయలేని దుస్థితి ఏర్ప డింది. ప్రజా సేవ ముసుగులో వ్యాపారం, పరువు ప్రతిష్ఠల కోసం లక్షలాది డబ్బులు ఖర్చు పెట్టి ప దవులను దక్కించుకుంటున్నారు. నిజంగా ఎన్ని కల కమీషన్ ఏమి చేస్తుంది అనేది ప్రశ్నా ర్థకంగా ఉంది. డబ్బులు మద్యం పంచితే పోటీలో ఉన్న అ భ్యర్థులు అర్హత కోల్పోతారని ఎన్నికల కమీషన్ ఎన్నో రకాలుగా హెచ్చరించినప్పటికిఅసలు ఎన్ని కల కమీషన్ నియమాలను తుంగలో తొక్కుతు న్నారు. రాష్ట్రంలో మూడు దఫాలుగ నిర్వహించి న ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు ఎంత చిన్న గ్రామమైన 20 నుండి 30 లక్షల రూపాయలు ఖర్చు చేసారు. వార్డ్ మెంబర్ అభ్యర్థులు లక్ష ల్లో ఖర్చు చేసారు. అసలు ఇన్నిలక్షల రూపాయలు ఖర్చచే స్తే సర్పంచ్ కు ప్రభుత్వం నుండి వచ్చే వేతనం 6, 500 రూపాయలు, మరి ఉప సర్పంచ్ వార్డ్ మెం బర్లకు వేతనాలు లేవు. లక్షల రూపాయలు పెట్టు బడి పెట్టి పదవులు దక్కించుకొని వ్యాపార కోణం లో ఆలోచించి ప్రజల వద్ద నుండి ఏదో రకంగా డ బ్బులు గుంజి రెట్టింపుసంపాదించుకోవాడినికే రా జకీయనాయకులు ఉన్నారు కాని సమాజ సేవ చే యడానికి లేరని పలువురు విధ్యావంతులు ము చ్చట్లు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఖ ర్చు చేసే డబ్బులు మిగత కాలంలో సహాయ కా ర్యక్రమాలు. లేదా గ్రామంలో అభివృద్ధి పనులకు ఖర్చు పెడితే ప్రజలు వారిని గుర్తించి స్వచ్ఛందం గా ఓట్లు వేసి పరిస్థితి ఉంటుందికదా. ఇన్నిడబ్బు లు ఖర్చు పెట్టి గెలుపు మనస్పూర్తిగా గెలుపు లా గా ఉంటుందా అనేది ఎవరికి వారే గమనించు కో వాలి. ఇలాంటి డబ్బులతో ముడి పడ్డ రాజకీయా లు సామాన్య వ్యక్తులకు అందని ద్రాక్షల మిగులు తున్నాయి. అందుకే మేధావులు, విద్యావంతులు, సమాజ సేవకులు, స్వచ్ఛంద సేవలందించే మాన వతావాదులు రాజకీయాలకు దూరంగా ఉంటు న్నారు. ఈ పరిస్థితి వల్ల భవిష్యత్తు రాజకీయాలు ఎలా ఉంటాయో అనేది ప్రశ్నార్థకంగా మారాయి.

## ఇంటి నుంచే యూరియా కొనుగోలు



**మంథని డిసెంబర్ 19 (నినాదం):** ఇంటి నుండే యూరియా కొనుగోలు ప్రక్రియ ప్రారం భమైందని మంథని ఏడీఏ అంజన్ మిశ్రా పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఫర్టిలైజర్ యాప్ ప్రభుత్వం రూపొందించడం జరిగిందని పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపెల్లి జిల్లా ఎంపికైందని ఆమె పేర్కొన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం ఏడిఏ అంజని మిశ్రా, ఏవో నవ్య ఫర్టిలైజర్ యాప్ లో యూరియా కొనుగోలు కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ప్లే స్టోర్ నుండి యాప్ డౌన్లోడ్ చేసుకొని సమీపంలో ఉన్న రిటైల్ షాపు, ప్యాక్స్ నుండి నేరుగా బుక్ చేసుకునే అవకాశం ఉందని వారు వివరించారు. దశలవారీగా యూరియా కొనుగోలు చేసుకునే సౌలభ్యం ఉంటుందని వారు తెలిపారు.

## నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19(నినాదం):** జిల్లాలో వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ఎన్.పి.డి.సి.ఎల్. సంచాలకులు (ఆపరేషన్) టి. మధుసూదన్ అన్నారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సి.ఈ. అశోక్ కుమార్, ఆసిఫాబాద్ ఎస్.ఈ. ఉత్తం జాడే లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.పి.డి.సి.ఎల్. సంచాలకులు (ఆపరేషన్) మాట్లాడుతూ విద్యుత్ లైన్ల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టి వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, పెండింగ్ లో ఉన్న రైతుల వ్యవసాయ పంపుసెట్లకు త్వరితగతిన విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు.

## నిర్మల్ జిల్లాలో బీజేపీ విజయకేతనం



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 19(నినాదం):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల పట్ల రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ గారు, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్ హర్షం వ్యక్తంచేశారు. నేడు జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో గెలుపొందిన అభ్యర్థులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల విశ్వాసంతో అత్యధిక మెజారిటీ సర్పంచ్ స్థానాలు ఇచ్చిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గత 2 సం.రాల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని, తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో గుర్తులు లేకుండా గెలిచిన వారందరూ తమ పార్టీ మద్దతు దారులే అని చెప్పుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే ఎంపిటీసీ, జడ్పిటీసీ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేఖత ఎంత ఉందో స్పష్టమౌతుందని తెలిపారు. గత 11 సం.రాలుగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం యావత్ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చేయడంతోనే ప్రజలు భారతీయ జనతా పార్టీ నీ విశ్వసిస్తున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లాలో ప్రజలు అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలిపించి బహుమానంగా ఇచ్చారని తెలిపారు., వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో రాబోయే ప్రతి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఇదే తరహాలో ఫలితం ఉంటుందని తెలిపారు. తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మార్పీఎస్ గోదావరిఖని పట్టణ కన్వీనర్గా సదానందం మాదిగ



**గోదావరిఖని, డిసెంబర్ 19 (నినాదం):** మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పీఎస్ గోదావరిఖని పట్టణ కన్వీనర్గా విద్యానగర్కు చెందిన కాసిపేట సదానందం మాదిగను నియమించినట్లు పార్టీ నాయకత్వం వెల్లడించింది. రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కన్నూరి ధర్మేందర్ మాదిగ ఈ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు. పార్టీలో సదానందం మాదిగ చురుకైన కార్యకర్తగా పని చేస్తూ ఉద్యమాల్లో ముందుండటంతో ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, పార్టీ నియమ నిబంధనలను పాటిస్తూ మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ, ఏక్ శంకర్ మాదిగ, పల్లె బాపు మాదిగ, మడిపల్లి దశరథం మాదిగ, కాసిపేట రాజయ్య మాదిగ, గద్దల అనిల్ కుమార్ మాదిగ,పలువురు నాయకులకు సదానందం మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.

## మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం

### 20న శిబిరం: కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్19.(నినాదం):** 20న (శనివారం) కలెక్టరేట్లో 'మీ డబ్బు మీ హక్కు' అనే అంశంపై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదే శాల మేరకు బ్యాంకుల్లో సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోని డబ్బుకు సంబంధించి అవకాశం కల్పించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకులలో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు క్లెయిమ్ చేసుకునేందుకు ఈ శిబిరం అవకాశం కల్పిస్తుందని అన్నారు. ద్వారా 10 సంవత్సరాలకు పైబడి బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకుని నిల్వ వివరాలు ఆర్బీఐ ఉద్గం వెబ్ సైట్ లో పొందవచ్చునని పేర్కొన్నారు. నిజమైన హక్కుదారులకు బ్యాంకుల్లోనే డబ్బులు పొందేందుకు ఈ శిబిరం ఆకాశం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### ఇంచార్జ్ మంత్రి జూపల్లి

## కృష్ణారావును కలిసిన శ్రీహరి రావు



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 19.(నినాదం):** ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాద్ లో నిర్మల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచాడి శ్రీహరిరావు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారని మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించారని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు

### జిల్లాలో మూడు విడతల గ్రామపంచాయతీ

## ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

### -ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్19 (నినాదం):** నిర్మల్ జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రజల సహకారం, వివిధ శాఖల అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో చేసిన సేవలే ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఎన్నికల భద్రత దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం సుమారు 900 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది విడతలవారీగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 12 చెక్పోస్టుల వద్ద వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో, ప్రత్యేక నిఘా కొనసాగించామని తెలిపారు. ఈ తనిఖీల్లో రూ. 14,67,700 నగదు, రూ. 7 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకుని, వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి పలు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అదనంగా, గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 151 కేసుల్లో201 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో చలి, పగలురాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలియ జేశారు.

## నాడు శపథం నేడు విజయం

**15 ఏళ్ల నిరీక్షణ సర్పంచ్గా గెలిచిన తర్వాతే చెప్పులు తొడిగిన గజ్జి లింగయ్య**





**కాగజ్ నగర్.డిసెంబర్ 19(నినాదం):** రాజకీయాల్లో గెలుపోటములు సహజం కానీ కొందరు తమ లక్ష్యం కోసం చేసే శపథాలు అందరినీ ఆశ్చర్యపరుస్తాయి. అలాంటి ఒక వింత శపథాన్ని నెరవేర్చుకుని వార్తల్లో నిలిచారు కుమరం భీమ్ జిల్లా కాగజ్నగర్ మండలం, నాగాం పేట గ్రామ పంచాయతీకి చెందిన గజ్జి లింగయ్య. ?గత 15 ఏళ్లుగా సర్పంచ్ పదవీ కోసం గజ్జి లింగయ్య నిరంతరం పోరాడుతు న్నారు. ఎన్నిసార్లు ఓడిపోయినా వెనకడుగు వేయలేదు. అయితే, తాను సర్పంచ్గా గెలిచిన తర్వాతే కాళ్లకు చెప్పులు వేసుకుంటానని 15 ఏళ్ల క్రితం ఆయన ఒక కఠినమైన శపథం చేశారు. అప్పటి నుండి ఎండకు వాననకు చలికి చెప్పులు లేకుండానే గ్రామంలో తిరుగుతూ ప్రజల సమస్యలపై పోరాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన గజ్జి లింగయ్య, భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆయన గెలుపు ఖాయం కావడంతో గ్రామస్థుల సమక్షంలోఎంతో వేడుకగా ఆయనకు చెప్పులు తొడిగే కార్యక్రమం నిర్వహించారు. 15 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆయన పాదరక్షలు ధరించడం చూసి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా
- కేవలం శపథంతోనే ఆగకుండా, గ్రామాభివృద్ధి కోసం లింగయ్య ఒక ప్రత్యేక మేనిఫెస్టోను కూడా విడుదల చేశారు
- గ్రామంలో వివాహం చేసుకునే వారికి 10,016 ఆర్థిక సాయం.
- శిశువు జన్మిస్తే 5,016 అందజేత.
- తాగునీటి సమస్యల పరిష్కారం గ్రామాభివృద్ధి పనులకు ప్రాధాన్యత
- ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి.
- ఇచ్చిన మాట ప్రకారం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

### సింగరేణి దినోత్సవ వేడుకలను

## ఘనంగా నిర్వహించాలి

### -జి.ఎం.లలిత్కుమార్



**గోదావరిఖని, డిసెంబర్ 19 (నినాదం):** ఈ నెల 23న నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై కార్యాలయంలో అధికారులతో జీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా, సమన్వయంతో నిర్వహించాలని జనరల్ మేనేజర్ లలిత్కుమార్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, శాఖల వారీగా కేటాయించిన పనులను నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సింగరేణి గృహాల ఎంపిక, వెల్ బేబీ షో, వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం, ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జీఎం కె. చంద్రశేఖర్, ఏజెంట్లు చిలుక శ్రీనివాస్, ఎల్. రమేష్, ప్రాజెక్ట్ అధికారి డి. రమేష్, ఏజీఎం ఈఈ ఆంజనేయులు, డీజీఎం వరప్రసాద్, జితేందర్ సింగ్, ఏసీఎంఓ అంబిక, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు వేణు, అశోక్రావు, ఏజీఎం రామ్మోహన్రావు, డీజీఎం పారెస్టు కర్ణ, డీవై పీఎం వేణు, సీఎంఓఏఐ ప్రతినిధి డి. శ్రావణ్కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు

## ఉదయ్ యాదవ్ చేయూత



**ధర్మారం డిసెంబర్ 19 (నినాదం):** మండల కేంద్రంలోని జక్కన్నపల్లె లో అనారోగ్య బాధిత కుటుంబాలకు ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా ఉదయ్ యాదవ్ దుర్గం శ్రీనివాస్ చెయ్యి విరుగుగా వారి కుటుంబానికి 5000 రూపాయలు, బేంబడి సతీష్ కంటి ఆపరేషన్ కి 5000 రూపాయలు, బండారి పోచమ్మ కుటుంబానికి మెడిసిన్ ఖర్చులకు 5000 రూపాయలు వారి కి ఆర్థిక సాయం చేయడం చేశారు. ఈ కార్యక్రమం లో ఉదయ్ యాదవ్ తో పాటు 1వ వార్డ్ మెంబెర్ దుర్గం అంజి మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చాటున ఎమ్మెల్యే అవినీతి దందా

**బూడిద దందాతో కోట్ల సంపాదన...!**

**రామగుండం ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ నేత వ్యాళ్ళ హరీష్ రెడ్డి తీవ్ర ఆరోపణలు**



**-నినాదం దినపత్రిక ప్రచురించిన వనరుల దోపిడి శీర్షికలో వచ్చిన కథనానికి సంబంధించి ప్రస్తావన**

**గోదావరిఖని, డిసెంబర్ 19 (నినాదం):** చెరువులో బూడిద డంపు చేయడం వల్ల బెస్త కులస్తులు, గౌడ కులస్తులు, గంగపుత్రులు జీవనోపాధి కోల్పోయారని. బూడిద డంపింగ్తో చెరువు కాలుష్యానికి గురై మత్స్యకారుల వృత్తి నాశనం అయిపోయిందని శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో హరీష్ రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరుడు ఏబీసీ రెడ్డి తన అనుచరులతో ముందస్తు ప్లాన్, స్కెచ్తో ప్రతిరోజూ ట్రక్కుల ద్వారా బూడిద తరలిస్తున్నారని, దీని ద్వారా రోజుకు సుమారు 35,40 లక్షలు అక్రమ ఆదాయం వస్తోందని ఆరోపించారు. నెలకు సుమారు రూ.12 కోట్ల వరకు ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. భూ నిర్వాసితులకు బూడిద అమ్ముకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి నిధుల నుంచి రూ.10 కోట్లను ఫుట్బాల్ కార్యక్రమాల కోసం ఖర్చు చేయడం సరైనదేనా అని ప్రశ్నించారు. ఆ ఖర్చులతో ఎవరు లాభపడుతున్నారని నిలదీశారు. తనకు ఓటు వేసిన సింగరేణి కార్మికులు కాలుష్య భారంతో ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యపై పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు ఇప్పటివరకు రైతుబంధు విడుదల కాలేదని, సీఎంతో సన్నిహితంగా ఉన్నారని చెప్పుకుంటున్న నేపథ్యంలో ఇప్పటికైనా సీఎంకు చెప్పి రైతుబంధు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇన్ని ప్రశ్నలు లేవనెత్తితే తన అనుచరులతో తిట్టిస్తారని భయపడనని, అలాంటి బాధ తనకు లేదని పేర్కొన్నారు. ఎటు పారిపోనని, ఇక్కడే ఉండి మీపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రవి నాయక్, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, కో ఆప్షన్ మెంబర్ తస్లిమా భాను, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్ మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మేకల రామస్వామి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, బొట్ల పోషం, శ్రీహరి, నడిపల్లి సాయి, ఎండీ. అత్తరుదిన్. రహమాన్, గౌరె నర్సింగ్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, కదర్ల శ్రీధర్, బండి రాజు, షరీఫ్, అంజయ్య, చందపాషా, తదితరులు పాల్గొన్నారు

# ప్రణవ్ సారథ్యంలో.. స్థానిక జయకేతనం

## మంచి మనసున్న నేతగా గుర్తింపు

అందుకే కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజల పట్టం


బీజేపీ, బిఆర్ఎస్ లీడర్లకు దడ..

జనరంజకంగా పల్లె ఫలితాలు

వివాదాలకు దూరంగా.. అభివృద్ధికి దగ్గరగా యువనేత

నియోజకవర్గంలో ఆయనకు పెరుగుతున్న ఆదరణ





**జమ్మికుంట డిసెంబర్ 19 (నినాదం):** యువ నేత, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజ కవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ నాయకత్వానికి ప్రజలు జై కొడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన సారథ్యంలో సర్పంచులు గతంలో కంటే అధిక సంఖ్యలో గెలుపొందగా, మూడు రంగుల జెండా పార్టీని ముందు వరు సలో నిలిపిన లీడర్‌గా ప్రణవ్ వొడితల రికార్డు నెలకొల్పారని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటు న్నాయి. రెండేండ్ల కాలం లోనే కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసిన నాయకుడిగా ప్రణవ్ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని, ముఖ్యంగా సంస్కారవంతమైన నేతగా, రాజకీయాల్లో స్వచ్ఛమైన నాయకుడిగా, విషయాల పట్ల అవ గాహన కలిగి ఉండి.. చక్కగా అన్ని విషయా లపై మాట్లాడగలిగే.. ప్రజల సమస్యలు పరిష్కారమ య్యేలా స్పందించే అరుదైన నాయకుడిగా పేరు సంపాదించుకున్నారు.

**ప్రజల్లో ఉంటూ.. ప్రజల ఆదరణ పొందుతూ**

20 ఏండ్ల రాజకీయ అనుభవం కలిగి, మంత్రిగా పని చేసి, ప్రస్తుతం ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్, బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్సీ, విప్‌గా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న పాడి కౌశిక్‌రెడ్డిలను ప్రజాక్షేత్రంలో ఢీకొని.. హుజూరా బాద్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో నమోదయ్యేలా ప్రణవ్ పనితీ రును ప్రదర్శించారు. నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ శ్రేణులు, నేతలు, కార్యకర్తల ను సమన్వయం చేసుకుంటూ..ప్రణవ్ తీసుకున్న నిర్ణయాలు, ప్రణాళికలు చక్కటి ఫలితాలు కనబరిచాయనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నా రు. ఇదే తీరుగా ముందుకు సాగితే.. యువ లీడర్ ప్రణవ్ వొడితల ప్రజా నాయకుడిగా మరింత ముందుకు వెళ్తారని పేర్కొంటున్నారు.



**ప్రజల్లో ప్రణవ్..**

జాతీయ పార్టీలో అతి చిన్న వయసులోనే నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న ప్రణవ్ వొడితల నేతలు, కార్యకర్తలు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ.. స్థానిక ఎన్నికల్లో చక్కటి ఫలితాలు తీసుకురావడం అభినందనీయమని పార్టీ జిల్లా స్థాయి నేతలు పేర్కొన్నట్టు తెలుస్తు న్నది. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 107 గ్రామ పంచాయతీల్లో అత్యధిక జీపీలు కాంగ్రెస్ ఖాతాలో నమోదు కాగా, ఈ ఫలితాలు బీజేపీ, బీఆర్ఎస్ లీడర్లకు దడ పుట్టించాయి. జనంలో నియోజకవర్గ ఇన్‌చార్జికి ప్రణవ్‌కు సానుకూల వాతావరణం నమోదయి, ఆయనపై విశ్వాసం పెరిగేలా..కాంట్రవర్సీలకు దూరంగా.. అభివృ ద్ధికి దగ్గరగా ముందుకు సాగుతున్నారని పలు వురు చెబుతున్నారు. వివాదాస్పద లీడర్ల తీరుకు భిన్నంగా సంస్కారవంతమైన నేతగా, రాజకీయా ల్లో ఆదర్శనీయమైన తీరుకు ప్రతిబింబంగా యువ లీడర్ ప్రణవ్ వొడితల వ్యవహార సరళి చక్కగా ఉంటోందని పలువురు అభిప్రాయపడు తున్నారు.

**అందరి విశ్వాసం చూరగొంటూ..**

నియోజకవర్గ పరిధిలో సర్పంచుల ఎన్నికల ప్రచారంలో..ఒంటరిగా తిరుగుతూ.. ప్రతి గ్రామంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న ప్రణవ్.. సర్పంచ్ అభ్యర్థుల గెలుపులో తనవం తుగా క్రియాశీలక పాత్రను పోషించారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఇదే రిజల్ట్ పునరావృతమవుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రెండు మున్సి పాలిటీలు, అన్ని ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడానికి ఇప్పటినుంచే ప్రణవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నేతలను సమన్వయపరుస్తూ పార్టీని బలోపేతం చేయడంలో ప్రణవ్ అనుసరిస్తున్న విధానంపై కాంగ్రెస్ అధిష్టానం సంతృప్తి వ్యక్తపరిచినట్టు సమాచారం. రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించే దిశగానే యువనా యకుడు వొడితల ప్రణవ్ వ్యూహాలు, ప్రణాళికలు ఉంటాయని, ఆచరణలో వాటిని అమలుపరుస్తూ..హుజూరాబాద్ గడ్డ.. కాంగ్రెస్‌కు అడ్డాగా మారుస్తామని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొంటున్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణ చేసే భారీ కుట్ర జరుగుతుంది

సింగరేణి భూ సేకరణపై సమగ్ర విచారణ చేయాలి

బాధిత కుటుంబాలకి నష్టపరిహారం చెల్లించాలి

జాగృతి వ్యవస్థాపకురాలు కవిత డిమాండ్



**మణుగూరు డిసెంబర్ 19 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో తల మాణికంగా ఉన్న సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేసే భారీ కుట్ర జరుగు తున్నట్లు జాగ ృతి అధ్యక్షురాలు కలవకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి కాలరీస్ ఓసి టు గనుల్లో పర్యటించి కార్మికుల సమస్యలపై ఆమె ప్రసంగించారు. ఈ సంద ర్భంగా కార్మికులు ఆమెకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సమస్యలపై ఆమె ప్రసంగం ఇస్తూ పాతిక సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ లో సేవలందిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళిఅక్కడ నే ఉన్నాయని ఆమె ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెరగపోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకొని నాన్న అవస్థలు ఎదుర్కొంటున్నట్లు ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు హైపవర్ కమిటీ వేతనాలు అమలయ్యేలా చూడాలని ఆమె సింగరేణి సిఎండిని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కరోజు గైరు హాజరైతే రెండు రోజులు వేతనాన్ని కట్ చేస్తున్నారని ఇలా అన్ని విభాగాలు కూడా పెనాల్టీ పేరుతో కాంట్రాక్టర్ డబ్బులు వసూలుచేస్తున్నారని ఆమె ఆరోపించారు. మణుగూరు సింగరేణి కాలరీస్ఓసి మైన్ను ప్రైవేటుపరం చేయాలని సింగరేణి యాజమాన్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి ఆధ్వర్యంలో కుట్ర జరుగుతుందని ఆమె ఆరోపించారు. ఇప్పటికే మణుగూరు ప్రాంతంలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుతో 1000 మందికి ఉపాధి కలుగుతుం దని ఆమె అన్నారు. బొగ్గు గనులు ప్రైవేటీకరణ పేరుతో వేలమంది కార్మికులు రోడ్డును పడాల్సి వస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సింగరేణి కాలరీస్ ప్రారంభ దశలో భూసేకరణ పై సమగ్ర విచారణ చేయకపోవడంతో నష్టపరిహారం భూములు కోల్పోయిన భూ బాధితులకు అవస్థలపై సమగ్ర విచారణ జరిపించి వాళ్లకు చెల్లించాలని నష్టపరిహారాన్న చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.

**వలస గిరిజన గ్రామాల్లో పర్యటించిన కవిత**

మణుగూరు మండలంలో ఆదివాసి వలస గిరిజన గ్రామం పెద్దపల్లిలో కవిత పర్యటించి ఆదివాసి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకుని వారిని ఆప్యాయంగా పలకరించారు. ఇప్పటివరకు పెద్దపెల్లిలో త్రాగునీరు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, రహదారులు రేషన్ షాపుల సౌకర్యం లేకుండా తాత్కాలికే షెడ్లో జీవిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం తమకు అన్ని హక్కులను అటవీ అధికారులు నిరాకరిస్తూ అడవిలోకి వెళ్లకుండా గిరిజనులకు ఆంక్షలు విధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే 300 మంది జనాభా గలిగిన పెద్దపల్లి గ్రామానికి రాజ్యాంగబద్ధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఇంతవరకు ఎటువంటి సౌకర్యం కల్పించకుండా రాజ్యాంగం ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# త్వరలో డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ, డిసెంబర్19 (నినాదం):** త్వరలోనే డంపింగ్ సమస్య పరిష్కారం అవుతుందని మిర్యాల గూడ శాసనస భ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోనీ ఈదులగూడ శివారులో గల మున్సిపల్ డంపింగ్ యార్డ్ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చెత్త పేరుకొని పోయి, దాని ద్వారా చుట్టూ పక్కన గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ఆ సమస్యకు చెక్ పెట్టేందుకు, డంపింగ్ యార్డ్ లోని చెత్తను రీసైకిల్ చేసి చెత్తను అక్కడి నుంచి తొలగించేందుకు ప్రైవేట్ కంపెనీ వారితో చర్చించివారితో కలసి డంపింగ్ యార్డు సందర్శించడం జరిగింది.అతిత్వరలో ఇక్కడ నుంచి చెత్తను తొలగించి పట్టణ ప్రజలకు, చుట్టూ పక్కన గ్రామాల ప్రజలకు డంపింగ్ యార్డు సమస్యని పూర్తిగా పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది . వారి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. మాజీ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గెలుపు ఓటమిలు పక్కనపెట్టి బరిలోకి దిగడమే తొలి విజయం

**రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్ దాన్**

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 19 (నినాదం) :** గెలుపు ఓటమిలను పక్కనపెట్టి బరిలోకి దిగడమే తొలి విజయమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్ దాన్ అన్నారు. నిజామాబాద్ నాగారంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ వాయిస్ టు స్కూల్ ఆవరణలో జోష్ 2025 పేరుతో మూడు రోజుల క్రీడా పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్ దాన్, విశిష్ట అతిథులుగా ఇంటర్ విద్యాధికారి రవికుమార్, జిల్లా లైబ్రరీ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మైనారిటీ స్కూల్స్ ప్రాంతీయ సమన్వయకర్త మహమ్మద్ అబ్దుల్ బాసిద్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా అథ్లెటిక్స్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేసి ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం తాహెర్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని వివిధ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అండ్ కళాశాలల నుండి 56 జట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ మానసిక ఒత్తిళ్లను అధిగమిస్తూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన ఉద్బోధించారు. విద్యార్థులు ధైర్యంగా క్రీడా పోటీల్లో పాల్గొనాలని అన్నారు. వ్యక్తిత్వ వికాసంతో పాటు జట్టు కృషితో ముందుకు సాగాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు నిత్యం క్రీడల్లో శిక్షణ ఇస్తూ ప్రోత్సహించాలని చెప్పారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు పౌష్టిక ఆహారం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఆయన తెలిపారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్



ప్రిన్సిపల్ సూర్యకాంత్ రెడ్డి, ఆర్ ఎల్ సి డాక్టర్ సయ్యద్ హమీద్, శోభన్ బాబు, నిషార్ ఫాతిమా, గంగాధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ హరోన్ ఖాన్, కాంగ్రెస్ నాయకుడు ఎజాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# సనాతన ధర్మం కాపాడుకోవడం అందరి బాధ్యత

**కాశీ విశ్వేరుడిని దర్శించుకున్న బాలయ్య, బోయపాటి**

వారణాసిలోని కాశీ విశ్వనాథ స్వామిని అఖండ-2 బృందం దర్శించుకుంది. నటుడు నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి కలసి కాశీని సందర్శించారు. అఖండ 2' చిత్రానికి వస్తున్న అపూర్వ స్పందన నేపథ్యంలో చిత్రయూనిట్‌తో కలిసి బాలయ్య ఆధ్యాత్మిక నగరమైన కాశీకి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. నేటి తరం సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 'అఖండ 2' సినిమాలో తాను సనాతన సైనికుడిగా నటించానని, ఆ పాత్ర తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని బాలకృష్ణ వెల్లడించారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను నిర్మాతలు, దర్శకుడు కలిసి కలసి సినిమా గురించి వివరించారని బాలయ్య పేర్కొన్నారు. సినిమా సందేశం, సనాతన ధర్మంపై ఉన్న అంశాలు ఆయనను ఆకట్టుకున్నాయని చెప్పారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ 2' భారీ అంచనాల మధ్య డిసెంబర్ 12న థియేటర్లలోకి వచ్చింది. విడుదలైన తొలి రోజునుంచే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. బాలకృష్ణ అఘోరగా కనిపించిన లుక్, పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నా యి. ఫస్ట్ వీక్‌లోనే గట్టి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ విజయవంతంగా రన్ అవుతోంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట కలిసి నిర్మించారు. ఎస్.ఎస్. థమన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. హర్షాలీ మల్హోత్ర కీలక పాత్రల్లో నటించి కథకు మరింత బలం చేకూర్చారు. 'అఖండ 2' విజయం నేపథ్యంలో కాశీలో స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఈ సినిమా తన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని బాలకృష్ణ తెలిపారు. ఇది కేవలం తెలుగు సినిమా కాదని, భారతీయులందరి చిత్రమని పేర్కొన్నారు. మంచి సినిమా కోసం చేసిన ప్రయత్నం ఫలించిందన్నా రు. చిత్రా న్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే హైదరా బాద్‌లో సక్సెస్ ఈవెంట్ నిర్వహించిన టీమ్ ఇప్పుడు ఉత్తరాదిలో సినిమాని ప్రమోట్ చేస్తోంది.



# దరుంధర్ కలెక్షన్ల వర్షం

**నెట్‌ఫ్లిక్స్‌లో భారీ ఆఫర్**




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధార్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు థియేటర్లలో ఈ చిత్రం దూసుకుపోతుండగా.. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా కోసం ఏకంగా రూ. 285 కోట్లు చెల్లించినట్లు టాక్ నడుస్తోంది. ఇది 'పుష్ప 2' ఓటీటీ డీల్ కంటే ఎక్కువ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30న లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో, ఈ డీల్ రెండు భాగాలకు కలిపి జరిగిందా లేక మొదటి భాగానికే ఇంత భారీ మొత్తం ఇచ్చారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఫుల్ రన్ ముగిసే సమయానికి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 'ధురంధర్: రివెంజ్' పేరుతో పార్ట్ 2 వచ్చే ఏడాది మార్చి 19, 2026న విడుదల కానుంది.

# ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం

**డెకాయిట్‌పై అడవి వేష్ కామెంట్**



ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాల తో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడు తున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయ కుడిగా... షానియల్ డియో దర్శక త్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్ లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లా డుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్న ప్పటికీ, అది తనకు వ్యక్తిగ తంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధ గా అనిపి స్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడం తో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్ద తుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.

# మెగా ఫ్యాన్స్‌తో అనిల్ రావిపూడి మీట్ అండ్ గ్రీట్




అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సినిమా మన శంకర వరప్రసాద్ గారు. నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి నుండి వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి మరియు గోల్డ్ బాక్స్ ఎంట్టంన్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కనుకాగా జనవరి 12న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది మన శంకర వరప్రసాద్ గారు.ఈ నేపథ్యంలో మెగాస్టార్ అభిమానులతో మీట్ అండ్ గ్రీట్ నిర్వహించారు దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి. ఫ్యాన్స్ కి గిఫ్ట్ హ్యాంపర్లు తో పాటు నూతన సంవత్సర క్యాలండర్స్, మనశంకర వరప్రసాద్ టీ షర్ట్స్..పెన్ తో పాటు స్వీట్స్ మరికొన్ని మరికొన్ని బహుమతులు సినిమాకు సంబంధించిన ముచ్చట్లతో పాటు ఇతర విశేషాలను కూడా ఫ్యాన్స్ తో పంచుకున్నారు మేకర్స్.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787